WWW.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
సోమవారం మే 12, 2025
సంపుటి - 21 | సంచిక 235 | పేజీలు -12 + 8 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## చదువు భారం కాదు...
## భవిష్యత్తుకు భరోసా

- భవిష్యత్తును ఉన్నంతగా మార్చే చదువును నేడు భారంగా..ఒత్తిడిగా భావిస్తున్న నేటితరం
- క్రమశిక్షణతో నేర్చుకోవలసిన విద్య నేడు విద్యార్థులు శిక్షగా భావిస్తున్న తరుణం
- అంచనాలు అందుకోలేక అనుకున్నది సాధించలేక తీవ్ర ఒత్తిడిలో నేటి విద్యా లోకం
- పేదవాడు అయినా..ధనికుడు అయినా తమ పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు
- చదువంటే ఉద్యోగాలు మాత్రమే కాదు.. నిన్ను నువ్వు సంస్కరించుకునే సాధనం
- సమాజంలో నిన్ను నువ్వు ఉన్నంతగా తీర్చి దిద్దుకోవడానికి ఉన్న అవకాశం

వివరాలు 3లో..

TV3 CHANNEL

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు రద్దు
నిలిచిన 100 విమాన సర్వీసులు
2

## పుష్కర పనుల్లో మరింత వేగం పెంచాలే



- భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు
- గజ ఈతగాళ్లు...నాటుపడవలను అందుబాటులో ఉంచాలే
- నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ (నినాదం):** ప్రసిద్ధిగాంచిన కాళేశ్వర క్షేత్రంలో ఈ నెలలో జరుగబోయే సరస్వతీ పుష్కరాల



వివరాలు 12లో..

## బ్రహ్మోస్ సత్తా ఏమిటో పాక్‌ను అడగండి
### ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్




**న్యూఢిల్లీ, (నినాదం):** ఆపరేషన్ సిందూర్లో భారత్ ఉపయోగించిన బహ్మోస్ క్షిపణుల సత్తాను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్రప్రశంసించారు. లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం నాడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. తరువాయి2లో

## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన సీఎం




తెలంగాణ ఎప్‌సెట్ 2025 ఫలితాలుఆదివారం ఉదయం 11 గంటలకు విడుదల అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. 2

## రేవంత్ రెడ్డి ఓ సైకో
ఇది తుగ్లక్ ప్రభుత్వం. మా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడితే.. ఖబడ్దార్ నా కొడకా
ఎంపీ ఈటల రాజేందర్



2

## మధ్యవర్తిత్వం
# అవసరం లేదు
### మరో మాట లేదు.. పీవోకే వెనక్కి ఇవ్వాల్సిందే : పీఎం మోదీ
### ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాక్ కు మరో మార్గం లేదు



**న్యూఢిల్లీ, (నినాదం):** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశం పై మధ్యవర్తులు అవసరం లేదని ప్రధాని తేల్చి చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించుకునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించాయి. కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండబద్దలు కొట్టారు. కాశ్మీర్ విషయంలో ఇంతకుమించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడతామని ప్రధాని మోదీ చెప్పారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇం కా ముగిసిపోలేదని అన్నారు.

- కాశ్మీర్‌పై ట్రంప్‌నకు షాక్ ఇచ్చిన మోదీ..
- కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండి : ప్రధాని
- ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపాం
- ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశాం
- మరో మాట లేదు.. పీవోకే వెనక్కి ఇవ్వాల్సిందే.. పీఎం మోదీ




## ఐదుగురు భారతీయ సైనికులు మృతి

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో ఐదుగురు సైనికులు మరణించారని భారత సైన్యం వెల్లడించింది. సాయుధ దళాలకు చెందిన ఈ ఐదుగురు సైనికుల సేవలను దేశం గుర్తించుకుంటుందని తెలిపింది.

### 1971 పరిస్థితికి 2025కూ తేడా ఉంది
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్**



భారత్, పాక్ కాల్పుల విరమణకు అంగీకరించినట్టు కేంద్రం ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రచారానికి



## బాధ పడకుర్రి
- మహేశ్‌ను ఇండియాకు రప్పించే బాధ్యత తీసుకుంటా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ

**రాజన్న సిరిసిల్ల, (నినాదం):** బాధ పడుకుర్రి.. మహేశ్‌ను ఇండియాకు రప్పించి.. అన్ని విధాలా ఆదు కొనే బాధ్యత నేను తీసుకుంటా అని అతని కుటుంబ సభ్యులకు బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం పోయి, అక్కడ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మండేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంద మహేశ్ కుటుంబాన్ని పరామర్శించారు. సౌదీ అరేబియా దేశంలో రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్‌తో వీడియో కాల్‌లో మాట్లాడి, అధైర్య పడొద్దని, అండగా నేనుంటా అంటూ మహేశ్‌కు ధైర్యం చెప్పారు. మనోళ్ళను పంపించి నీకు అండగా ఉండే విధంగా అన్ని రకాలుగా చూస్తానని మహేశ్‌కు కేటీఆర్ తెలిపారు. సొంత ఖర్చులతో ఇండియాకు రప్పిస్తానని మహే శ్‌కు భరోసా ఇచ్చారు. తరువాయి2లో

## ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే
- ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు ఇవ్వడం మా తపన
- అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుంది అనే భ్రమలో ఉత్తమ్
- నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యం ఏలుతుంది
- ఫొటోలకు పోజులివ్వడం మీ ఘనత: హరీశ్‌రావు

**హైదరాబాద్, (నినాదం):** సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నా కాంగ్రెస్ మాత్రం తెలంగాణ ప్రజలను తప్పుడు ప్రచారంతో మభ్యపెడుతున్నదని మండిపడ్డారు. తరువాయి2లో



## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి
ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జాతీయ భద్రతా పరిణామాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్ష కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.



2

## బాధ్యతాయుతమైన పౌరులుగా ఖైదీలు
- శిక్ష పూర్తయ్యేలోపు తీర్చి దిద్దేందుకు కృషి
- ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా తెలంగాణ జైళ్ల శాఖ
- ఖైదీల వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీలు
- 2025 ముగింపు వేడుకల్లో మంత్రి

**హైదరాబాద్, (నినాదం):** శిక్ష పూర్తయ్యేలోపు ఖైదీల్లో మార్పు తీసుకొచ్చి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభు త్వం కృషి చేస్తుందని ఐటీ, 2






## రియల్ దాహం
# వాగు మాయం

వివరాలు 2లో..

- రెండు కోట్ల భూమి కబ్జా!
- అధికారులు ఆగం... రైతులు అయోమయం

**'కబ్జాకు కాదేది అనర్హం'** అన్న నానుడికి ఇది నిలువెత్తు నిదర్శనం. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ ఏకంగా వాగునే కబ్జా చేసింది. అర కిలోమీటర్ పొడవునా సుమారు ఎక్కరన్నర స్థలం కబ్జా కోరల్లో చిక్కుకుంది. దర్జాగా వాగును కబ్జా చేస్తుంటే అధికారులు కళ్ళప్పగించి చూస్తున్నారు. ఆమ్యామ్యాలు వాళ్ళ నోళ్లు మూసేశాయి అనే విమర్శలకు ఇక్కడి పరిస్థితి సాక్షంగా నిలిచింది. దీనిఫలితంగా సుమారు 100కు పైగా రైతుల కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. కబ్జాకు గురైన వాగు పక్క పొలాల్లో పంటలు కొట్టుకుపోయే ప్రమాదం తలెత్తింది. వందల ఏళ్లుగా వారి పొలాలకు వెళ్లే దారి మూసుకుపోయింది. ఈ సమస్యకు ఇప్పటికైనా అధికారులు పరిష్కారం చూపుతారా, లేదా అనేది అంతుచిక్కని అంశంగా మారింది. చిన్న చిన్న చెరువు శిఖాలు,కుంటలను ఆక్రమించి ఎప్పుడో కట్టిన భవనాలనే సిఎం రేవంత్ రెడ్డి హైడ్రాతో కూల్చివేయించారు. మరి ఇక్కడి కబ్జాదారులు ఏకంగా సహజసిద్ధంగా పారే వాగుకే ఎసరుపెట్టారు. రియల్ ఎస్టేట్ కోసం ధర్జాగా కబ్జాకు పాల్పడుతున్నారు. **ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, మే 11 (నినాదం):**

### వాగు ఉన్నట్లుగా గుర్తించాం
- ఇరిగేషన్ ఏఈ వరప్రసాద్

గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అర్కహ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్మాణం చేస్తున్న వెంచర్ ప్రాంతాన్ని సందర్శించాం. అక్కడ వాగు ఉన్నట్లు మా సర్వేలో నిర్ధారణ అయింది. ఈ మేరకు ఆర్డీఓ, తాహసిల్దార్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వికారాబాద్ ఎంపీడీఓ కు నివేదిక అందజేశాం. దాని ఆధారంగా ఉన్నత అధికారుల చర్యలు ఉంటాయి.



## ముగిసిన మురళీ నాయక్ అంత్యక్రియలు
### స్పందించిన సీఎం చంద్రబాబు.. పార్థీవదేహాన్ని భుజాలపై మోసిన లోకేష్



**అమరావతి (నినాదం):** అమర వీరుడు మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇస్తాం. 5 ఎకరాల సాగు భూమితో పాటు... 300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం. అదే విధంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం. మురళీ నాయక్ నేడు మన మధ్య లేకపోయినా.... ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎప్పుడూ స్ఫూర్తి రగిలిస్తునే ఉంటుందని తెలుపుతూ నివాళి ఘటిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. చిన్నప్పటి నుంచి సైనికుడు కావాలని మురళీ నాయక్ కలలు కన్నారని, తరువాయి2లో

దేశ సరిహద్దుల్లో వీర మరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు సత్య సాయి జిల్లాలోని కళ్లితండాలో ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. వీర జవాన్ మురళీ నాయక్‌కు అంతిమ వీడ్కోలు పలుకుతున్నాను. ఒక్కగానొక్క కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల శోకంతో నా గుండె బరువెక్కింది. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.

## చెట్ల కింద నిరీక్షణకు దశలవారీగా తెర
- నేటి నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్
- అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం
- వచ్చే నెల చివరినాటికి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్
- సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు వచ్చే కొనుగోలుదారు లు, అమ్మకందారులు గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించవలసిన పరిస్థితిని మార్చుతూ, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాలను ఆధునికీకరించడమే కాక, స్లాట్ బుకింగ్ విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకొస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. తరువాయి2లో



## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు రద్దు

భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులను ఆదివారం రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అదేవిధంగా దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోగల 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. ఇవాళ ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మొత్తం 100 విమాన సర్వీసులు రద్దయ్యాయి. దేశీయ విమాన సర్వీసుల్లో 52 అవుట్ గోయింగ్ సర్వీసులు, 44 ఇన్ కమింగ్ సర్వీసులు రద్దయ్యాయి. అదే విధంగా ఒక అంతర్జాతీయ అవుట్ గోయింగ్ విమాన సర్వీసు రద్దయ్యింది. ఈ విషయాన్ని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (DIAL) వర్గాలు వెల్లడించాయి. అయితే ఢిల్లీ ఎయిర్‌పోర్టు కార్యకలపాలు సాధారణంగానే సాగుతున్నాయని, అయితే ఎయిర్‌స్పేస్ డైనమిక్స్‌లో మార్పులు, పెరిగిన భద్రతా చర్యలవల్ల.. కొన్ని విమానాల షెడ్యూళ్లు, సెక్యూరిటీ చెక్ పాయింట్ ప్రాసెసింగ్ వేళలు ప్రభావితమయ్యాయని DIAL పేర్కొంది. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని DIAL ఆపరేట్ చేస్తోంది. ఇది దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. శనివారం భారత్–పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. అయితే ఈ అంగీకారం కుదిరిన కాసేపటికే పాకిస్థాన్ మాట తప్పింది. ఆర్ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యంపై దాడికి పాల్పడింది. ఈ దాడిని తిప్పికొట్టే క్రమంలో ఇద్దరు ఆర్మీ జవాన్‌లు, ఒక ఎయిర్‌ఫోర్స్ జవాన్, ఒక బీఎస్ఎఫ్ ఎస్ఐ వీర మరణం పొందారు.

# రేవంత్ రెడ్డి ఓ సైకో

మేడ్చల్ మల్కాజిగిరి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని పూజిత అపార్ట్‌మెంట్ నివాసులకు హైడ్రా నోటీసులు జారీ చేయడంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజిత అపార్ట్‌మెంట్ వద్దకు చేరుకున్న ఈటల రాజేందర్ బాధితులకు భరోసా కల్పించారు. అపార్ట్‌మెంట్‌ను కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు ఉండదు.. ఇది తుగ్లక్ ప్రభుత్వం. మా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడితే.. ఖబడ్దార్ నా కొడకా అని రేవంత్ రెడ్డిని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రేవంత్ శాడిస్ట్, సైకో కాబట్టే ప్రజల్ని ఏడిపిస్తున్నాడు. నువ్వు సైకో కాబట్టే ఎవరు చెప్పినా వినడం లేదు. ముఖ్యమంత్రి అనే వాడు ప్రజల కష్టాలు తెలుసుకోవాలి. ఇలాంటి పిచ్చి వేషాలు మానుకో రేవంత్ రెడ్డి. ఈ కాంగ్రెస్ సర్కార్ ఓ తుగ్లక్ ప్రభుత్వం.. ముఖ్యమంత్రి ఓ తుగ్లక్. ఈ ప్రభుత్వానికి తలా తోక లేదు.. ఇది ఎన్నో రోజుల పాటు ఉండదు అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాగా, గతంలో కూడా ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 'రేవంత్ రెడ్డి ఒక జోకర్.. ఆయనకు పరిపాలన చేతకాదు' అని ఆయన తీవ్ర విమర్శలు చేసారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అనుభవం లేదని.. వారు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళుతోందని విమర్శించారు.

## చెట్ల కింద నిరీక్షణకు దశలవారీగా తెర

ఇప్పటికే గత నెల పదవ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేశామని అక్కడ విజయవంతం కావడంతో ఈ నెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని ప్రకటించారు. వచ్చే నెల చివరినాటికి రాష్ట్రంలోని 144 సబ్– రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదే స్పష్టం చేశారు.పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ఇప్పటికే ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలియజేస్తూ విజయవంతమైన ఈ విధానాన్ని ఉప్పల్, మహేశ్వరం మరియు మంచిర్యాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ప్రవేశపెడుతూ అదనంగా ఒక్కొక్క సబ్ రిజిస్ట్రార్ ని నియమించడం జరుగుతుంది అని తెలియజేశారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యస్తికరణ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని విలీనం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని , ఇందులో భాగంగా ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట మరియు సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి విలీనం విజయవంతం కావడంతో షాద్ నగర్ మరియు ఫారూక్ నగర్ సిద్దిపేట మరియు సిద్దిపేట (రూరల్) విలీనం చేయడం జరిగిందన్నారు.

**రేపటి నుంచి స్లాట్ బుకింగ్ అమలు కానున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు :**

హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు, హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు సౌత్ , నారపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి, ఉప్పల్, కాప్రా, బీబీనగర్, సిద్దిపేట్, సిద్దిపేట్ రూరల్, గజ్వేల్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ ఆర్.ఓ. ఆఫీసు, జనగాం, ఘన్పూర్, నర్సంపేట, కల్వకుర్తి, నారాయణపేట, మహేశ్వరం, రంగారెడ్డి ఆర్.ఓ. ఆఫీసు, షాద్ నగర్, ఫరూక్ నగర్ , వనస్థలిపురం, శేరిలింగంపల్లి.

## బ్రహ్మోస్ సత్తా ఏమిటో పాక్‌ను అడగండి

ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్ పవర్ ఎంటో చాలా స్పష్టంగా అందరికీ తెలిసిందని, ఇంకా ఎవరికైనా అనుమానాలు ఉంటే పాకిస్తాన్ వెళ్లి అక్కడ ప్రజలను అడిగి తెలుసుకోవాలని చమత్కరించారు. "ఉగ్రవాదానికి సంబంధించిన ఎలాంటి చర్యనైనా యుద్ధ చర్యగా భావిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చాలా స్పష్టంగా ప్రకటించారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టిస్తే కానీ సమస్య పరిష్కారం కాదు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు సమయం వచ్చింది. ప్రధానమంతి నాయకత్వాన్ని, ఉగ్రవాద నిర్మూలనా సందేశాన్ని చాటి చెప్పేందుకు యావద్దేశం, ఉత్తరప్రదేశ్ ఏకతాటిపై నిలవాలి" అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

## ముగిసిన మురళీ నాయక్ అంత్యక్రియలు

తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకునే చనిపోతానని మురళీ నాయక్ అన్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. దేశం కోసం పోరాడిన వ్యక్తి వీరజవాన్ మురళీ నాయక్ అని, సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉండగలగుతున్నామని ఆయన అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా: దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీ నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని, దేశ సరిహద్దుల్లో పాకిస్థాన్ తో పోరాడుతూ.. మురళీ నాయక్ వీరమరణం పొందారని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, కళ్లితండాలో అమర జవాను మురళీ నాయక్ అంత్యక్రియల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రులు లోకేష్, అనిత, సవిత ( స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచి సైనికుడు కావాలని మురళీ నాయక్ కలలు కన్నారని, తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకునే చనిపోతానని మురళీ నాయక్ అన్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. దేశం కోసం పోరాడిన వ్యక్తి వీరజవాన్ మురళీ నాయక్ అని, సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉండగలగుతున్నామని అన్నారు. చిన్నవయసులోనే అగ్నివీర్ మురళీనాయక్ చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం, 5 ఎకరాల పొలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు 300 గజాల ఇంటి స్థలం, వీరజవాన్ మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తామని మంత్రి లోకేష్ ప్రకటించారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా రూ. 50 లక్షలు మురళీ నాయక్ కుటుంబానికి ఇస్తామని ప్రకటించారు. అలాగే గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు కళ్లితండాను మురళీ నాయక్ తండాగా పేరు మారుస్తామని మంత్రి లోకేష్ ప్రకటించారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాగా వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ముగిసాయి. అంతిమ యాత్రలో పాల్గొని అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు మంత్రి లోకేష్ అక్కడే ఉన్నారు. అన్ని విధాలా అండగా ఉంటానంటూ మురళీ నాయక్ తల్లిదండ్రులకు లోకేష్ ధైర్యం చెప్పారు.

# ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అబద్ధాలే ఆధారంగా అధికారంలోకి వచ్చి కాంగ్రెస్, ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించారు. ఏడాదిన్నర పాలనలో కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేని కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ సాధించిన సాగునీటి విజయాలను తమ ఘనతగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్ట్ దగ్గర ఫొటోలకు పోజులిచ్చి, అదే ప్రాజెక్టుపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు ఇవ్వడం మా తపన, ఫోటోలకు పోజులివ్వడం మీ ఘనతని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారిన తెలంగాణ నేలని బీఆర్ఎస్ పాలనలో సస్యశ్యామలం చేశామన్నారు. 'నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యం ఏలుతుంది'. ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుంది. అబద్ధాలే ఆధారంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది. నిజం మౌనంగా ఉంటే, అసత్యమే నిజమని నమ్మే పరిస్థితి ఏర్పడుతుంది కనుక కాంగ్రెస్ చెబుతున్న ప్రతి అబద్ధానికి ఆధారాలతో సహా నిజాన్ని ప్రజల ముందుంచడం మా బాధ్యతగా భావిస్తున్నాము. 2018 అక్టోబర్ 30 న డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ని బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి అందజేసింది. 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే 113.795 టీఎంసీల నీళ్లు ప్రతిపాదిత సీతారామ ప్రాజెక్టు కు అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ హైడ్రాలజీ విభాగం నిర్ధారించింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 70.4 టీఎంసీల నీటిని వినియోగించి 6.74 లక్షల ఎకరాలకు సాగు నీటిని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఇవ్వవచ్చని, తాగునీరుతోపాటు పారిశ్రామి క అవసరాలకు వాడుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం 2021 లోనే నిర్ధారించింది. ఇంత స్పష్టంగా సెంట్రల్ వాటర్ కమిషన్, హైడ్రాలజీ అనుమతులు ఉన్న సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని, ప్రాజెక్టుకు అనుమతులు లేవని మాట్లాడడం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు ప్రచారాలకు పరాకాష్ట. రాష్ట్ర ప్రయోజనాలను తమ సొంత రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ గురించి, కేసీఆర్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం. కృష్ణా నదిలో తెలంగాణ కు కేటాయించిన నీటి వాటాను పూర్తిగా వినియోగించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆంధ్ర పాలకులు గోదావరిలో నీటి దోపిడీకి పాల్పడుతుంటే, అడ్డుకునే సత్తా కాంగ్రెస్‌కు లేదు. ఏడాదిన్నర పాలన లో కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేని కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ సాధించిన సాగునీటి విజయాలను తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నీటి దోపిడీని అడ్డుకోకుండా పదవుల కోసం పెదవులు మూసుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని అప్పనంగా కిందకు వదులుతూ రాష్ట్ర ప్రయోజనాలను ఏపీ కి తాకట్టు పెడుతున్నారు. 'అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుంది' అనే భ్రమలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చేసిన అన్యాయాలు మరిచిపోయారా? రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ వంటి ప్రాజెక్టులు తెలంగాణకు నష్టం కలిగించి ఆంధ్రాకు లాభం చేకూర్చేలా చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా?. ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ హెడ్ వర్క్ ఆంధ్రాలో పెట్టి, శాశ్వతంగా తాళం వేసింది మీరే కదా. రాజీవ్ సాగర్ పైపులైన్ కిన్నెరసాని వన్యప్రాణి కేంద్రం గుండా వేసి, అనుమతులు రాకుండా చేసింది మీరే కదా?. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చింది. రైతులను ఆదుకునేందుకు గోదావరి జలాలే ఏకైక మార్గమని ముందుగానే గ్రహించిన కేసీఆర్ గారు సీతారామ ఎత్తిపోతల పథకాన్ని రూపొందించారు. మీరు సృష్టించిన అంతర్రాష్ట్ర సమస్యలు, అటవీ అనుమతుల ఇబ్బందులను అధిగమించేందుకు, కేసీఆర్ గారు సమీకృత సీతారామ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. ఈ పథకం ద్వారా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల్లో ప్రతిపాదించిన 3.33 లక్షల ఎకరాల ఆయకట్టతో పాటు, అదనంగా మరో 3.41 లక్షల ఎకరాలకు నీరందించి, నిల్వ సామర్థ్యాన్ని 1.2 టీఎంసీ నుంచి 10 టీఎంసీలకు పెంచి, 7,967 కోట్లతో పనులు ప్రారంభించారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తుంటే, రాజకీయ భవిష్యత్తు ఉండదన్న అక్కసుతో కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. గతంలో మీరే చేపట్టిన రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్‌తో పోలిస్తే సమీకృత సీతారామ ప్రాజెక్టులో నీటి కేటాయింపు 33 టీఎంసీ నుంచి 70.40 టీఎంసీకి పెరిగింది. పైప్‌లైన్ పొడవు 77 కిలోమీటర్ల నుంచి 8.56 కి.మీ.కు తగ్గింది. ఆయకట్టు 3.33 లక్షల నుంచి 6.74 లక్షల ఎకరాలకు పెరిగింది. అంతర్రాష్ట్ర సమస్యలు, అటవీ అనుమతుల సమస్యలు లేవు. అటువంటి ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలే నాడు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసి, పనులు నిలిపివేశారు.

పర్యావరణ అనుమతులు రావడానికి కూడా అడ్డుపడ్డారు. కేంద్రం ఆటంకాలు, కాంగ్రెస్ కుట్రలను ఛేదించి 90 శాతం పనులను పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. 'అనుమతులు లేవు' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడడం ఆయన అవగాహన రాహిత్యమే. ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు ఇవ్వడం మా తపన, ఫోటోలకు పోజులివ్వడం మీ ఘనత. మీ పాలనలో ఎడారిగా మారిన తెలంగాణ నేలని మా పాలనలో సస్యశ్యామలం చేశాం. సాగునీటిలో తెలంగాణకు 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన చేసిన అన్యాయం తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగునీటి రంగంలో విజయ బావుటా ఎగురవేసింది.

# రియల్ దాహం... వాగు మాయం

జిల్లా కేంద్రం వికారాబాద్ మండల పరిధి సిద్దలూరు గ్రామంలోని సారోని వాగు కబ్జాకు గురైంది. ఆర్కహ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధికారుల అండదండలతో యదేచ్ఛగా ఈదుశ్చర్యకు దిగింది. సిద్దులూరు గ్రామ పరిధి సర్వే నంబర్ 148, 162, 208, 209 లో సదరు సంస్థ రైతుల వద్ద నుండి 22.32 ఎకరాల భూమి కొనుగోలు చేసింది. దీనిని వ్యవసాయ భూమి నుండి ప్లాటింగ్ చేసుకునేందుకు రెవిన్యూ అధికారులు బదలాయింపు చేశారు. దీని ఆధారంగా డిటిసిపి అధికారులు వెంచర్ ఏర్పాటుకు అనుమతులు కూడా ఇచ్చారు. ఇక్కడే అధికారుల వ్యవహార తీరుపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎంత స్థలానికి అనుమతులు ఇచ్చారో దాని మధ్యలో నుండి సారోని వాగు వెళుతుంది. ఈ వాగు ఉన్నట్లు అధికారులు గుర్తించలేదా, లేక ఆమ్యామ్యాలతో తడిసిన చేతులు వాగు కబ్జాకు సహకరించాయా అనే అనుమానాలు సర్వసాధారణంగా తలెత్తుతాయి. ఈ వాగు 30 ఫీట్ల వెడల్పుతో అర కిలోమీటర్ పొడవున తొమ్మిది చెక్ డ్యామ్ లు కూల్చివేస్తూ ఆర్కహ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎకరన్నర స్థలాన్ని కబ్జాకు గురి చేసింది. ఈ వాగుకు ఇరువైపుల భూమి కొనుగోలు చేసి మధ్యలో నుంచి వెళ్లే వాగును పూర్తిగా పూడ్చేసే కనుమరుగు చేశారు. దీంతో గ్రామంలోని సుమారు 100 రైతు కుటుంబాలు తీవ్రమైన సమస్యలకు గురవుతున్నాయి. అక్కడ దళితులకు చెందిన 200 ఎకరాల భూమి కలదు. సదరు సంస్థ కొనుగోలు చేసిన భూమిలో నుండి వందల ఏండ్లుగా రైతులు తమ పంట పొలాలకు వెళుతుంటారు. ఇప్పుడు ఆ రియల్టర్లు సదరు దారిని మూసివేశారు. భవిష్యత్తులో రైతులు తమ పొలాలకు వెళ్లడానికి పంటలు పండించుకునేందుకు అవకాశం లేకుండా పోయింది.

దీంతోపాటు ఒకవేళ ఎలాగైనా పంటలు వేస్తే కబ్జాకు గురైన వాగుపక్క పొలాల్లోకి నీరు వెళ్లి పంటలు నాశనం అవుతాయి. ఈ విధంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొనే పరిస్థితిని కల్పించింది రియల్ సంస్థ. అయితే ఇక్కడ భూములు పూర్తిగా దళితులకే ఉండటం వల్ల గ్రామంలోని నాయకులు, అధికారులు దీనిని పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంచర్ మధ్యలో నుండి ముందు మాదిరిగానే తమకు దారి ఇప్పించాలని, కబ్జాకు గురైన నాలను విడిపించి తమ పొలాలను రక్షించాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ వాగు నక్ష మ్యాప్ లోనూ ఉంది. నెల రోజులుగా ఇక్కడ వెంచర్ నిర్మాణ పనులు జరుగుతుంటే అధికార యంత్రంగం మొద్దునిద్ర వహిస్తుంది. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేయగా ఎట్టకేలకు నీటిపారుదల శాఖ అధికారులు స్పందించారు. క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి నాలా ఉన్నట్లుగా గుర్తించారు. ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపీడీవోలకు ఈ మేరకు నివేదించారు. కానీ ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు స్పందించలేదు. మరో పక్కన రియల్ ఎస్టేటర్లు తమ పనులను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వారికి కలిసి వస్తుంది. వీరి నిర్లక్ష్యం వెనుక ఆంతర్యం ఏమిటో అంత చిక్కడం లేదు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ వాగును కబ్జాదారుల చెర నుండి విడిపించాలని, రైతులకు దారి ఇప్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు.

# మధ్యవర్తిత్వం అవసరం లేదు

పాక్ దాడులకు దిగితే.. భారత్ సైతం ఎదురుదాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ సూచించారు. అటు నుంచి తుపాకీ గుళ్లు వస్తే.. భారత్ నుంచి మిస్సెల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు. ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు. ఇక వరుసగా నాలుగు రోజులు పాటు పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో భారత్‌పై దాడులకు తెగబడింది. వీటిని భారత్ తిప్పికొట్టింది. ఇంతలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను ఆయన ప్రకటించారు. ఆ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. శనివారం సాయంత్రం నుంచి కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ ఆయన కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దు భూభాగంలోకి కాల్పులు జరిపింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొంది. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న వేళ.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇదే అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం లేఖ రాసిన విషయం విధితమే. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా స్పందించింది. ఆ క్రమంలో భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. అలాంటి వేళ.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. దీనికి ఆపరేషన్ సిందూర్ అని భారత్ పేరు పెట్టింది. ఈ దాడి తర్వాత భారత్‌లోని సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాలపైకి పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులకు తెగబడింది. వాటిని భారత్ తిప్పికొట్టింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య యుద్ధం తప్పదన్నట్లుగా పరిస్థితులు వేడెక్కాయి. అలాంటి వేళ.. అమెరికా జోక్యం చేసుకొని ఈ రెండు దేశాల కాల్పుల విరమణ పాటిస్తాయని స్పష్టం చేసింది. భారత్–పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన కొన్ని గంటల్లో సరిహద్దుల వద్ద నిస్సిగ్గుగా దుశ్చర్యలకు పాల్పడింది పొరుగు దేశం. దీంతో భారత ఆర్మీ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. ఈ సంభాషణలో ప్రధాని మోదీ పొరుగు దేశంతో చర్చించాల్సిన ఏకైక విషయం పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకె) తిరిగి అప్పగించే విషయంపై మాత్రమే అని స్పష్టం చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. "కశ్మీర్ విషయంలో మాకు చాలా స్పష్టమైన వైఖరి ఉంది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ తిరిగి రావడం అనే ఒకే ఒక విషయం మిగిలి ఉంది. మాట్లాడేందుకు ఇంకేమీ లేదు. ఉగ్రవాదులను అప్పగించడం గురించి వారు మాట్లాడితే మనం మాట్లాడుకోవచ్చు. నాకు వేరే ఏ అంశం ఉద్దేశం లేదు" అని ప్రధాని మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్‌తో చెప్పినట్లు తెలుస్తోంది. అలాగే ఎవరూ ఈ అంశంపై మాకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని మోదీ తేల్చి చెప్పినట్లు సమాచారం. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన రెండు మూడు గంటల్లోనే ఇండియాపై కాల్పులకు తెగబడింది పాక్ సైన్యం. ఆ తర్వాత భారత బలగాలు పాకిస్థాన్ లోని 26 ప్రాంతాలపై దాడులు చేసి ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజానికి, దాయాది దేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరిహద్దు దాడులను ఇకపై సహించబోమని.. అలాంటి చర్యలకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీన్ని బట్టి జాతీయ భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ అనే మాటే లేదని చెప్పేలా అడుగులేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రేపు మధ్యాహ్నం భారత్–పాక్ DGMO ల మధ్య సమావేశం జరగనుంది.

**100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టాం**

ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్చేపట్టినట్టు భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటి రోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు.

**1971 పరిస్థితికి 2025కూ తేడా ఉంది**

దిగింది. 1971లో ఇందిరాగాంధీ పాక్‌పై తీసుకున్న చర్యను ప్రస్తావిస్తూ ఈ పోస్టులు కనిపిస్తున్నాయి. మొత్తం వ్యవహారంపై చర్చించేందుకు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నేరుగా ప్రధాని మోదీకి లేఖాస్త్రం కూడాసంధించింది. కాగా, కాంగ్రెస్ విమర్శలపై ఆ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఒకింత భిన్నంగా స్పందించారు. 1971 యుద్ధంలో ఇందిరాగాంధీ తీసుకున్న చర్యలతో 2025 నాటి పరిస్థితిని పోల్చలేమని అన్నారు. పాక్‌తో యుద్ధాన్ని పొడిగించడం భారత్ టాప్ ప్రియారిటీగా లేదన్నారు."1971 కచ్చితంగా గొప్ప విజయం. ఉపఖండం స్వరూపాన్నే ఇందిరాగాంధీ మార్చే శారు. అయితే అప్పటి పరిస్థితులు వేరు. ఒక నైతిక కారణంతో బంగ్లాదేశ్ పోరాటం చేసింది. బంగ్లాదేశ్ విముక్తి అనేది ఆ ముఖ్య ఉద్దేశం.

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు రద్దు

భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులను ఆదివారం రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అదేవిధంగా దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోగల 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. ఇవాళ ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మొత్తం 100 విమాన సర్వీసులు రద్దయ్యాయి. దేశీయ విమాన సర్వీసుల్లో 52 అవుట్ గోయింగ్ సర్వీసులు, 44 ఇన్ కమింగ్ సర్వీసులు రద్దయ్యాయి. అదే విధంగా ఒక అంతర్జాతీయ అవుట్ గోయింగ్ విమాన సర్వీసు రద్దయ్యింది. ఈ విషయాన్ని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (DIAL) వర్గాలు వెల్లడించాయి. అయితే ఢిల్లీ ఎయిర్‌పోర్టు కార్యకలపాలు సాధారణంగానే సాగుతున్నాయని, అయితే ఎయిర్‌స్పేస్ డైనమిక్స్‌లో మార్పులు, పెరిగిన భద్రతా చర్యలవల్ల.. కొన్ని విమానాల షెడ్యూళ్లు, సెక్యూరిటీ చెక్ పాయింట్ ప్రాసెసింగ్ వేళలు ప్రభావితమయ్యాయని DIAL పేర్కొంది. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని DIAL ఆపరేట్ చేస్తోంది. ఇది దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. శనివారం భారత్–పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. అయితే ఈ అంగీకారం కుదిరిన కాసేపటికే పాకిస్థాన్ మాట తప్పింది. ఆర్ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యంపై దాడికి పాల్పడింది. ఈ దాడిని తిప్పికొట్టే క్రమంలో ఇద్దరు ఆర్మీ జవాన్‌లు, ఒక ఎయిర్‌ఫోర్స్ జవాన్, ఒక బీఎస్ఎఫ్ ఎస్ఐ వీర మరణం పొందారు.

# రేవంత్ రెడ్డి ఓ సైకో

మేడ్చల్ మల్కాజిగిరి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని పూజిత అపార్ట్‌మెంట్ నివాసులకు హైడ్రా నోటీసులు జారీ చేయడంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజిత అపార్ట్‌మెంట్ వద్దకు చేరుకున్న ఈటల రాజేందర్ బాధితులకు భరోసా కల్పించారు. అపార్ట్‌మెంట్‌ను కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు ఉండదు.. ఇది తుగ్లక్ ప్రభుత్వం. మా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడితే.. ఖబడ్దార్ నా కొడకా అని రేవంత్ రెడ్డిని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రేవంత్ శాడిస్ట్, సైకో కాబట్టే ప్రజల్ని ఏడిపిస్తున్నాడు. నువ్వు సైకో కాబట్టే ఎవరు చెప్పినా వినడం లేదు. ముఖ్యమంత్రి అనే వాడు ప్రజల కష్టాలు తెలుసుకోవాలి. ఇలాంటి పిచ్చి వేషాలు మానుకో రేవంత్ రెడ్డి. ఈ కాంగ్రెస్ సర్కార్ ఓ తుగ్లక్ ప్రభుత్వం.. ముఖ్యమంత్రి ఓ తుగ్లక్. ఈ ప్రభుత్వానికి తలా తోక లేదు.. ఇది ఎన్నో రోజుల పాటు ఉండదు అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాగా, గతంలో కూడా ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 'రేవంత్ రెడ్డి ఒక జోకర్.. ఆయనకు పరిపాలన చేతకాదు' అని ఆయన తీవ్ర విమర్శలు చేసారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అనుభవం లేదని.. వారు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళుతోందని విమర్శించారు.

## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి

ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదికి లేఖ రాశారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుగా దీనిపై ప్రకటన చెయ్యడం వంటి అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం మనముందున్న సవాళ్లను ఎదుర్కోడానికి, సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి ఈ సమావేశం ఒక అవకాశంగా రాహుల్ పేర్కొన్నారు. మరోవైపు భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని పేర్కొంది.

## బాధ్యతాయుతమైన పౌరులుగా ఖైదీలు

పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చర్లపల్లి సెంట్రల్ జైల్లో నిర్వహించిన "ఖైదీల వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీలు – 2025"ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై... విజేతలకు బహుమతులు అందజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ జైళ్ల శాఖ అమలు చేస్తున్న సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచాయని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. తెలిసో తెలియకో చేసిన తప్పులకు శిక్షను అనుభవిస్తున్న ఖైదీల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు అనేక చేతి వృత్తులు, ఇతర పనుల్లో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు. ఖైదీలు మానసిక ఒత్తిడికి గురి కాకుండా నిపుణులతో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నామన్నారు. ఖైదీలు తయారు చేసే ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, ఆ దిశగా వారిని మరింత ప్రోత్సహిస్తామన్నారు. జైలుకు కావాలని ఎవరూ రారని, బయటకు వెళ్లిన తర్వాత మరోసారి అలాంటి తప్పు చేయకుండా గౌరవంగా జీవించాలని ఖైదీలకు సూచించారు. సత్ప్రవర్తనతో మెలిగే ఖైదీలకు ప్రభుత్వం తరఫున వీలైనంత వరకు అండగా ఉంటామన్నారు. శిక్ష అనుభవించే సమయంలో ఆందోళనకు గురి కావొద్దని, అలాగే కాలాన్ని వృథా చేయకుండా ఆసక్తి ఉన్న రంగంలో శిక్షణ పొందాలని సూచించారు. ఒకవేళ ఉన్నత విద్యను అభ్యసించాలనుకుంటే నిబంధనల ప్రకారం జైళ్ల శాఖ తరఫున సహకరిస్త మన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన సీఎం

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ మేరకు ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను కూడా వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన విషయం తెలిసిందే. మొత్తంగా దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు ఎప్‌సెట్‌కు హాజరయ్యారు. టీజీ ఈఏపీసెట్ ఫలితాలతో పాటు తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సిలింగ్ తేదీలను కూడా ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://eapcet.tgche.ac.in/ చూడొచ్చు. రిజల్ట్ డైరెక్ట్ లింక్ ఇదే.. క్లిక్ చేయండి. విద్యార్థులు ఈఏపీసెట్ హాల్ టికెట్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వంటి వివరాలు ఎంటర్ చేయడంతో విద్యార్థులు ఫలితాలను సెల్‌ఫోన్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఇప్పటికే ఇంజినీరింగ్ విభాగం, అగ్రికల్చర్ ఫార్మా విభాగం ఆన్సర్ కీ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో సంబంధం ఉన్న అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కొనుగోలు

**హైదరాబాద్‌లో మహిళా డాక్టర్ అరెస్టు**

హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళా డాక్టర్ డ్రగ్స్ కొనుగోలు చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు చిక్కారు. రూ.5 లక్షల విలువైన మాదకద్రవ్యాలను ఓ కొరియర్ నుంచి తీసుకుంటుండగా డా.నమ్రతా చిగురుపాటిని పోలీసులు అరెస్టు చేశారు. గతంలో ఆమె ఒమెగా హాస్పిటల్స్ సీఈఓగా పనిచేశారు. ఆరు నెలల క్రితం రాజీనామా చేశారు. ముంబైకి చెందిన సప్లయ్యర్ వన్ష్ ధక్కర్ నుంచి కొరియర్ ద్వారా కొకెయిన్ కొనుగోలు చేస్తున్న సందర్భంలో దొరికిపోయారు. డా. నమ్రతతో పాటు ఆమెకు డ్రగ్స్ ఇచ్చిన ధక్కర్ సహాయకుడు బాలకృష్ణను కూడా పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. వాట్సాప్ ద్వారా డా. నమ్రత ధక్కర్‌ను సంప్రదించి రూ.5 లక్షల డ్రగ్స్‌కు ఆర్డర్ పెట్టారని పోలీసులు తెలిపారు. ఈ డబ్బును ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేసినట్టు చెప్పారు. ''వన్ష్ ధక్కర్‌తో నమ్రతకు ముందే పరిచయం ఉంది. ఆ తరువాత బాలకృష్ణ అనే వ్యక్తి ఆమెకు రాయదుర్గం వద్ద డ్రగ్స్ ఇచ్చేందుకు వచ్చాడు. ఇద్దరినీ ట్రాక్ చేసి పోలీసులు పట్టుకున్నారు. రూ.10 వేల నగదు, 53 గ్రాముల కొకెయిన్, రెండు సెల్ ఫోన్లు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నాము'' అని సీనియర్ పోలీసు ఆఫీసర్ తెలిపారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన వారిని జుడీషియల్ కస్టడీకి పంపినట్టు తెలిపారు. విచారణ సందర్భంగా తాను ఇప్పటివరకూ రూ.70 లక్షలను డ్రగ్స్‌పై ఖర్చు పెట్టినట్టు నమ్రత పోలీసులకు చెప్పినట్టు తెలిసింది. దీంతో, ఈ ఉదంతం ప్రస్తుతం నగరంలో సంచలనంగా మారింది.

# డీసీసీ పీఠం ఎవరిని వరించెనో..






- **పోటీ పడుతున్న నలుగురు నేతలు**
- **అధిష్టానం దృష్టిలో పడేలా యత్నాలు**
- **మంత్రి సీతక్క ఆశీస్సులు ఎవరికో**
- **అధ్యక్ష పదవికి చతుర్ముఖ పోటీ**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోసం ఇప్పటి నుండే ఆశావులు తమ తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియమితులైన తర్వాత కొత్తగా రాష్ట్రంలోని 33 జిల్లాలకు డిసిసిలను నియమించేందుకు పిసిసి తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో జరిగిన ఏఐసీసీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా అధ్యక్షులు నియమించాలని తీర్మాణించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎఐసిసి రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కొత్త డీసీసీలను నియమించేందుకు కసరత్తు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నుంచి సమాచార సేకరణ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కిన అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ప్రస్తుత అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ పదవి కాలం పూర్తి కావడంతో కొత్త అధ్యక్షుని ఎన్నిక అనివార్యమైంది. కొత్త అధ్యక్షుని వేటలో అటు అధిష్టానంతో పాటు మంత్రి దనసరి అనసూయ సీతక్క నిమగ్నమయినట్లు తెలుస్తోంది.

**డీసీసీ అధ్యక్ష పోటీలో నలుగురు నేతలు...**

డిసిసి రేసులో నలుగురు ప్రముఖ నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా మంత్రి తనయుడు కుంజసూర్యంతో పాటు సురపనేని నాగేశ్వరరావు. గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఇరుసబడ్ల వెంకన్న, తదితరులు డిసిసి పీఠాన్ని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. నలుగురు ప్రముఖ నేతలు కావడంతో జిల్లాలో డీసీసీ పీఠంపై ఉత్కంఠ నెలకొంది. అధిష్టానం ఆ పగ్గాలు ఎవరికి అప్పగిస్తుందోననే చర్చ జరుగుతోంది.

**సూర్య వైపే అందరూ చూపు....**

మంత్రి తనయుడు కుంద సూర్యం వైపే డిసిసి పీఠం ఎదురుచూస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. సూర్యం ఉన్నత చదువులు చదివి తన తల్లి బాటలో రాజకీయం చేస్తున్నారు. గత పదిహేళ్లుగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గ్రామాలలో యువజనులను సమీకరించి పెద్ద ఎత్తున క్రీడా ఇతర సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. 2018 ఎన్నికల తర్వాత పక్కనే ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేశారు. 2018 సార్వత్రిక ఎన్నికలలో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పక్షాన గెలిచిన రేగ కాంతారావు పార్టీ పిరాయించి ఆనాటి అధికార పార్టీ టిఆర్ఎస్ లో చేరడంతో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కు లేకుండా పోయింది. ఈ తరుణంలో సూర్యం స్వంతంగా బాధ్యతలు తీసుకొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చారు. అంతేకాకుండా ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత బాధ్యతలు నిర్వహిస్తున్న సూర్యం డిసిసికి సరైన అభ్యర్థి అని కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు సూర్యం మంత్రి తనయుడైనప్పటికీ ఆర్భాటాలకు పోకుండా క్యాడర్ తో కలిసి పార్టీ బలోపేతంపైనే దృష్టిసాగిస్తున్నారని మంచి పేరు ఉంది. ఈ విషయాన్ని అరిష్టానం కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ఈసారైనా సూరపనేనికి అవకాశం దక్కేనా..**


కాంగ్రెస్ సీనియర్ నేత సూరపనేని నాగేశ్వరరావు అలియాస్ చల్లవాయి నాగేశ్వరరావు సైతం ఈసారి డిసిసి పీఠంపై కన్నేశారు. 2023 ఎన్నికలకు ముందే ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు నాగేశ్వరరావు పేరు కూడా ప్రముఖంగా వినిపించింది. అయితే గతసారి ఇవ్వకుండా అధిష్టానం అశోక్ వైపే మొగ్గుచూపింది. ఈసారి నాగేశ్వరరావు తన ప్రయత్నాలు తాను చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని నియోజకవర్గంలో ట్రబుల్ షూటర్ గా పేరున్న నాగేశ్వరరావు అయితేనే డీసీసీకి సరైన అభ్యర్థి అవుతాడని కేడర్ భావిస్తుంది. అంతేకాకుండా నియోజకవర్గంలో ఓ బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతగా ఆయనకు పేరు ఉంది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాగేశ్వరరావు అయితే కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో క్యాడర్లో ఉత్సాహం తీసుకొస్తాడనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా నాగేశ్వరరావుకు మంత్రి సీతక్క అండదండలతో పాటు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆశీస్సులతోపాటు పీసీసీలో కీలకంగా వ్యవహరిస్తున్న కుసుమ కుమార్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అండదండలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే రాష్ట్రంలోని ఒక బలమైన మీడియా సంస్థలో తన సమీప బంధువు కీలక పోస్టులో ఉన్న కారణంగా నేరుగా సీఎంతోటే నాగేశ్వరరావుకు సంబంధాలు ఉన్నట్లు నియోజకవర్గంలో ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో అధిష్టానం నాగేశ్వరరావు పేరును ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**గొల్లపల్లికి పిసిసి ఆశీస్సులు..**

ములుగు మండలంలోని అబ్బపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా కొనసాగుతున్నారు మాజీ మంత్రి జగన్ నాయక్ కాలం నుండి ఆయన కాంగ్రెస్ నే నమ్ముకుని తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. గొల్లపల్లి రాజేందర్ కు పిసిసి ఆశీస్సులు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి నేతలతో రాజేందర్ గౌడ్ కు సత్సంబంధాలు ఉండడం ప్లస్ గా మారింది. అంతేకాకుండా రాజేంద్ర గౌడ్ గత ఎన్నికలలో సీతక్క గెలుపు కోసం అహోర్నిశలు కృషి చేశారని కార్యకర్తలలో ప్రచారం జరుగుతుంది. రాజేందర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

**ఏజెన్సీలోని వెంకన్నకు పీఠం దక్కేనా..**

ములుగు నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతాలతో కూడుకొని ఉన్నందున ఈసారి డిసిసి పదవి ఏజెన్సీ ప్రాంత వాసులకే ఇవ్వాలని నినాదం ముందుకు వస్తుంది ఇందుకు సంబంధించి ఎటూరునాగారం మాజీ సర్పంచ్ ప్రస్తుత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న పేరును కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. వెంకన్నకు తాడ్వాయి కన్నాయిగూడెం ఎటురునాగారం మంగపేట తదితర మండలాలలో కాంగ్రెస్ పార్టీలో గట్టి పట్టు ఉంది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఆయనకు పేరు ఉంది. అంతేకాకుండా ఏజెన్సీ వాసులకు ఈసారి డిసిసి పదవి ఇవ్వాలని అక్కడి నాయకులు కోరుతున్నారు. అదేవిధంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ కు చెందిన జిల్లా పార్టీ అధ్యక్షులు కూడా ఎటురునాగానికి చెందిన వారే కావడంతో వెంకన్న పేరు కూడా ప్రముఖంగా పరిశీలిస్తున్నారు. వెంకన్న మంత్రి సీతక్కకు అత్యంత సన్నిహితుడిగా పేరు ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఎవరి వైపు మొగ్గ చూపుతుందనేది చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందే కొత్త డీసీసీలను నియమించే ప్రక్రియ వేగవంతం చేసేందుకు అధిష్టానం ఆలోచిస్తున్న నేపథ్యంలో ఆశావాహులు తమ తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ప్రస్తుత డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ స్థానిక సంస్థల ఎన్నికలలో గోవిందరావుపేట జెడ్పిటిసి స్థానానికి పోటీ చేసి జిల్లా పరిషత్ చైర్మన్ గా పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో కొత్త డీసీసీ నియామకం అనివార్యమైంది. అయితే కాంగ్రెస్ క్యాడర్లో జోష్ నింపే నేతనే డిసిసి అధ్యక్షునిగా నియమించాలని కార్యకర్తలు కోరుతున్నారు.



# వైద్యులు ప్రజలకు అంకితభావం, సేవాభావంతో అందుబాటులో ఉండాలి

- **మీనాక్షి హాస్పిటల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మే11 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో రోడ్ లో డాక్టర్ శ్రావ్య ప్రారంభించిన నూతన మీనాక్షి హాస్పిటల్ ను ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యసేవల కోసం మెడికల్ కాలేజ్, ప్రసూతి వైద్యశాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రిల ద్వారా వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. జిల్లా కేంద్రంలో అనేక కార్పొరేట్ ఆసుపత్రులు అందుబాటులోకి వస్తున్నాయని ఇది శుభపరిణామమని అన్నారు. వైద్యులు అంకితభావంతో, సేవాభావంతో సేవలు అందించి ప్రజలకు స్వాంతన చేకూర్చాలని కోరారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీమ్, యుగంధర్ రెడ్డి, ధర్మా నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, హాస్పిటల్ మేనేజ్మెంట్ గోనూర్ రాజు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# రోడ్డు పోశారు.. బోరింగ్ మరిచారు..?

- **బోరింగ్ తొలగించకుండానే రహదారి నిర్మాణం**
- **వాహనదారులకు ప్రాణ సంకటంగా మారిన బోరింగ్**
- **పట్టించుకోని అధికారులు**



**కోదాడ (అనంతగిరి), మే 11 (నినాదం న్యూస్):** అధికారులు, చేస్తున్న తప్పిదాల వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అనంతగిరి మండల కేంద్రం నుండి చనుపల్లి వరకు 20 కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. రోడ్డు అయితే వేశారు కానీ మండల పరిధిలోని పాలవరం తండా గ్రామ శివారులో గల ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఉన్నటువంటి బోరింగ్ ను తొలగించకుండానే సదరు కాంట్రాక్టర్ రోడ్డు పోశారు. గతంలో ఈ బోరింగ్ ప్రజలకు అంతేకాకుండా రహదారి వెంట వెళ్లే వాహనదారులకు నీటి దాహార్తిని తీర్చేది. ప్రజలు బోరింగ్ వాడుకలోనే ఉన్నదన్ని పేర్కొంటున్నారు అధికారులు మాత్రం వాడుకోలేదు అంటూ సమాధానం ఇస్తున్నారు. రోడ్డు వేసే క్రమంలో రహదారి వెంట మార్జింగులో ఉన్న బోరింగ్ ను తొలగించకుండా రోడ్డు వేయడంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. బోరింగ్ తొలగించి వేరొక చోట ప్రజలకు బోరును అందుబాటులోకి తేవాలని గ్రామస్తులకు కోరినప్పటికీ సదరు కాంట్రాక్టర్ పట్టించుకోలేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో గిరిజనులకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన శీతలపండుగకు సంబంధించి గ్రామ ముఖ ద్వారం వద్ద ఉండే దిమ్మలను సైతం పగలగొట్టించారని ఇదే విషయమై కాంట్రాక్టును అడిగిన నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది

- **తల్లిదండ్రులను గౌరవిద్దాం..అమ్మను కాపాడుకుందాం**
- **వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్) :** సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని, అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాథలుగా వదిలేయరాదని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు

## అగ్రీకల్చర్, ఇంజనీరింగ్‌లో ఎస్‌ఆర్‌కు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్) :** తెలంగాణ ఎప్ సెట్ 2025 ఫలితాలలో నిజామాబాద్ ఎస్ఆర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని తెలంగాణ, ఆంద్ర డిజియం గోవర్ధన్ రెడ్డి అన్నారు. అదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాలలో అగ్రీకల్చర్ విభాగంలో రాథోడ్ కార్తీక్ 572, కే. విష్ణువర్ధన్ 689, అతీప్ అఫ్నాన్ 1305, ఎస్ . శ్రీకాంత్ 1611, ఎం . తెజస్వీని 1914, జి. సిరి 2117, ఎస్. రాజశ్రీ 2175, పి శ్రీకాంత్ 4031 వ ర్యాంకులు సాధించారు. ఇంజనీరింగ్ లో పి. నవదుర్గ 1484 ర్యాంకు, ఎం. శ్రీ రిత్విక్ 2539, అనుష్క 2596, ఎ. రిషికేష్ 2834, దేవ్ పటే 2968, పి సాయి చరణ్ 3739 సాధించగా వారిని అభినంధి, సత్కారించారు. ఈ సంధర్బంగా డిజీయం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ విద్యార్థులు ఐదు వేల లోపు 15 ర్యాంకులు, పదివేల లోపు 41 ర్యాంకులు, 15 వేల లోపు 86 ర్యాంకులు, 20 వెల లోపు 121 ర్యాంకులు సాధించరన్నారు. గత పదకోండు సంవత్సరాలుగా ఎస్ఆర్ కళాశాలలను ప్రారంభించిన నాటి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణ మన్నారు. అందుకు కళాశాల యజామాన్యం పక్క ప్రణాళికతో పాటు, అనుభవం ఉన్న లెక్చరర్లచే బోదన, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ తో ర్యాంకులు సాధ్యమైంద న్నారు. త్వరలో నీట్ ఫలితాలో జిల్లా కిర్తిని ఇనుమడింప జేసే ఫలితాలను ఎస్ఆర్ విద్యార్థులు సాధిస్తారని భరోసా కల్పించారు. ఈ సంధర్బంగా జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్ మాట్లాడుతు... ఎఫ్ సెట్, జేఇఇ మేయిన్స్, నీట్ ఎదైనా ఎస్ఆర్ విద్యార్థులకు రావడం ఖాయమన్నారు. విద్యార్థులు, వారితల్లీ ధండ్రుల నమ్మకం, అనుభవంతులైన అధ్యాపకుల ద్వార జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ హన్మంత్ రావు, శ్రీధర్ రెడ్డి, అగేంధర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మురళిధర్, నర్సింహరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# చదువు భారం కాదు.. భవిష్యత్తుకు భరోసా

- **క్రమశిక్షణతో నేర్చుకోవలసిన విద్య నేడు విద్యార్థులు శిక్షగా భావిస్తున్న తరుణం**
- **పేదవాడు అయినా.. ధనికుడు అయినా తమ పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు**
- **చదువంటే పుస్తకాలు, మార్కులు, ఉద్యోగాలు మాత్రమే కాదు.. నిన్ను నువ్వు సంస్కరించుకునే సాధనం**
- **సమాజంలో నిన్ను నువ్వు ఉన్నంతగా తీర్చి దిద్దుకోవడానికి ఉన్న అవకాశం**



**వైరా మే 11 (నినాదం న్యూస్) :** చదువు అనేది వ్యక్తి జీవితాన్ని.వ్యక్తిత్వాన్ని మార్చే అత్యంత ప్రభావశీలమైన సాధ నం.అయితే సమకాలీన పరిస్థితుల్లో.విద్యార్థులు చదువును భారంగా భావిస్తున్నా రు.అలా భావించడానికి అనేక కారణాలు ఉన్నాయి.మార్కుల పోటీ.ర్యాంకుల ఒత్తి డి.సామాజిక.కుటుంబంఒత్తిళ్లు.మరియు ప్రస్తుత విద్యావిధానం వీటిలో కొన్ని.కా నీ చదువు అసలు ఉద్దేశం ఇది కాదు.చదువు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే అ త్యంత శక్తివంతమైన మార్గం. నిన్ను ఉన్నత స్థితి నుంచి.ఉన్నత స్థితికి మార్చగలిగే ఒకే గొప్ప సాధనం.పేదరికాన్ని సమాజంలో అసమాన తలను తగ్గించగలిగే ఆయు ధం.అలాంటి విద్యా భారం కాకుండా ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే దిక్సూచి గా మార్చాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి.

**చదువు విద్యార్థులకు భారం కావడానికి ప్రధాన కారణాలు :**

**అధిక ఒత్తిడి :-** విద్యార్థులపై తల్లిదండ్రులు. సమాజం. స్కూళ్లు అధికంగా ఒత్తిడి పెడుతున్నారు.ప్రతిభను అభివృద్ధి చేయడానికి మద్దతు ఇవ్వాల్సిన వారు. మార్కులు.ర్యాంకుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు.ఇ ది విద్యార్థులలో చదువు పట్ల అనాసక్తిని భయాన్ని పెంచుతుంది.

**మార్కుల ఆధారిత వ్యవస్థ :-** విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల రూపంలో మా త్రమే కొనవడం వల్ల వారిలో సహజమైన ప్రతిభను నైపుణ్యాన్ని నేర్పును అవగాహ న చేసుకునే అవకాశం తగ్గిపోతుంది.

**ప్రయోగాత్మకత లోపం :-** మన విద్య విధానం బోధన పద్ధతులు ఇంకా పాత పద్ధతి లోనే ఉన్నాయి.విద్యార్థులు గ్రహించేందుకు అర్థం చేసుకునేందుకు సులభంగా ఉం డే విధముగా ప్రయోగాత్మక విద్యను అందించడంలో లోపం ఉంది.బట్టి చదువులు.విద్యార్థిని ఒత్తిడిలో నడుస్తున్నారు.కాన్సెప్ట్ అర్థం కాక చదువంటే భయంగా మారే పరిస్థితి వచ్చింది.

**ఆసక్తికి విరుద్ధంగా చదువు :-** విద్యార్థుల వ్యక్తిగత అభిరుచులకు విరుద్ధంగా కోర్సు లను లేదా విద్యా విధానాన్ని ప్రేరేపించడం.వారికి ఇష్టమైన కోర్సులలో కాకుండా త ల్లిదండ్రుల ఇష్టాలను పిల్లలపై రుద్దడం వల్ల తెలియకుండానే విద్యా ర్థులు ఒత్తిడికిలో నై చదువులో రాణించలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

**సమతుల్యత లేని విద్య:-**

విద్య అంటే కేవలం పుస్తకాల పరిధిలోనే కాదు.ఇది జీవి త నైపుణ్యాలను.మానసిక స్తైర్యాన్ని.సామాజిక అవగాహనను కూడా అందించా లి.కానీ మన వ్యవస్థలో దీనికి తగిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదు.

**చదువు భవిష్యత్తుకు దిక్సూచి :**

**ఆర్థిక స్థిరత్వం మరియు గౌరవం :-** మంచి విద్య వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు ల భిస్తాయి.చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన ఆదాయం పొందే అవకాశం పెరుగు తుంది.సమాజంలో గౌరవ హెూదా లభిస్తాయి.

**మానసిక స్తైర్యం, ఆత్మవిశ్వాసం :-** చదువు ద్వారా విశ్లేషణాత్మక ఆలోచన విధానం పెరుగుతుంది.సమస్యలను పరిష్కరించగలిగే నేర్పు పెరుగుతుంది.జీవిత ములో ఎదురయ్యే సమస్యలను.ఎదుర్కొనే ధైర్యం వస్తుంది. అలాగే ఏదైనా సాధిం చగలమనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

**సమాజంలో మార్పు :-** చదువు ద్వారా ప్రజలలో సమానత్వం.అవగాహన.బాధ్య తలు పెరుగుతాయి.ఒక సమర్థమైన పౌరుడిగా ఎదగడానికి ఇది తోడ్పడుతుంది.

**స్వతంత్ర ఆలోచన విధానం :-** మంచి విద్య ద్వారా వ్యక్తి తన జీవితాన్ని స్వతంత్ర ముగా నిర్ణయించుకొనే సామర్థ్యాన్ని పొందగలడు. భావ వ్యక్తీకరణ పెరుగుతుంది.. మంచి ఏదో.చెడు ఏదో.నిర్ణయించుకునే పరిస్థితి ఏర్పడుతుంది.

**తరాల అభివృద్ధి :-** ఒక మంచి విద్యతో ఎదిగిన వ్యక్తి తన కుటుంబాన్ని.సమాజా న్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాయి. తద్వారా సమాజంలో మెరుగైన జీవన ప్ర మాణాలు.విలువలు ఏర్పడతాయి. వారి వారసత్వం కూడా ఉన్నత విలువలతో స మాజాభివృద్ధికి తోడ్పడే అవకాశం ఉంది.


**ఆసక్తి కలిగించే బోధన :-** ప్రతి విద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించి.వారి అభిరుచుల కు అనుగుణంగా విద్యను అందించాలి.వినూత్న పద్ధతిలో వారికి అర్థమయ్యే రీతి లో విద్యాబోధన చేయాలి.దానివల్లన విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆసక్తి మరింత పెరుగుతుంది.

**తల్లిదండ్రుల అవగాహన :-** పిల్లలపై ఒత్తిడిని తగ్గించి.వారి అభిరుచులను ప్రోత్స హించేలా తల్లిదండ్రులు మారాలి.వారికి ఎందులో ఇష్టం ఉందో తెలుసుకొని ఆ ది శగా ప్రోత్సహించాలి.అంతే కానీ తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దడం చే యకూడదు అది చాలా ప్రమాదం.

**మౌలిక వసతుల పెంపు :-** గ్రామీణ ప్రాంతాలలో విద్యను అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాలు.స్వచ్ఛంద సంస్థలు.విద్యార్థులకు కావలసిన వనరులను అందించాలి.

**కళలకు క్రీడలకు ప్రాధాన్యత :-** విద్యార్థులు చదువుతోపాటు కళలలో.క్రీడలలో.నై పుణ్యాలను పెంపొందించుకునేలా అవకాశాలు ఇవ్వాలి.నేడు చదువు కార్పొరేట్ క బంధ హస్తాలలో వ్యాపారంగా మారింది.ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించాలని.స్తోమతకు మించి అప్పులు చేసి మరి కార్పొరేట్ విద్యాల యాలలో. చదివిస్తున్నారు.అది చాలా వరకు పిల్లలపై ఒత్తిడిని.తల్లిదండ్రులపై అ ప్పులను పెంచుతుంది. చివరికి తల్లిదండ్రులు అంచనాలు అందుకోలేక పిల్లలు తీ వ్రమైన నిర్ణయాలు తీసుకుని కన్నవారికి.ఆత్మీయులకు తీవ్రమైన శోకాన్ని మిగు లుస్తున్నారు.కాబట్టి ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టి.సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్యను అందించి.అలాగే కార్పొరేట్ విద్యను కూడా మధ్యతరగతి వారికి అందు బాటులో ఉండేలా చూస్తే నాణ్యమైన విలువలతో కూడిన చదువు అందరికీ అందే అవకాశం ఉంటుంది. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చు కానీ సమాజంలో గౌరవ హోదా, విలువలు, సంస్కారం వంటివి మంచి నాణ్యమైన చదువుతోనే సా ధ్యమవుతుంది అనేది అక్షర సత్యం.

**చదువు జ్ఞానంతో పాటు గమ్యాన్ని చేర్చే మార్గం :**



చదువును విలాసవంతమైన వ స్తువుగా మారకుండా నిత్యవసర వస్తువులా అం దరికీ అందుబాటులో ఉండేలా చూ డాలి.అప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది.చ దువు భారం కాదు.అది భవిష్యత్తును తీర్చిదిద్దే వరం.విద్యార్థులు ఆనందంగా నే ర్చుకోవడానికి ఒక అనువైన పర్యావరణాన్ని కల్పించాలి.విద్యాపరంగా.మానసిక ముగా.సామాజికంగా అభివృద్ధి చెందే విద ముగా విద్యా విధానాన్ని మార్చాలి.చ దువును భయపడే అంశంగా కాకుండా.ఆస క్తిగా నేర్చుకునే అంశంగా మార్చిన ప్పుడు.అది నిజమైన అభివృద్ధికి దారి తీస్తుంది.విద్యార్థులు చదువును ఒత్తిడిగా కాకుండా.ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే ఆ యుధంగా చూడాలి.

**మార్కుల ఫలితాలు :-** ర్యాంకుల ఆధారంగా చదువును చూడకూడదు.పరీక్షలలో ప్రతికూల ఫలితాలు వచ్చిన పిల్లలకు తల్లిదండ్రులు.సమాజం.విద్యాలయాలు మద్దతుగా నిలవాలి అప్పుడే వారిలో ఒత్తిడి తగ్గి సరియైన దారిలో నడిచే అవకాశం ఎక్కువగా ఉంటుంది.చదువు అంటే సమస్యలను ఎదుర్కోగలిగే ధైర్యం.పరిస్థితుల పై పోరాడే తేగువ.ప్రశ్నించే హక్కును నేర్పే సాధనం.

**-చదువు ఆప్షన్ కాదు అవసరం.. భారం కాదు ఉన్నతమైన భవిష్యత్తుకు బాట :**

తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన అసలైన సంపద విలువలతో కూడిన విద్య సం స్కారంతో కూడిన చదువు మాత్రమే అదే వారి పిల్లలను ఉన్నత శిఖరాల వైపు మ ళ్ళిస్తుంది.

# పద కవితా పితామహుడు అన్నమాచార్యుడు

### వైశాఖ పౌర్ణమి... అన్నమాచార్య జయంతి

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 - ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం




కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి - లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు.

అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

రామ కిష్టయ్య సంగనభట్ల..
9440595494

# పలు జయంతుల సమాహారం వైశాఖి



వైశాఖ పౌర్ణమికి పలువిధ ప్రత్యేకత లున్నాయి. ఇరవై ఏడు నక్షత్రాలలో విశాఖ పదహారోది. విశాఖ ఐదు నక్షత్రాల కూటమి. అది కుమ్మరి సారె లాగ ఉంటుంది. విశాఖకు కాంతిని వ్యాపింప చేసేది అని అర్థం. అట్టి విశాఖ నక్షత్రంతో కూడిన పున్నమకు "వైశాఖి" అని పేరు. ఈనాడు బుద్ధ జన్మ మహోత్సవమని నీలమత పురాణం చెపుతున్నది. వైశాఖి నాడు ధర్మరాజు ప్రీతిని కోరి దానాలు చేయాలని, ఈదినం చేసే దానాలు అనంత ఫలాన్ని ఇస్తాయని తిథితత్వము చెపుతున్నది. గంగా ద్వారే విశిష్ట ఫలదా అంటారు. ఈనాడు సోమవ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి సూచిస్తున్నది. వైశాఖ పూర్ణిమను మహా వైశాఖీ అని పంచాంగాలు పేర్కొంటున్నాయి. అరవ వారు "వెయ్ కాసి విశాఖ" అంటారు. వెయ్ కాసి విశాఖ మాసా నికి అరవ పేరు. యమ ధర్మరాజు పూజలందుకునే దినంగా పాటిస్తారు. విశాఖ నక్షత్రానికి కాంతిని వ్యాపింప చేసే వైశాఖి పర్వదినం నాడు సుబ్రహ్మణ్య స్వామి అవతారం ఎత్తినట్లు చెపుతారు. నమ్మాళ్వారు అనే వైష్ణవ స్వామి గొప్ప వైష్ణవ రుషి, వేదాలను అరవంలో చెప్పిన ఘనులు తిరువన్వేలి జిల్లా తిరునగరిలో వైశాఖ పూర్ణిమ నాడే పుట్టువు నొందా రని, ఆ ఊరికి ఆళ్వారు తిరునగరి అని పేరు వచ్చినట్లు కథనాలు. కూర్మావతారం ఈనాడే పాదుర్భవించిందని పేర్కొన బడింది. కనుక కూర్మ జయంతి జరపడం అనవాయితీగా వస్తున్నది. దశావతారాలలో కూర్మ, బుద్ధావతారాలు రెండూ ఈనాడే ప్రారంభం గావడం గమనార్హం. బుద్ధుడు ఈరోజుననే పుట్టువునొం దడం జరిగింది. బుద్ధుడు లుంబినీ వనంలో సాల వృక్షచ్ఛాయలో జన్మించిందీ, గౌతముడు గయలో మర్రిచెట్టు కింద బుద్ధుడు అయిందీ, కుసినర గ్రామంలో సాలవృక్షం కింద నిర్యాణం చెందినదీ వైశాఖ పూర్ణిమ నాడే కావడం విశేషం. వైశాఖ పౌర్ణమి నాడు శివుడు దేవతల ప్రార్ధనపై, ఉగ్ర నరసింహుని శాంతింప చేసేందుకు సింహాన్ని సైతం చంపగలిగిన శక్తిగల ఎనిమిది కాళ్ళ శరభావతారం ఎత్తారని పురాణ కథనం. శరభ రూప శివుడు, నరసింహమును హతమార్చి, చర్మమును కప్పుకున్నట్లు చెపుతారు. వైశాఖ పౌర్ణమి పర్వదినాన నదీ స్నానం, దానధర్మాచరణ గావించడం పరిపాటి. వైశాఖంలో ఎండలు బాగా ముదురుతాయి. రాత్రి పగలు తేడా లేకుండా ఉక్కపోత అధికంగా ఉంటుంది. వైశాఖీ నాడు బ్రహ్మపు రాణం దానమిస్తే బ్రహ్మలోకం ప్రాప్తిం చగలదని చెపుతారు. కాగా మన పెద్దలు దధ్యాన్నం, వ్యజన, ఛత్ర, పాదుకోపానహ మున్నగు దానాలు, కృష్ణాజిన దానం, ఉదకుంభ దానం చేసే ఆచారాలను ఏర్పరిచారు. తులసి, అశ్వత్థ మున్నగు వృక్షాలకు ఈ మాసంలో నీరు పోయడం పుణ్య కార్యంగా భావించ బడుతుంది. తంజావూరు చెంతగల తిరుమాఘవాడిలో ఈశ్వరుని వాహనమైన నందీశ్వరుడు పుట్టువు నొందడం జరిగిందనీ, వైశాఖి నాడు శివుడు అక్కడ గొప్పగా నృత్యం చేశారని వాడుక. అక్కడ వైశాఖి నాడు ఉత్సవం చేయడం పరిపాటి.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### ఆకాశమంత ప్రేమ

శిలను చెక్కే మహా శిల్పి
ఆప్యాయతను వర్షించే మేఘం
తొలి అడుగులు వేయించిన మార్గదర్శి
తొలి పలుకులు నేర్పిన ఆది గురువు
అనంత అనురాగాల మూట
కొండంత త్యాగమయి
ఆకాశమంత ప్రేమ అమ్మ !
అమ్మ లేనిదే జన్మ లేదు
అమ్మ పదానికి శత్రువు లేదు
ఆమె ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు
అమ్మ పాల కన్న అమృతాహారం లేదు
తల్లికి తత్సమానమైన పాత్ర లేదు
అమ్మ దీవెన కన్న శక్తి మరోటి లేదు
ఆమె త్యాగానికి మూల్యం లేదు !
ఆమె చల్లని ఒడి..
ప్రశాంతత వద్దించే గుడి
కుటుంబాన్ని ఏకం చేసే మహాశక్తి
ఇంటి గడపకు పసుపు పారాణి తోరణం
ఆమె హృదయం హిమంత చల్లదనం
ఆవేశమెరుగని అనురాగ దేవత అమ్మ
బిడ్డ ఆకలి తెలిసిన లోక జ్ఞాని
చిన్నారి చిరునవ్వుల పువ్వులతో..
తన కడుపు నింపుకునే దయామయి
అన్నామృత వర్షిణి అమ్మ !
బిడ్డ గుండెల్లో కొలువైన దేవత
పిల్లల ఉనికి, ఊపిరి కూడా అమ్మే
అంతరిక్షమంత సహనం ఆమె సొంతం
ఎవరెస్టంత మహోన్నత వ్యక్తిత్వం
పదవి విరమణ లేని అమాయక జీవి
బిడ్డల సురక్ష కవచం అమ్మ
ఆమె చేతి ముద్ద అత్యంత రుచికరం
అమ్మ కొంగు బిడ్డకు రక్షణ గొడుగు !
కాలం మారుతోంది
తరాలు మారుతున్నాయి
విలువలు వాణిజ్య వస్తువులైనాయి
బంధాలకు షరతులు మొలుస్తున్నాయి
బంధుత్వాలు బలహీన పడుతున్నాయి
అన్నీ కాలంతో పాటు మారుతున్నా..
అమ్మ స్థానం మాత్రం సుస్థిరం
అమ్మ పదం పరమ పవిత్రం
అమ్మతనం ఆమె అపూర్వ వరం !
అమ్మను చిన్నబుచ్చ వద్దు
అమ్మ కన్నీటికి కారణం కావద్దు
అమ్మను ఆక్షేపించ వద్దు
అమ్మ మనసును గాయపర్చవద్దు
అమ్మ వంటకు వంక పెట్టవద్దు
తిన్నింటి వాసాలు లెక్కించవద్దు
అమ్మ త్యాగాన్ని మర్చిపోవద్దు
కూర్చున్న కొమ్మను నరుక్కోవద్దు !

మధుపాళీ
994970003

# 'భారత జేమ్స్ బాండ్' అజిత్ దోవల్

07 మే 2025 తొలి గడియల్లో నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ 1.0లో పాకిస్థాన్‌కు చెందిన 09 ఉగ్రవాదులను తయారు చేసే స్థావరాలు/ఫ్యాక్టరీలను భారత వైమానిక దళం అత్యంత కచ్చితత్వంతో విధ్వంసం చేయడంతో 100 మందికి పైగా ఉగ్ర మూరు?లు చనిపోయారు. భారత్ సంధించిన ఆపరేషన్ 1.0కు ప్రతి చర్యగా భారత జనావాసాలపై/ మందిరాలపై/మిలటరీ స్టేషన్లపై పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, వవఫైటర్ జెట్లను లక్ష్యాన్ని తాకక ముందే భారతీయ సుదర్శన చక్రమైన ఎస్400 ఏరియల్ డిఫెన్స్ వ్యవస్థలు గాల్లోనే నిర్వీర్యం చేయడం జరిగింది. 22 ఏప్రిల్ 2025న పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల పాశవిక దుర్ఘటన అనంతరం తీసుకోవలసిన ప్రతీకార చర్యలను 15 రోజుల పాటు ఆలోచించడం, 07 మే రోజున ఆపరేషన్ సింధూర్ 1.0 ప్రారంభం కావడం జరిగింది. భారత కేంద్ర ప్రభుత్వంలో పంచ పాండవుల వలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రధాని జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్‌లు తరుచుగా మంతనాలు జరపడం, త్రివిధ దళాధిపతులకు ఆదేశాలివ్వడం జరిగినట్లా అర్థం అవుతున్నది.

**భారతీయ జేమ్స్ బాండ్ - అజిత్ దోవల్:**
దేశ సరిహద్దుల్లో నేటి వరకు నిరాటకంగా జరుగుతున్న పాక్ దాడులు, వాటిని విజయవంతంగా నిర్వీర్యం చేస్తున్న భారత రక్షణ వ్యవస్థలతో భారత్ తన పైచేయిని రుజువు చేసుకుంటూనే ఉన్నది. అంతర్జాతీయ వేదికపై పాక్‌ను ఏకాకిని చేయడం, పాక్ ప్రభుత్వం/మిలటరీని నిస్తేజం చేయడంలో భారత్ తీసుకున్న నిర్ణయాలు మాత్రమే ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. మోదీ తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక అజిత్ దోహల్ చాణక్య నీతి పని చేస్తున్నట్లు అర్థం అవుతున్నది. యుద్ధ వాతావరణం నెలకొన్న ఈ వేళల్లో నరేంద్ర మోదీకి నీడలా అజిత్ దోహల్ నడుస్తున్నారు. మిలటరీ ఆపరేషన్‌కు 'సింధూర్' అని నామకరణం చేయడం, ఆపరేషన్ సింధూర్ 1.0 ను విజయవంతంగా అమలు చేయడం, ప్రతి రోజు అధికారికంగా మీడియాలకు వివరించడానికి ఇద్దరు మహిళా సీనియర్ అధికారులు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీలను ఎంపిక చేయడం, అంతర్జాతీయ వేదికపై భారత వాదనలను స్పష్టంగా వినిపించగలగడం లాంటి ప్రత్యేక నిర్ణయాల్లో అజిత్ దోవల్ పాత్ర మురువలేనిదని గమనించాలి.

**అజిత్ దోవల్ జీవన ప్రస్థానం:**
జనవరి 20, 1945న ఉత్తరాఖండ్‌లోని గర్వాల్‌లో అజిత్ దోవల్ జన్మించారు. పాఠశాల విద్య, ఢిల్లీ, అజ్మీర్‌లో పూర్తి చేసి ఆగ్రా యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పిజీ పూర్తి చేశారు. 1968లో ఐపిఎస్‌కు ఎంపికైన అజిత్, 1972లో ఇంటెలిజెన్స్ బ్యూరోలో పని చేయడం ప్రారంభించారు. మూడు దశాబ్దాలకు పైగా ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేసి ఆపరేషన్స్‌లో నిష్ణాతుడు అయ్యాడు. ఈశాన్య, సిక్కిజం, పంజాబ్, జె అండ్ కె రాష్ట్రాల్లో చొరబాటుదారులకు అడ్డు నిలిచారు. పాకిస్థాన్‌లో ఆరు ఏండ్లు పని చేసి, ఇంటెలిజెన్స్ బ్యూరోలో ఆపరేషనల్ వింగ్‌లో సేవలు అందించారు. అనంతరం లండన్‌లోకి ఇండియన్ హై కమీషన్‌లో పని చేశారు. మల్టీ ఎజెన్సీ సెంటర్, జయింట్ టాస్క్ ఫోర్స్‌లకు వ్యవస్థాపక చైర్మన్‌గా, 2004-05ల్లోనఐబి డైరెక్టర్‌గా ప్రత్యేక సేవలు అందించారు. 1989లో చిన్న వయస్సులోనే కీర్తి చక్ర పురస్కారం పొంది, ఇండియన్ పోలీస్ మెడల్స్, ప్రసిడెంట్స్ పోలిస్ మెడల్ పొంది పదవి విరమణ చేశారు. నరేంద్ర మోదీ తొలిసారి ప్రధాని అయిన తర్వాత పిఎం జాతీయ భద్రత సలహాదారుగా 30 మే 2014 నుంచి పని చేస్తున్నారు. 2017-18ల్లో సైన్స్, లిటరేచర్స్‌ల్లో గౌరవ డాక్టరేట్లు పొందారు. తన అనుభవాలకు రెక్కల నుకల్నల్ సోఫియా ఖురేషీలను ఎంపిక చేయడం, కూర్చి భరతమాత సురక్షకు చేయవలసిన కర్తవ్యాలను పకడ్బందీగా అమలు చేస్తూ, భారత ప్రభుత్వం/మిలటరీ విభాగాలకు ఎనలేని కీర్తిని, భరతమాతకు అమూల్య విజయాలను అందిస్తున్న అజిత్ దోవల్ రానున్న రోజుల్లో ఆపరేషన్ సింధూర్ 3.0 ద్వారా కొన్ని గంటల్లో పాక్‌ను మట్టి కరిపించి భారతానికి అద్వితీయ గెలుపు ఇవ్వాలని కోరుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# వైద్య ఆరోగ్యశాఖలో నర్సుల పాత్ర కీలకం !

**(12 మే "అంతర్జాతీయ నర్సుల దినోత్సవం" సందర్భంగా)**

ఆసుపత్రులు, క్లినిక్స్, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు లాంటి ప్రదేశాల్లో అతి ముఖ్యంగా కనుపించే కరుణామయుల్లో నర్సులు వస్తారు. రోగులకు అత్యవసర వైద్య సేవలు, సిస్టర్స్ వలె ఆత్మీయ చేయూతలు, రోగులకు వైద్యంతో పాటు భావోద్వేగ విశ్వాసాలను అందించే నిస్వార్థ ఉద్యోగులు, శస్త్రచికిత్సలో సహాయం, అంకితభావాలకు వారే ప్రతినిధులు, బేషరతుగా సాయం చేసే అమృత హస్తాలు, క్రిటికల్ కేర్, అవుట్‌పేషంట్ సేవలు, రోగుల సగం వ్యాధిని పోగొట్టదల్లే ఔషధ సపర్యలు చేస్తున్న నర్సుల అమూల్య సేవలను గుర్తించి, వారి అమూల్య సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రతి ఏట ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం 12 మే రోజున ప్రపంచవ్యాప్తంగా 1974 నుంచి "అంతర్జాతీయ నర్సుల దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది.

**అంతర్జాతీయ నర్సుల దినోత్సవం-2025 ఇతివృత్తం:**
నేడు 205వ నైటింగేల్ జన్మదినం రోజున 2025 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఇతివృత్తంగా "నర్సుల శ్రేయస్సు, భద్రతలతో ఆర్థిక ప్రగతి" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నర్సుల పాత్ర వైద్య విధానంలో అవిభాజ్యమైనదిగా గుర్తించబడినప్పటికీ వారు ఎన్నో సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. నర్సు శాస్త్రీయ విద్య, పని ప్రదేశ్ పరిస్థితులు, శారీరక/మానసిక/నైతిక సమస్యలు, నాయకత్వం, వలసలు లాంటి సవాళ్ల నడుమ నర్సులు తమ విధులను నిర్వహిస్తున్నారు. రోగులకు స్వాస్థత చేకూర్చుతున్న నర్సుల శ్రేయస్సు, భద్రత ఆసుపత్రి యాజమాన్యాలు, రోగుల ప్రవర్తన మీద ఆధారపడి ఉంటాయి. 1974లో అధికారికంగా ప్రారంభమైన "ఇంటర్నేషనల్ నర్సెస్ డే" సందర్భంగా నర్సుల నిస్వార్థ సేవలను కొనియాడ దం, వారికి కాలానుగుణంగా శిక్షణలు ఇవ్వడం, స్పెషలైజేషన్ విభాగాలను తెరవడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. కరుణ, దయ, నిస్వార్థత, అవిశ్రాంత సేవ చేస్తున్న నర్సులకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, వారికి తగు రీతిలో సన్మానాలు చేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# శిష్ట ప్రయోజన ఉద్దేశితం కూర్మావతారం

### వైశాఖ పౌర్ణమి.. కూర్మ జయంతి



హిందూమత పురాణాలలో శ్రీమహావిష్ణువు యొక్క దశావతారాలలో రెండవ అవతారం కూర్మావతారం. దశావతారాలలో కూర్మావతారం నేరుగా రాక్షస సంహారం కోసం అవతరించినది కాకపోయినా, విశిష్ట ప్రయోజనాన్ని బట్టి ఉద్దేశింప బడినది. కూర్మము అనగా తాబేలు. అసురు వేధింపులకు తాళలేక ఇంద్రాది దేవతలు బ్రహ్మతో కలసి పురుషోత్తముని ప్రార్థించారు. కారణాంతరంగుడైన శ్రీ హరి అమృతోత్పాదన యత్నాన్ని సూచించాడు. పాల సముద్రంలో సర్వ తృణాలు, లతలు, ఓషధులు వేసి మందర పర్వతాన్ని కవ్వంగా చేసుకుని, వాసుకి మహా సర్పాన్ని తరి తాడుగా చేసుకుని మధిస్తే సకల శుభాలు కలుగుతాయని, అమృతం లభిస్తుందని పలికాడు. ఆ మేరకు ఇంద్రుడు దానవులనూ సాగర మధనానికి అంగీకరింప చేసాడు. పాముకు విషం తల భాగంలో ఉంటుంది. అది మృత్యు స్వరూపం. రాక్షసులు తామసులు. తమస్సు పాప భూయిష్టం. దాన్ని అణచివేస్తే తప్ప లోకంలోనైనా, మనస్సులోనైనా ప్రకాశం కలుగదు. అందుకే శ్రీహరి రాక్షసుల్ని మృత్యు రూపమైన వాసుకి ముఖం వద్ద నిలిపాడు. మధనంలో బరువుగా ఉండి కింద ఆధారం లేకపోవటంతో పర్వతం సముద్రంలో మునిగి పోయింది. బ్రహ్మాండాన్ని తలపింపజేసే పరిమాణంతో సుందర కూర్మ రూపంలో శ్రీ మహావిష్ణువు అవతరించాడు. పాల సముద్రంలో మునిగి పోయిన సుందర పర్వతాన్ని తన కర్పకం (వీపు) పై నిలిపాడు. క్షీరసాగర మధనంలో చిట్ట చివర లభించిన అమృత కలశానికై దేవ దానవులు కలహించగా, విష్ణువు మోహిని రూపం దాల్చి, రాక్షసులను సమ్మోహితుల్ని చేసి దేవతలకు అమృతం ప్రసాదించాడు. ఇది కృతయుగం లో సంభవించిన అవతారం. కూర్మ అవతారాన్ని పోతన తన భాగవతంలో ఇలా వర్ణించాడు. "సవరనై లక్ష యోజనముల వెడల్పై కడు గఠోరంబైన కర్పరమున నదనైన బ్రహ్మాండమైన నాహారించు ఘనతరంబగు ముఖ గహ్వరంబు విశ్వంబుపై వేఱు విశ్వంబు పైబడ్డ నాగిన గదలనియట్టి కాళ్ళు వెలిగి లోనికి జనుదెంచు విపుల తుండ మంబుజంబుల బోలెడి యక్షియుగము సుందరంబుగ విష్ణుండు సురలతోడి కూర్మి చెలువొందనొక మహా కూర్మమయ్యె". అలా దేవదేవుని అండతో సముద్ర మథన కార్యం కొనసాగింది. ముందుగా జగములను నాశనము చేయగల హాలా హలము ఉద్భవించినది. దేవతల మొర విని, కరుణించి, పరమ శివుడు హాలా హలాన్ని భక్షించి, తన కంఠంలోనే నిలిపాడు. అందుచేత ఆయనను గరళకంఠుడు అనీ, నీలకంఠుడు అనీ అంటారు. తరువాత సుర (మధువు), ఆపై అప్సరసలు, కౌస్తుభము, ఉచ్చైశ్రవము, కల్పవృక్షము, కామధేనువు, ఐరావతము వచ్చాయి. ఆ తరువాత త్రిజన్మోహినియైన శ్రీలక్ష్మీదేవి ఉద్భవించింది. సకలదేవతలు ఆమెను అర్చించి, కీర్తించి, కానుకలు సమర్పించు కొన్నారు. ఆమె శ్రీమహావిష్ణువును వరించింది. చివరకు ధన్వంతరి అమృత కలశాన్ని చేతబట్టుకొని బయటకు వచ్చాడు. తరువాత విష్ణువే మోహినిగా ఆ అమృతం దేవతలకు దక్కేలా చేశాడు. "క్షితిరతి విపులతరే తవ తిష్ఠతి పృష్ఠే, ధరణి ధరణ కిణ చక్ర గరిష్ఠే కేశవ! ధృత కచ్ఛప రూప! జయ జగదీశ హరే!" అంటూ జయదేవుడు స్తోత్రంలో కూర్మావ తార వర్ణన గావించాడు. ప్రపంచం లోనే ఏకైక కూర్మ దేవాలయంగా చెప్పబడుతున్న పుణ్యక్షేత్రం శ్రీకూర్మం. శ్రీకాకుళం జిల్లాలోని గార మండలంలో శ్రీకాకుళం నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో వంశధారా నది ఒడ్డున ఈ ఆలయం ఉంది. కృతయుగంలో శ్వేతరాజు, ఆయన భార్య వంశధారల తపస్సుకు, భక్తికి మెచ్చుకున్న కూర్మనాధుడు వారి కోరిక ప్రకారం ఈ క్షేత్రంలో పశ్చిమ ముఖంగా వెలిశాడట. ఈ క్షేత్ర ప్రస్తావన కూర్మ, బ్రహ్మాండ, పద్మ పురాణాలలో వుంది. శ్రీరాముడు, బల రాముడు, జమదగ్ని మొదలైన పురాణ పురుషులెందరో ఈ క్షేత్రాన్ని దర్శించి స్వామిని ఆరాధించారని పురాణాలు చెబుతున్నాయి. దేవాలయంలోను లేనివిధంగా ఇక్కడ రెండు ధ్వజస్తంభా లున్నాయి. ఈ స్తంభాలు రెండూ శివ కేశవులకు ప్రతీకలుగా చెప్తారు. ఇది వైష్ణవ క్షేత్రమే. అయినా శివ కేశవులకు చిహ్నాలుగా చెప్పే ఈ ధ్వజస్తంభాలు శివకేశవుల అభేద తత్వాన్ని సూచిస్తున్నాయి. ఈ క్షేత్రం కృతయుగం నాటిది. దేవాలయంలోని మూలవిరాట్టు సాక్షాత్తు సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడి చేత ప్రతిష్టించ బడిందట. కూర్మావతారం మందిరం శిల్పకళాశైలి విశిష్టమైనది. 11వ శతాబ్దం కాలం నాటి శాసనాలు ఇక్కడ లభించాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# జానపద సంగీత సరస్వతి వింజమూరి

### మే 12.. వింజమూరి అనసూయా దేవి జయంతి

వింజమూరి అనసూయా దేవి భారత దేశంలో జానపద గేయాలకు కర్నాటక బాణీ లో స్వర రచన చేసిన తొలి స్వర కర్త, దక్షిణ భారత దేశంలో తొలి మహిళా సంగీత దర్శకురాలు. ఐదుసార్లు జీవితకాల సాధన పురస్కారాలు అందుకున్న మొదటి భారతీయ మహిళ. విశ్వ విద్యాలయాలలో శాస్త్రీయ సంగీతాన్ని పాఠ్యాంశంగా చేర్పించిన ఘనత ఆమెదే. దేవులపల్లి కృష్ణశాస్త్రి విరచిత ప్రముఖ దేశభక్తి గీతం "జయ జయ జయ ప్రియ భారత" పాటకు బాణీ కట్టింది వింజమూరి అనసూయనే. అవసరాల (వింజమూరి) అనసూయా దేవి (12 మే 1920 - 23 మార్చి 2019) ఒక ప్రముఖ జానపద కళాకారిణి, సంగీత దర్శకురాలు, రచయిత్రి. హార్మోనియం వాయిద్య కళాకారిణి. కళా ప్రపూర్ణ బిరుదాంకితురాలు. అనసూయా దేవి సంగీత కళాకారుల, సాహిత్య కారుల కుటుంబంలో జన్మించారు. ఎనిమిదేళ్ళ వయసులోనే ఆమె పాట రికార్డ్ చేయించుకున్న ఘనత ఆమెది. ఆమె ప్రముఖ భావ కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి మేన కోడలు. కర్ణాటక సంగీతం మునుగంటి వెంకట్రావు దగ్గర నేర్చుకున్నారు. ఆమె తండ్రి వింజమూరి వెంకట లక్ష్మీ నరసింహారావు కవి. తల్లి వింజమూరి వెంకటరత్నమ్మ 1914లో అనసూయ అనే తొలి మహిళల పత్రిక ప్రారంభించి, సంపాదకత్వం వహించారు. కవి, రచయిత, రంగస్థల నటులు అయిన తండ్రితో



చిన్నతనంలో పలు కార్యక్రమాలకు తరుచుగా వెలుతుండడం, ఎడ్ల బండిలో ఆమె మేనమామ దేవులపల్లి కృష్ణశాస్త్రి ఊరు పిఠాపురం వెళ్ళిన సందర్భాలలో పల్లె పదాలు, పాటలు వినడం ద్వారా జానపద పాటల ప్రభావానికి లోనైనారు. అలా పొలాల్లో పాటలు, గంగి రెద్దుల వారు, ప్రభల వారి పాటల్ని అనుక రించి పాడడం ప్రారంభించారు. బాణీలు మార్చి నచ్చినట్లు పాడడం సాధన చేశారు. వయసులోనే నాటి యువ కవుల కవిత్వానికి సంగీతం సమ కూర్చడం మొదలుపెట్టారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో మహాత్మ గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ లాంటి వారి సమక్షంలో పాడి, అలాంటి గొప్పవారి ప్రశంసలను అందుకున్నారు. 1937లో ఏలూరులో సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన రాజకీయ సమావేశం జరిగిన సందర్భంలో మేనమామ దేవులపల్లి కృష్ణశాస్త్రి సుభాష్ బోస్ కోసం రాసిన 'ఆకాశము నొసట పొడుచు అరుణారుణ తార' పాటకు సంగీతం సమకూర్చి స్వయంగా పాడగా, బోస్ ఆమెను అభినందించి, ఆటోగ్రాఫ్ ఇచ్చారు. దేవులపల్లి కృష్ణ శాస్త్రి మేనగోడలు అయిన వింజమూరి, ఆయన రాసిన ప్రముఖ దేశభక్తి గీతం "జయజయజయ ప్రియ భారత" పాటకు బాణీ సమకూర్చారు. 1930 మధ్య కాలంలో గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీశ్రీ, నండూరి సుబ్బారావు మొదలైన మహా కవుల గేయాలకు స్వరాలు మొదట స్వయంగా సమకూర్చి పాడి, తర్వాత తన చెల్లెలు సీతతో కలిసి పాడి భావ గీతాలు, లలిత గీతాల ప్రక్రియకు, చెల్లెలు సీత తో కలిసి "సీతా - అనసూయ" లుగా ప్రాచుర్యం కలిగించిన తొలి గాయని. "జయ జయ ప్రియ భారత లాంటి అనేక దేశభక్తి గీతాలు, మొక్కజొన్న తోటలో లాంటి జానపద బాణీల స్వర కర్త ఆమె..మారుమూల పల్లె ప్రజల నోళ్లలో నానుతున్న జానపద గేయాలకు సభా గాన మర్యాద కలిగించి సంగీత జగత్తులో ఉన్నత స్థానాన్ని కలిగించిన తొలి గాయని. గురజాడ అప్పారావు 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మా', అబ్బూరి రామకృష్ణారావు, రాయప్రోలు సుబ్బారావు రచించిన 'శ్రీలు పొంగిన జీవగడ్డ' పాటలకు బాణీలు కట్టింది తానేనని, 'కృష్ణపక్షం' కవిత్వానికి సంగీతం జోడించానని, శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ప్రచురించక మునుపే, 'మరో ప్రపంచం పిలిచింది' కవితకు బాణీ కట్టానని ఇంటర్వ్యూలలో చెపుతుండే వారు.. మృణాల్ సేన్ 'ఒక ఊరి కథ'కి, ఇతర భాషల్లో, కన్నడంలో 'మహాత్మా కబీర్' లాంటి సినిమాలకు సంగీత దర్శకత్వం చేశానని,. 'రోజులు మారాయి'లోని 'ఏరువాక సాగారో', 'మంగమ్మ గారి మనవడు'లోని 'నోమి నోమన్న లాలో' పాటలకు తన బాణీలనే వాడుకున్నారు కానీ తనకు క్రెడిట్ ఇవ్వలేదని బాధను వ్యక్తం చేసే వారు. శాస్త్రీయ సంగీతం తనకు జ్ఞానాన్ని ఇచ్చిందని, లలిత సంగీతం తనను వరించి నా దరికి వచ్చిందని, జానపద సంగీతం తనను వరించి తరించిందని చెప్పేవారు. అనసూయా దేవి 11 గ్రంధాల రచన గావించారు. అనేక దేశాలలో వేలాది కచేరీలు నిర్వహించారు. జానపద సంగీతంపై ఆమె ఏడు పుస్తకాలను రచించారు. 90వ జన్మదినం సందర్భంగా ఎందరో మహానుభావులు పుస్తకం రాసి విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 11 జీవన సాఫల్య పురస్కారాలు, ఆంధ్రా యూనివర్సిటీ వారి "కళా ప్రపూర్ణ" మొదలైన శతాధిక గుర్తింపులు పొందారు. పారిస్‌లోనూ అనసూయాదేవికి 'క్వీన్ ఆఫ్ ఫోక్'అనే బిరుదును ప్రదానం చేశారు. 1977లో ఆమెకు ఆంధ్రా విశ్వ విద్యాలయం కళా ప్రపూర్ణ అనే బిరుదునిచ్చి గౌరవ డాక్టరేట్ ఇచ్చి సన్మానించింది. ఇంకా అమెరికాలో జీవిత సాఫల్య పురస్కారాన్ని కూడా అందుకున్నారు. ప్యారిస్ లోనూ ఈమెకు క్వీన్ ఆఫ్ ఫోక్ అనే బిరుదును ప్రధానం చేశారు. భారత దేశం గర్వించదగ్గ జానపద కళాకారిణి అనసూయదేవి 2019 మార్చి 23న తన 99వ ఏట అమెరికాలోని హ్యూస్టన్‌లో కన్నుమూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఏపీవాసులకు గుడ్‌న్యూస్..

## .రేషన్‌కార్డుల జారీపై కీలక అప్‌డేట్

**అమరావతి, (నినాదం న్యూస్):** 2024 ఎన్నికల్లో భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా దూసుకుపోతోంది. ఇటీవలే రాజధాని అమరావతి నిర్మాణపనులను ప్రారంభించింది కూటమి ప్రభుత్వం పాలనలో తమదైన మార్క్‌ను చూపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే కొన్ని హామీలను అమలు చేస్తోన్న సర్కార్.. మిగతా హామీల అమలు దశిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రేషన్ కార్డుల జారీ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి కీలక అప్‌డేట్ ఇచ్చింది. గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకున్న వారు ఇప్పుడు మళ్లీ అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. గతంలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తోందని.. వానిటి క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే త్వరలోనే కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియను కూడా ప్రభుత్వం ప్రారంభించనుంది. ఈ నెల 15 నుంచి 'మనమిత్ర' అనే వాట్సాప్ సేవ ద్వారా కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను అధికారులు స్వీకరించనున్నారు. ఈ అప్లికేషన్లను పరిశీలించి జూన్‌లో కొత్త రేషన్ కార్డుల మంజూరు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.



## ఓ అమరవీరుడా సెల్యూట్..

- మురళీనాయక్‌కు కన్నీటి వీడ్కోలు..
- భారీగా హాజరైన జనం..



**అమరావతి, (నినాదం న్యూస్):** దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరజవాన్ మురళీనాయక్‌కు యావత్ దేశం సెల్యూట్ చేస్తోంది. అగ్నివీరుడిగా సైన్యంలోకి ఎంటరై, అమరవీరుడిగా అందరికీ స్ఫూర్తిని అందిస్తోన్న యువ కెరటానికి ఈ దేశం సలామ్ చేస్తోంది. పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు ముగిశాయి. అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలు పూర్తి చేశారు. మురళీ అంతిమయాత్రలో భారీగా పాల్గొన్నారు ప్రజలు. మురళీనాయక్ వ్యవసాయ క్షేత్రం వరకు దారి పొడవునా.. పూలు చల్లుతూ నివాళులు అర్పించారు. మురళి పార్థివదేహం దగ్గర కడసారి తల్లిదండ్రులు చేసిన సెల్యూట్ అందరికీ కన్నీళ్లు తెప్పించింది. మురళీ నాయక్ అమర్ రహే అంటూ అంత్యక్రియల ప్రాంగణం హోరెత్తింది. మురళీనాయక్ స్వగ్రామం కళ్లితండాలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, అనిత, సవిత, అనగాని సత్య ప్రసాద్ కళ్లి తండాకు వెళ్లారు. మురళీనాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతిమయాత్రలో మురళీనాయక్ పాడె మోశారు మంత్రి లోకేష్. జాతీయ జెండా చేత పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఐదెకరాల పొలం, 300 గజాల ఇంటిస్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. మురళీనాయక్ తండ్రికి ఉద్యోగం ఇస్తామన్నారు పవన్, లోకేష్..

## 3 రోజులు వర్షాలే వర్షాలు..

- తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు



**అమరావతి, (నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. పగలు ఎండలు ఠారెత్తిస్తున్నాయి.. అంతేకాకుండా ద్రోణి ప్రభావంతో అక్కడక్కడ వర్షాలు సైతం కురుస్తున్నాయి.. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన చేసింది. రాబోవు మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర–దక్షిణ ద్రోణి మరాఠ్వాడ నుండి మన్నార్ గల్ఫ్ వరకు అంతర కర్ణాటక – తమిళనాడు మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతోంది. నైరుతి రుతుపవనాలు తేదీ మే 13,2025 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇవి దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు & కొమోరిన్ ప్రాంతంబీ దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, మొత్తం అండమాన్ & నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంబీ మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల మీదుగా తదుపరి 4–5 రోజుల్లో విస్తరించే అవకాశం ఉంది. నిన్నటి దక్షిణ ఆంధ్రప్రదేశ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనము ఈరోజు బలహీన పడినది. ఆంధ్రప్రదేశ్ – యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, దక్షిణ గాలులు వీస్తున్నాయి.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ – యానాం :-**
ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు – బలమైన ఈదురు గాలులు గంటకు 40–50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 50–60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్**
ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40–50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం, మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40–50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ :**
ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40–50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం, మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40–50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

## తిరుపతిలో ఘనంగా గంగమ్మ జాతర..





- అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

**తిరుపతి, (నినాదం న్యూస్):** తిరుపతిలో గంగ జాతర ఘనంగా కొనసాగుతోంది. రాష్ట్ర పండడగా జరుపుకునే ఈ గంగ జాతర ప్రతి యేటా మే నెలలో వస్తుంది. ఏడు రోజుల పాటు తిరుమల వెంకటేశ్వర స్వామికి సోదరిగా భావించబడే గంగమ్మ దేవిని తాతయ్యగుంటలో ఉన్న గంగమ్మ దేవాలయంలో భక్తులు పూజిస్తారు. ఇక్కడి అమ్మవారికి టీటీడీ ప్రతియేటా సారె సమర్పిస్తోంది. ఈ సారి టీటీడీ తరపున ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె శ్యామల రావు అమ్మవారికి సారెను సమర్పించారు. రాష్ట్ర పండడగా నిర్వహించే గంగ జాతర తిరుపతిలో కొత్త శోభను తెచ్చింది. డప్పుల దరువులతో హోరెత్తిస్తోంది. వారం రోజుల పాటు జరిగే ఈ జాతరకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి గ్రామ దేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో భక్తుల సందడి కొనసాగుతోంది. రాష్ట్ర పండడగా నిర్వహించే గంగ జాతర తిరుపతిలో కొత్త శోభను తెచ్చింది. డప్పుల దరువులతో హోరెత్తిస్తోంది. వారం రోజుల పాటు జరిగే ఈ జాతరకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి గ్రామ దేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో భక్తుల సందడి కొనసాగుతోంది. ప్రతి ఏడాది మే నెలలో జరిగే ఈ జాతర కోసం టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. జాతరకు చాటింపు వేసి పొలిమేర్లను అష్టదిగ్బంధనం చేయడంతో తిరుపతి మొత్తం జాతర సంబరం ప్రతి ఇంటా కనిపిస్తోంది. తిరుమల వెంకటేశ్వర స్వామికి సోదరిగా భావించబడే గంగమ్మ దేవిని తాతయ్య గుంటలో గంగమ్మ దేవాలయంలో పూజిస్తారు. గంగ జాతరలో వేషాలదో ప్రత్యేకత. భక్తులు చిత్ర విచిత్ర వేషాలతో అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడి ఆనవాయితీ. అంతే కాదు బూతులు తిడుతూ అమ్మవారికి మొక్కులు చెల్లించడం మరో స్పెషల్. ఇలా జాతరలో పౌరాణిక చారిత్రక వేషాలతో పాటు సాంఘిక వేషాలు వేసి అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారు భక్తులు. గంగమ్మను శ్రీవారి సోదరిగా భావించే టీటీడీ ప్రతియేటా అమ్మవారికి సారెను సమర్పిస్తుంది. ఈ సారి టీటీడీ తరపున ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె శ్యామల రావు అమ్మవారికి సారెను సమర్పించారు. ఏటా అమ్మవారికి టిటిడి సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. జాతరలో ఈ నెల 13 న అర్ధరాత్రి కీలక ఘట్టంగా గంగమ్మ విశ్వరూప దర్శన మిస్తారు. వేలాది మంది భక్తుల మధ్య అమ్మవారి మట్టి ప్రతిమకు పూజలు నిర్వహించనున్న కైకాల వంశస్థులు పేరంటాల వేషంలో చెంప నరకడం ద్వారా జాతర ముగుస్తుంది.

## వీరజవాన్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా..

- ప్రభుత్వం తరపున రూ.50 లక్షలు, పవన్ రూ.25లక్షల ప్రకటన



**అమరావతి, (నినాదం న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్ర స్థాయి చేరాయి. ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ ప్రతీకార దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో భారత్‌కు చెందిన ఆర్మీ జావాన్‌లు దేశ రక్షణలో వీరమరణం పొందారు. వారిలో ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్ కూడా ఉన్నారు. దేశ రక్షణలో వీరమరణం పొందిన మురళీనాయక్ మృతి పట్ల తెలుగు రాష్ట్రాల సీఎంలతో పాటు ప్రజలు సైతం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురళీనాయక్ అంతక్రియల్లో పాల్గొని నివాళులర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశ రక్షణలో వీరమరణం పొందిన సైనికుడు మురళీనాయక్ భౌతికకాయానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులర్పించారు. జవాన్ స్వస్థలమైన కళ్లితండాకు వెళ్లి మురళీనాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. దీనితో పాటు మురళీనాయక్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బాధిత కుటుంబానికి ఐదెకరాల భూమితో పాటు 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మురళీ నాయక్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున కాకుండా మురళీనాయక్ కుటుంబానికి తాను కూడా వ్యక్తిగత ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీనాయక్ కుటుంబానికి తన తరపున రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వీరజవాన్ కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్న చేసేందుకు సిద్ధంగా ఉన్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మరో వైపు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కూడా ఆర్థిక సాయం ప్రకటించారు. తన నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. 2022లో అగ్నివీర్ జవానుగా సైన్యంలో చేరిన మురళీనాయక్ ఇప్పటివరకు రెండున్నరేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నారు. మొన్నటి వరకు నాసిక్‌లో విధులు నిర్వహించిన మురళీనాయక్.. ఆర్మీ అధికారుల పిలుపుతో ఆపరేషన్ సింధూర్ తర్వాత జమ్ముకశ్మీర్‌లో విధులకు వెళ్లారు. భారత్–పాకిస్తాన్ మధ్య రాజౌరిలో జరిగిన కాల్పుల్లో మురళీనాయక్ వీరమరణం పొందారు.

## భారత్‌తో యుద్ధం చేసే సత్తా పాక్‌కు లేదు..

- మంత్రి ఆనం రామనారాయణ



**అమరావతి, (నినాదం న్యూస్):** వారం రోజుల నుంచి భారత్–పాక్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి ఘటనలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన భారత్.. పాకిస్తాన్ ఉగ్రమూకల స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు నిర్వహించింది. ఈ క్రమంలో పాక్ సైనికులు చేస్తున్న డ్రోన్స్, మిసైల్ దాడులను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంది. భారత్–పాక్ యుద్ధం పై ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పాక్ తో జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వీరా జవాన్ మురళి నాయక్ కుటుంబానికి మంత్రి సానుభూతి తెలిపారు. ఇవాళ(ఆదివారం) నెల్లూరు జిల్లాలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ క్రమంలో అక్కడి మీడియాతో మంత్రి ఆనం మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం చేసే సత్తా పాకిస్తాన్‌కు లేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అండగా చేసుకుని దాడులకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ క్రమంలో పాకిస్తాన్‌కు భారత్ సైన్యం దీటైన జవాబిచ్చిందన్నారు. తీవ్రవాదంతో రెచ్చిపోయి.. సింధూరం తుడిచేస్తే 'ఆపరేషన్ సిందూర్'ను మహిళా శక్తి ముందుండి నడిపించిందన్నారు. భారతీయులంతా ఏకమై పాక్ ఉగ్రమూకలను, వారి విధానాలను తిప్పి కొడతారన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఏపీ అమరావతి జేఏసీ నేత




**అమరావతి, (నినాదం న్యూస్):** ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై అమరావతి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాడి ఏడాది కావస్తున్న PRC కమిటీని ప్రకటించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. పీఆర్సీ ప్రక్రియ ఎంత ఆలస్యం అయితే ఉద్యోగులకు అంత నష్టపోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది(2024) జనవరి, జూన్,ఈ ఏడాది(2025) జనవరికి సంబంధించిన మూడు డీఏలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటికీ ఒక్క డీఏ కూడా ప్రకటించకపోవడం పై ఆయన విమర్శలు గుప్పించారు. అలాగే, రెవెన్యూ ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని జేఏసీ అమరావతి నేత బొప్పరాజు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ విధుల నిర్వహణ కు సరిపడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని ఆయన అన్నారు.

## తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలు ప్రారంభం



**తిరుపతి, (నినాదం న్యూస్):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 13 వరకు కొనసాగే ఉత్సవాతలకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి అంకురార్పణతో వసంతోత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు ఒక్కొక్కరు రూ.150 చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం , రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని వివరించారు. మే 12న ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుందని వెల్లడించారు.

## ఈనెల 12 నుంచి ఏపీ హైకోర్టుకు వేసవి సెలవులు



**అమరావతి, (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రేపటి నుంచి నెల రోజుల పాటు వేసవి సెలవులు ప్రకటించారు. ఈనెల 12 నుంచి జూన్ 13వ తేదీ వరకు సెలవులుంటాయని ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ వైవీఎస్‌బీజీ, పార్థసారథి ఉత్తర్వులిచ్చారు. జూన్ 16న పూర్తిస్థాయిలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయని వివరించారు. అత్యవసర కేసుల విచారణకు గాను వకేషన్ కోర్టులను ఏర్పాటు చేశారు. మొదటి దశలో మే 15, 22, 29 తేదీల్లో, రెండో దశలో జూన్ 5,12 తేదీల్లో విచారణలు జరుగనున్నాయని వివరించారు. మే 15, 22న జస్టిస్ కె సురేష్‌రెడ్డి, జస్టిస్ వై లక్ష్మణరావు, మే 29న జస్టిస్ ఎన్ హరినాథ్, జస్టిస్ వై లక్ష్మణరావు, డివిజన్ బెంచ్‌లో, జస్టిస్ చల్లా గుణరంజన్ సింగిల్ బెంచ్‌లో విచారణలు చేస్తారని తెలిపారు. జూన్ 5,12 వ తేదీల్లో జస్టిస్ ఎం కిరణ్మయి, జస్టిస్ టీసీడీ శేఖర్ డివిజన్ బెంచ్‌లో, జస్టిస్ కుంచం మహేశ్వర రావు సింగిల్ బెంచ్‌లో కేసులను నిర్వహిస్తారని తెలిపారు. డివిజన్ బెంచ్ కేసుల విచారణ పూర్తయ్యాక సింగిల్ బెంచ్ విధులనూ న్యాయమూర్తులు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## మురళీ నాయక్ కుటుంబానికి బాలకృష్ణ ఆర్థికసాయం



**శ్రీసత్యసాయి, (నినాదం న్యూస్):** జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పోరాడుతూ వీరమరణం పొందాడు ఏపీ జవాన్ మురళీ నాయక్. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన అతను జమ్మూకశ్మీర్‌లోని ఎల్‌ఓసీ వద్ద పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం (మే11) మురళీ నాయక్ స్వగ్రామంలో ఈ వీర జవాన్ అంత్యక్రియలు జరగనున్నాయి. జవాన్ వీర మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ప్రభుత్వం తరపున మంత్రి సవిత చేతుల మీదుగా రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. తాజాగా మురళీ నాయక్ కుటుంబానికి నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉండేందుకు తన వంతుగా ఒక నెల జీతాన్ని ఇస్తున్నట్లు నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. మే 12వ తేదీ బాలకృష్ణ మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండాకు బాలయ్య వెళ్లనున్నారు. జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఈ ఆర్థిక సాయాన్ని వారికి అందజేయనున్నారు.

**మురళీ నాయక్ అంత్యక్రియల్లో పవన్ కల్యాణ్..**
బాలకృష్ణతో పాటు ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు జవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల జీతం రూ.2.17 లక్షలను నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు మురళీ నాయక్ పార్థివ దేహాన్ని శనివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి కల్లితండాకు తీసుకువస్తున్న సమయంలో జై జవాన్ జై జవాన్ అంటూ రోడ్డు పొడవునా జనం నివాళులు అర్పించారు. ఆదివారం మురళీ నాయక్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. కాగా ఏపీ డిప్యూటీ సీఎం మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే ఆయన కల్లితండాకు చేరుకుని జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు.

## పొరపాటున వేరే రైలెక్కిన మహిళ..

- ఇంతలోనే ఘోరం..



**పార్వతీపురం, (నినాదం న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం తోటవలస గ్రామానికి చెందిన సంతోషి భర్త గత మూడు నెలల క్రితం అకస్మాత్తుగా చనిపోయాడు. భర్త మృతితో మనస్తాపం చెందిన సంతోషి గత కొద్ది రోజులుగా అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలోనే మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజిహెచ్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుని అక్కడ నుంచే చికిత్స పొందుతుంది. అందులో భాగంగా సంతోషి ఎప్పటిలాగే తన గ్రామం నుండి బయలుదేరి విశాఖ చేరుకుంది. అక్కడ చికిత్స పొందిన తరువాత తిరిగి ఇంటికి వచ్చేందుకు రైల్వేస్టేషన్ కి చేరుకుంది. అక్కడ టిక్కెట్ తీసుకుని విశాఖ నుండి పార్వతీపురం వెళ్ళేందుకు ట్రైన్ ఎక్కింది. అయితే ఆమె రాయగడ ఎక్స్ ప్రెస్ ఎక్కి తన గ్రామానికి సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ లో దిగాలి. అయితే సంతోషికి అవగాహన లేకపోవడంతో రాయగడ ఎక్స్ ప్రెస్ ఎక్కబోయి ప్రక్కనే ఉన్న వేరొక ట్రైన్ ఎక్కి కూర్చుంది. కొంతసేపటి తర్వాత విజయనగరం రావాల్సిన ట్రైన్ తునిలో ఆగింది. దీంతో తాను పొరపాటున వేరే ట్రైన్ ఎక్కానని గమనించి వెంటనే తునిలో ట్రైన్ దిగింది. వెంటనే సంతోషి తన తల్లికి ఫోన్ చేసి అమ్మా పొరపాటున బొబ్బిలి రావలసిన రాయగడ ఎక్స్ ప్రెస్ ఎక్కబోయి వేరే ట్రైన్ ఎక్కాను, ప్రస్తుతానికి తుని స్టేషన్ లో దిగాను. తిరిగి రాత్రికి ఏ సమయం అయినా ఇంటికి వస్తాను, తాను ఇంటికి వచ్చేవరకు కొడుకు జాగ్రత్త అని చెప్పింది. సరే అమ్మ జాగ్రత్తగా ఇంటికి రమ్మని చెప్పి ఫోన్ పెట్టేసింది సంతోషి తల్లి. అలా తల్లితో మాట్లాడిన కొద్ది క్షణాల్లోనే సంతోషి ట్రైన్ ట్రాక్ దాటుతుండగా ట్రాక్ పై వస్తున్న మరొక రైలు ఆమెను ఢీకొట్టింది. ఈ ఘటనలో సంతోషి అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే సంతోషి పరిస్థితి గమనించిన రైల్వే సిబ్బంది సంతోషి తల్లికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. సంతోషి మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. భర్త చనిపోయిన మూడు నెలలకి సంతోషి కూడా ట్రైన్ యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోవడంతో వారి తొమ్మిదేళ్ల ఏళ్ల కుమారుడు ఒంటరి వాడయ్యాడు. తన కుమార్తె మరణవార్త విని సంతోషి తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన ఈ ఘటన అందరినీ కలిచివేస్తుంది.

## ఎప్ సెట్‌లో ర్యాంకులు సాధించిన కాకతీయ విద్యార్థులు




నిజామాబాద్ ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్) : తెలంగాణ ఎప్ సెట్ 2025 ఫలితాలలో నిజామాబాద్ కాకతీయ విద్యార్ధులు తొలి ప్రయత్నంలో అత్యుత్తమంగా రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని కాకతీయ విద్యాసంస్థల చైర్ పర్సన్ విజయలక్ష్మి తెలిపారు. ఇటీవల ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే ( లాంగ్ టర్మ్ కోచింగ్ ) లేకుండా డైరెక్ట్ ఎప్ సెట్ కు హజరై మంచి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఆదివారం వెలువడిన ఫలితాలలో కాకతీయకు చెందిన విద్యార్ధులు అనాస్ ఆలీ 1766 వ ర్యాంక్, ఎం. సంకేత్ 2398, జి, వేదాక్షర్ 2881 , భవ్య శ్రీ 3310, యం. లోకేష్ 3671, ఎ వైష్ణవి 4172, జి రిషీక్ 5932, వి. నికేతన్ 6293 ర్యాంకులు సాధించగా వారిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు, ప్రిన్సిపాల్స్ సందిప్, రణదిష్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్యాం, కాకతీయ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఎప్ సెట్ 2025 ఫలితాలలో వెక్టార్‌కు ర్యాంకుల పంట




నిజామాబాద్ ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్) : తెలంగాణ ఎప్ సెట్ 2025 ఫలితాలలో నిజామాబాద్ వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. వెక్టార్ కు చెందిన శ్రీ వర్ధిత్ అగ్రికల్చర్ లో 1316 ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో మామిడి నిశాంత్ రెడ్డి 1737 వ ర్యాంకుతో జిల్లాలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఆదివారం ఎప్ సెట్ ఫలితాల వెల్లడైన తర్వాత ర్యాంకు లు సాధించిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వెక్టార్ చైర్మన్ మధు సుధన్ జోషి మాట్లాడుతూ ఆర్యాన్ చంద్రవదన్ రెడ్డి 2532 వ ర్యాంకు, వినాయక్ జోషి 2660, అర్యల్ వెన్నెల 3,554, భాషెట్టి సంజన 6,218 , ఉట్నూర్ స్నిగ్ద 7291, గౌర్ల ప్రణవ్ రాజ్ 7860, అల్లెరి సాహితి 8700, కర్క హర్షిత్ రెడ్డి 9610, ఒషిక 9862 వ ర్యాంకు సాధించారని తెలియజేశారు. 36 మంది విద్యార్థులకు 20 వేల లోపు ర్యాంకులు సాధించారని అత్యధిక శాతం ఉత్తమ ర్యాంకులు అటు జేఈఈ ఎంసెట్ లో అద్భుతమైన ప్రతిభ కనబరచి ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఇందూరుకు ఘన కీర్తిని తెచ్చిపెట్టారు అన్నారు. నిరంతరం విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ప్రతి విద్యార్థిపైన ప్రత్యేక ప్రణాళిక అంకిత భావం గల ఉపాధ్యాయులు ఆదరణ గల తల్లిదండ్రులు అంతకుమించి నిరంతరం నిర్విరామంగా శ్రమిస్తున్న విద్యార్థుల వెక్టార్ విజయానికి కారకులని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సంఘం సంతోష్, కందోళ్ల గజానంద్ కొండలేటి కార్తీక్ విద్యార్థులను అభినందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




ఖమ్మం, మే 11( నినాదం న్యూస్): స్థానిక ఖమ్మం ఎన్ఎస్సి గవర్నమెంట్ స్కూల్ నందు ఆదివారం నాడు 2003 2004 బ్యాచ్ ఎన్ఎస్సి స్కూల్ నందు చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత ఉత్సాహంగా అందరూ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మూర్తి, శ్రీనివాసరావు మాట్లాడుతూ మా విద్యార్థినీ విద్యార్థులు అందరూ అత్యున్నత స్థానంలో ఉన్నారని అలా ఉండటం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. తదనంతరము ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులు శాలువాతో సన్మానించి ఘనంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో పి సతీష్ పి వెంకటేశ్వర్లు కే ఉపేందర్ పాల్గొన్న పూర్వ విద్యార్థులు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు.

## నాయకుల తీరుపై ప్రజల ఆగ్రహం

మంగపేట, మే 11 (నినాదం న్యూస్) : భారత్ పాకిస్తాన్ నడుమ ప్రస్తుతం ఉన్న యుద్ధవాతావరణం నేపధ్యంలో భారత సైనికులకు మద్దతుగా, భరోసాగా ఆదివారం మండలంలో నిర్వహించిన భారీ ర్యాలీలో మండలంలో నాయకులు అని చెప్పుకునే పెద్ద మనుషులు పాల్గొనక పోవడాన్ని మండల ప్రజలు తప్పు పడుతున్నారు. కుల మత, రాజకీయ పార్టీలకు అతీతంగా కేవలం జాతీయవాదం , దేశ భక్తి ఉద్దేశ్యంతో పదుల, జవాన్లకు అండగా మేమున్నాం అని చాటి చెప్పడం కోసం నిర్వహించిన ఈ ర్యాలీలో మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, నామినేటెడ్ పదవులు అనుభవిస్తున్నవారు, గతంలో నామినేటెడ్ పదవులు అనుభవించిన వారు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జిల్లా, డివిజన్, మండల నాయకులు పలువురు ర్యాలీలో పాల్గొనక పోవడం చూస్తుంటే వారికి దేశం మీద ఎంత ప్రేమ ఉందో, వారికి దేశ భక్తి ఎంత ఉందో అని మండల ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. వాళ్లకి పదవులు, స్వలాభాపేక్ష తప్ప దేశంపై ఏమాత్రం గౌరవం లేనట్టు కనపడుతుందని, అలాంటి వాళ్లను దేశ ద్రోహులగా భావించాలని కొంత మంది ఘాటుగానే విమర్శిస్తున్నారు.

## పవిత్ర హజ్ యాత్ర పూర్వజన్మ సుకృతం

• హజ్ యాత్రికుల స్వగృహాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



వనపర్తి ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్): వనపర్తి పట్టణంలోని 11 వ వార్డుకు చెందిన మక్బూల్, అతని భార్య హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం వెళ్లి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు సయ్యద్ అబ్రార్ హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువా, పూలమాలలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. హజ్ యాత్ర క్షేమంగా సాగాలని, హజ్ యాత్రను దిగ్విజయంగా ముగించుకొని తిరిగి రావాలని ఆయన కోరారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, ఇమ్రాన్ బిన్ అలీ, జోహెబ్, ఆరిఫ్ పాషా, అలిమ్, నసీమ్ ఖాన్, వాహెద్, ఖలీల్, ఖాదర్ పాషా, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు, సునీల్ వాల్మీకి, ముద్దాసిర్, ఆజ్ మల్, సయ్యద్ ఆరిఫ్, అజీజ్ ఖాన్, సుగురు వెంకటేష్, నందిమల్ల సుబ్బు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

• ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం అందజేత



ఖమ్మం, మే 11(నినాదం న్యూస్): ఖమ్మంలో తెలంగాణ జనసమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చినటువంటి తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కలిసి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు . తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2000 మంది మీటర్ రీడింగ్ కార్మికులు పనిచేస్తున్నారని , ప్రభుత్వ సంస్థ అయిన విద్యుత్ సంస్థల్లో దాదాపు 23 సంవత్సరాల నుండి మీటర్ రీడింగ్ తీసే పనిని చేస్తూ సంస్థకు ఆదాయాన్ని సమకూరుస్తూ , అత్యంత ముఖ్యమైన విధులు నిర్వహించడం జరుగుతుందని , సంవత్సరాలుగా సదరు సంస్థలు మా సేవలను వినియోగించుకుంటున్నాయి కానీ మాకు తగిన న్యాయం చేయడం లేదని , తెలంగాణ రాష్ట్రం వస్తే మా జీవితాలు బాగుపడతాయని , తెలంగాణా రాష్ట్రం కోసం అన్ని సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని రకాల ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని , గత ముఖ్యమంత్రి కి ఎన్నిసార్లు విన్నవించినా మా సమస్యలను ఏ మాత్రం ఖాతరు చేయలేదని , తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తూ బంగారు తెలంగాణాను సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని , కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉండి ఎంఎల్సీగా ఉన్న తమరు మా యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని భావిస్తున్నామని అన్నారు . పీసురేటు విధానం రద్దు చేయాలి , నెలవారీ పని దినాలు కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలి , ఈపీఎఫ్ , ఈఎస్ఐ లతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి మా 2000 కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిజిఎన్ పి డి సి ఎల్ అధ్యక్షులు వెలిచేటి రాజా , రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య , నాగేశ్వరావు , అనిల్ , మల్లేశ్వరరావు, వంశీ , నాగార్జున , బాలు , నరేష్ , నవీన్ , మధు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

• క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయి
• బహుమతులు ప్రధానం చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష



అశ్వాపల్లి మే 11 నినాదం న్యూస్ : క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మే దే సందర్భంగా సిపిఐ యూత్ ఆధ్వర్యంలో మల్లుపూరి శేఖర్ స్మారకార్థంగా నిర్వహించిన రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానం లో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన అశ్వాపల్లి ఆరెఫ్ ఎ లెవెన్ టీంకు 20000 ప్లస్ షీల్డ్, ద్వితీయ బహుమతి గెలుపొందిన సంపత్ నగర్ టీంకు 15000 ప్లస్ షీల్డ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్లు క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిపిఐ పార్టీ పుట్టి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ, యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో 38 జట్లు పాల్గొని స్నేహపూర్వకంగా ఆటలు ఆడారని వారందరికి మరియు మొదటి బహుమతి పొందిన అశ్వాపల్లి టీంకు, ద్వితీయ బహుమతి పొందిన సంపత్ నగర్ టీంకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఈ టోర్నీకి సహకరించిన వ్యాపారస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని వారన్నారు. ఆటలలో గెలుపు ఓటములు సహజమని స్నేహపూర్వకంగా ఆటలు ఆడుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాహిద్,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, నరెడ్ల రాంబాబు, వజ్జ వగడయ్య,మాజీ జెడ్పిటిసి గొగ్గెల లక్ష్మి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు కుంట సహదేవ్,మండల నాయకులు దీకొండ మల్లేష్, యూనిస్, లాజర్,కనసబోయిన నరేష్, మద్దెల వెంకటేశ్వర్లు, రమేష్,క్రికెట్ మేనేజ్మెంట్ సభ్యులు ఆరిఫ్,కుంట నవీన్, సమీర్, సాయి, కందిమల్ల కుమారస్వామి, సత్య మోజు వినోద్, నిట్ల ప్రవీణ్, చింత చింటూ, దొంగరి మహేష్, వల్లాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం, మే (నినాదం న్యూస్):కామేపల్లి శివారు పెద్ద లక్ష్మ తండా వాస్తవ్యులు జరపల బద్రు పద్మ ల కుమార్తె పావని. పండితాపురం గ్రామానికి చెందిన అరవ గోవిందు నాగమణిల పుత్రిక భవ్య శ్రీ. పండితాపురం గ్రామానికి చెందిన చల్లా వీరన్న కుమార్తె నవ్య. ఖమ్మం పట్టణ వాస్తవ్యులు కోడి లింగయ్య సుభద్ర ల కుమారుడు సందీప్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగ్గారం గ్రామస్థులు భూక్యా ఉప్పలయ్య ఉమాల కుమార్తె అనూష ల వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, సాంప్రదాయాలు కనుగుణంగా పెద్దల ఎదుట ఒక్కటైన మీరు అన్యోన్య దాంపత్యంతో వంద కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రాందాస్, సుమన్, బొమ్మగాని పిచ్చయ్య, పల్లె ఉపేందర్ రావ్, చింతల వెంకటేశ్వర్లు, అరవ లాల్ కృష్ణ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## అటవీ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ రైడింగ్





ఖమ్మం,మే 11( నినాదం న్యూస్): ఖమ్మం జిల్లా అటవీ అధికారుల ఆధ్వర్యంలో "వీల్స్ ఫర్ వింగ్స్" పేరుతో సైకిల్ రైడింగ్ నిర్వహించబడింది. ఈ రైడింగ్ ఉదయం 7:00 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్ నుండి ప్రారంభమై, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు (మొత్తం 10 కిలోమీటర్లు) సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ , IPS, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ , IFS పాల్గొన్నారు. అలాగే FDO మంజుల , ఖమ్మం FRO నాగేశ్వరరావు , ఖమ్మం రేంజ్, డివిజన్ సిబ్బంది, డాక్టర్లు, ఎన్జీవోలు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, పర్యావరణ కార్యకర్తలు తదితరులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ రైడింగ్ లో A Bowl of Water - Save Wings అనే నినాదంతో పక్షులకు నీటిని అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నిర్వహించబడింది.అలాగే సేవ్ ఫారెస్ట్ – సేవ్ నేషన్, సేవ్ వాటర్ – సేవ్ ప్లానెట్ వంటి పర్యావరణ సంబంధిత సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయబడింది.సైకిల్ రైడర్స్ స్వయంగా మట్టి గిన్నెలు కొనుగోలు చేసి, వాటిని పక్షులకు నీరు అందించేందుకు అటవీశాఖ సిబ్బందికి అందజేశారు. పాల్గొన్న ప్రతి సైకిల్ రైడర్‌కు ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్లు) అందజేయబడ్డాయి.అంతేకాకుండా, ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల కోసం వన విజ్ఞాన సమ్మర్ క్యాంప్ మే 6 నుండి 11 వరకు నిర్వహించబడింది. ఈ క్యాంపులో ట్రెక్కింగ్, మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహన, స్కెచింగ్, యోగా వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. క్యాంప్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు కూడా అందజేయబడ్డాయి.

## తెలంగాణ రాష్ట్ర మహాసభలను.. విజయవంతం చేయండి



మల్హర్, మే 11 (నినాదం న్యూస్): తెలంగాణ భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ.ఎంసీపీఐ, తెలంగాణ రాష్ట్ర మహాసభలు విజయ వంతం చేయండి.అక్కల బాపుయాదవ్ ,యూవైఎఫ్ఐ , రాష్ట్ర అధ్యక్షులు. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఇప్పల పల్లి గ్రామం లో ఎంసీపీఐ, తెలంగాణ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు.అక్కల బాపు యాదవ్, యూవైఎఫ్ఐ, భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ. ఎంసీపీఐ,తెలంగాణ రాష్ట్ర మహాసభలు, విజయవంతం చేయండి.అక్కల బాపు యాదవ్.యూవైఎఫ్ఐ ,రాష్ట్ర అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా మాలహర్ మండలం ఇప్పల పల్లి గ్రామం లో ఎంసీపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు.అక్కల బాపు యాదవ్ యువైఎఫ్ఐ ,రాష్ట్ర అధ్యక్షులు%c% ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేశం లో ఒక వైపు నిరుద్యోగం పెరుగుతుంది.ప్రభుత్వ రంగ సంస్థల మూతలు పడుతున్నాయి.ఇంకొక వైపు మతం పేరిట ఉగ్రవాద అరాచకాలు చేస్తున్నారు.అందులో భాగంగానే పహల్గాం లో 26 మంది పర్యాటకులను ఉగ్ర మూకలు చంపడము తో ఇప్పుడు పాకిస్తాన్ కు మన దేశం తో యుద్ధం కొనసాగుతుంది. ఉగ్ర వాదం ను పెంచే ఏ మత తత్వ వాద శైలి ఎంసిపిఐ,యువైఎఫ్ఐ, గట్టిగా వ్యతిరేకి స్తాయి,అట్లాగే మత తత్వ ఉన్మాదంను రూపుమాపడానికి అందరు కృషి చేయాలన్నారు. ఇంకా కార్మిక హక్కుల కోసం మే 20 సార్వత్రిక సమ్మె ను విజయ వంతం చేయాలి. వరంగల్ లో మే 26,27,28వ2025 రోజుల్లో జరిగే భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ ఎంసిపిఐ, తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,వడ్ల రామయ్య,గొట్టం ఎల్లయ్య, గుంటి బాపు,దయ్యం పోచయ్య, జంగ సత్య నారాయణ, తోట రాజయ్య,పంతే సయ్యద్,అంగో శిల నాయక్, గుంటి నాగరాజు,టేకు ఎల్లయ్య, గుంటి లక్ష్మయ్య, చేద నారాయణ,గొట్టం లక్ష్మి నారాయణ, కాలేని రాజమణి పాల్గొన్నారు.

## గ్రామ దేవతల పండుగలు ప్రజలను.. దైవచింతన వైపు మళ్లిస్తాయి





• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్): పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో కురవ ఆవుల వారి కులదైవం బీరప్ప పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పండుగ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పండుగలు సోదరభావంతో నిర్వహించుకోవడం ద్వారా ప్రజలలో భక్తిభావంతో పాటు ఐకమత్యం పెంపొందుతాయని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రదక్షిణలు చేసి భక్తిశ్రద్ధలతో బీరప్ప స్వామికి సమర్పించారు. అనంతరం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురవ సంఘం అధ్యక్షుడు బీరప్ప, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య, నాయకులు నందిమల్ల అశోక్, కొన్నూరు శ్రీనివాస్ రెడ్డి, జానకి రాములు, చిట్యాల రాము, చిన్నా రెడ్డి, చెన్నయ్య, పునగంటి సురేష్, మల్లయ్య, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్‌లో నారాయణ విద్యార్థి రియాకు 319 ర్యాంక్



నిజామాబాద్ ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్) : ఎప్ సెట్ – 2025 ఫలితాలలో నారాయణ జూనియర్ కళాశాల నిజామాబాద్ విద్యార్థిని ఇంజనీరింగ్ విభాగంలో పంచమహల్లర్ రియా 319 ర్యాంకు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం అని నిజామాబాద్ జిల్లాకి గర్వకారణం అని నారాయణ కళాశాల నిజామాబాద్ ఏజీఎం కుంట లక్ష్మారెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రవి గౌడ్ తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఎప్ సెట్ లో ఇంజనీరింగ్ ,అగ్రికల్చర్ విభాగంలో వేముల పల్లి హర్షిత్ 1314, తుమ్మల నిహాల్ 2553, అంబటి శర్వాని 3029 , మాధవి నాగశ్రావ్య 4273 , అవంగ వైష్ణవ 5082 , గొల్ల సాహిత్య 5429, కత్తి నిఖిల్ కుమార్ 8432, ఆకుల సుహాస్ 8537 రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. పదివేల లోపు 10ర్యాంకులు , 20వేల లోపు 26 ర్యాంకులతో ఉత్తమ ప్రదర్శన కనబరచారని తెలిపారు. 2025 జేఈఈ మెయిన్స్ ఫలితాలలోను 99.83 లంటి జిల్లాలో అత్యధిక పర్సంటైల్ సాధించి వరుసగా రెండవ సంవత్సరం నారాయణ కాలేజ్ విద్యార్థులు విజయ పదంలో నిలిచారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మరియు బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు అలాగే సీనియర్ ఇంటర్ లో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి జిల్లా ఖ్యాతిని ఎలుగెత్తి చాటారు అన్నారు. జెఈఈ,ఎంసెట్,ఐఐటీ,నీట్ లాంటి ఏ పోటీపరీక్షలైనా నారాయణ కళాశాల నిజామాబాద్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఎం శేఖర్, నారాయణ విద్యాసంస్థల జీఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు , కోర్ డీన్ వీరాంజనేయ ప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

• ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



దమ్మపేట, మే 11(నినాదం న్యూస్): మండలంలో లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ క్యాంపు కార్యాలయంలో ఆదివారం 28 మంది లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేకమంది పేద ప్రజలకు అండగా ఉంటూ వారికోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తోందని, ఆకాశంలో సగం కాదు..ఆమే ఆకాశం, సంక్షేమంలో సగం కాదు.. ఆమే సంక్షేమంలో అగ్రభాగమని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన యావత్ భారత దేశానికే ఆదర్శమని అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుండి ఆరుపదులు దాటిన అవ్వల వరకు రేవంత్ సర్కార్ కంటికి రెప్పలా కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డిప్యూటీ తహసీల్దార్ టి.వాణి, ఆత్మ చైర్మన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్య ప్రసాద్, యర్రగొర్ల రాధాకృష్ణ, ముళ్లపూడి వెంకటేశ్వరరావు, యువజన మండల అధ్యక్షుడు కాకా రమేష్, తిరుమలేష్ జేమ్స్, మాజీ సర్పంచ్ కొర్సా సాగర్, చిన్నంశెట్టి యుగంధర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

- రోడ్డు ప్రమాదంపై అనుమానం వ్యక్తం చేస్తున్న మృతుని తల్లిదండ్రులు



**డోర్నకల్/మరిపెడ, మే 11(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాద్ సూర్యపేట 365 జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో మరిపెడ మండలం బాహెూజీ గూడెం గ్రామపంచాయతీలోని భోజ్యా తండా, వాగు ఒడ్డు తండా,వెక్కురం తండా యువకులు రాత్రి సమయంలో నాలుగు రోజుల క్రితం మరిపెడ బంగ్లాకు వెళు ్తండగా రెండు బైకులు ఢీకొని గుగులోత్ కార్తీక్ (22),భూక్యా సంతోష్ (19) అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదంలో గాయపడిన అజ్మీరా సుదీర్ (18) చికిత్స పొందుతూ మరోసటి రోజు మృతి చెందారు.. మృతుల కుటుంబాలకు ఆదివారం రోజున డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.తల్లితండ్రులను పోషించే స్థితిలో వచ్చిన కొడుకులు చనిపోవడం విచారకరమన్నారు.జరిగిన ప్రమాదంపై మృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.అదే రోజు రాత్రి ఇటుక బట్టీలకు రేగాడి మట్టి తోలుతున్న వాహనాలు తగిలి ఉంటాయని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని మృతుని తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,బాహెూజీ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగిజర్ల జగదీష్,గుగులోత్ రాజు,సుధాకర్,లక్ష్మి నారాయణ,వీర భద్రం,బానురుషి, శ్రీను, డాక్టర్ వేంకన్నా, గండి వీరభద్రం,తొట్టి గౌతమ్,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామికి అభిషేకం

- నేడు స్వామివారి కళ్యాణం



**మంగపేట, మే 11 (నినాదం న్యూస్):** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల (మల్లూరు) లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలోని పంచముఖ ఆంజనేయస్వామి వారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజైన ఆదివారం బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు, భద్రాచలం సీతారామ చంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, యేదునూతల ఈశ్వర చందు శర్మ తదితరుల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన, సంక్షిప్త రామాయణహవనం, 10 గంటలకు పంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, సాయంత్రం ఎదుర్కోలు, గరుడ వాహనసేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం స్వామి వారి కళ్యాణం జరగనున్న నేపధ్యంలో శనివారం స్వామివారిని వెండి ఆభరణాలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, ఆలయ సిబ్బంది న్యాతాని సీతారాములు,శివరాజు శేషు,గోనె లక్ష్మీనారాయణ, గణేష్, నవీన్, నాగార్జున్, అజయ్, పుల్లయ్య, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

**నేడు స్వామివారి కళ్యాణం..**

శ్రీ హేమాచల (మల్లూరు) లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు ( సోమవారం ) మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో శ్రీ లక్ష్మీ నృసింహస్వామికి ఆదిలక్ష్మి చెంచు లక్ష్మి అమ్మవార్లతో తిరుకళ్యాణ మహెూత్సవ కార్యక్రమం అశేష భక్త జన సందోహం నడుమ అర్చకులు వేదం మంత్రాలతో నిర్వహించనున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ పార్టీకీ అడ్డాలు

- మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు



**నర్సంపేట, మే 11(నినాదం):** వరి ధాన్యం కేంద్రాలు కాంగ్రెస్ పార్టీకి అడ్డాలుగా మారాయని ఖానాపురం మాజీ ఎంపీపీ వేముల పల్లి ప్రకాష్ రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖానాపూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోల పట్టి రైతుల పొట్టలు కొడుతున్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అర్హత గల సొసైటీ ద్వారా ఎఫ్ పి ఓ, పరపతి సంఘాలకు ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించడం జరిగేవన్నారు. కానీ నేడు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘం పేరు పెట్టి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సిఫారసు లెటర్ తో జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి, కొనుగోలు సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. అందుకు నిదర్శనం నిన్న జరిగిన ఐదుగురు బాలు తండా రైతుల వరి ధాన్యం ను ,సెంటర్ ఇన్చార్జీలు నాలుగు కిలోలు అదనంగా తూకం వేసేటట్టుగా బలవంతం పెట్టి సంఘం లెటర్ హెడ్ పై 44 కిలోలకు బలవంతంగా రైతుల ద్వారా సంతకాలు పెట్టించుకున్నారన్నారు. ఈ విషయంపై తండాలోని స్థానిక రైతులు న్యాయం జరగక మమ్మల్ని సంప్రదించడం కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసాలకు నిదర్శనమన్నారు.ఈ విషయం ఎంక్వైరికై మిల్లులలో ఈరోజు అధికారులు రావడం జరిగిందన్నారు.సహకార సంఘాలు, ఎఫ్ పి ఓ ల లొ ఉన్నటువంటి కార్యవర్గాన్ని బెదిరించి సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ అనుకూల వర్గాన్ని కార్యవర్గంగా పెట్టుకొని,కొనుగోలు సెంటర్ సాంక్షన్ చేసుకొని రైతులను తరుగు పేరా దోపిడీ చేస్తున్నారన్నారు. వ్యాపారం చేసే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, మండల పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, యూత్ నాయకుడికి కొనుగోలు సెంటర్, గ్రామ పార్టీ అధ్యక్షులకు కొనుగోలు సెంటర్ మంజూరు చేసి రైతుల కడుపు కొట్టి కార్యకర్తలకు జేబు నింపుతున్నారన్నారు. అర్హత గల సహకార సంఘాలకు, మ్యాక్స్ కి, ఎఫ్ పి ఓ సాంక్షన్ చేయకుండా అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టి దోచుకోమని గ్రామాలపై వదిలేయడం ఎమ్మెల్యే కు రైతుల గోస తగులుతుందన్నారన్నారు. రైతుల పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలును వేగవంతం చేసేటట్టు స్థానిక అధికారులు రైతులకు సహకరించాలన్నారు. కొనుగోలు సెంటర్ల పై జిల్లా యంత్రాంగం స్పందించి అర్హత లేని సంఘాలను వెంటనే రద్దు చేస్తూ, అర్హత గల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎస్కే మౌలానా, పరుచూరి నరేంద్ర, రెడ్డి నాగార్జున రెడ్డి, ఆబోతు అశోక్, బుస అశోక్, బంధారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చెరువు భూమిపై అక్రమార్కుల కన్ను...

- దంతేలవాగు పూడ్చివేత...?
- వందల ఎకరాలలో విస్తరించి ఉన్న చెరువు...
- కబ్జా కోరలో చిక్కుకొని కనుమరుగవుతుందేమోనని గ్రామస్తుల ఆందోళన...

**కోదాడ(మునగాల),మే 11 (నినాదం న్యూస్):** పచ్చని పంట పొలాలకు సాగు నీరు అందించే చెరువులు నేడు కబ్జాకు గురవుతున్నాయి. దీంతో చెరువు పరిధిలోని పంట భూములు పచ్చని పైరులతో కళకళలాడే పరిస్థితులు, క్రమంగా కనమరుగయ్యే దుస్థితి నెలకొంటుంది. రియల్ ఎస్టేట్ ప్రభావంతో భూముల ధరలు రోజు రోజుకు పెరగుతుండడంతో సులభంగా సంపాదించడానికి అలవాటు పడిన కొంతమంది దళారులు ప్రభుత్వ భూములను కూడా యధేచ్చగా కబ్జా చేస్తున్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వాగును కొందరు ఆక్రమించి, జెసిబి సాయం తో మట్టితో పూడ్చి వేసిన ఘటన తాడువాయి గ్రామ రెవెన్యూ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. దంతెల వాగు గణపవరం చెరువుకి వరద వాగుగా ప్రసిద్ధి, సుమారు 100 ఎకరాల్లో ఈ వాగు విస్తరించి ఉంది. కాలక్రమేణ కబ్జాలతో వాగు కనుమరుగవుతోంది. వర్షాకాలం వర్షాలకు వచ్చే వరద ఈ వాగు గుండా వెళ్లి గణపవరం చెరువు నిండుతోందని రైతులు చెబుతున్నారు. అలాంటి చెరువు కొందరు ఆక్రమించి మట్టి పోసి చదును చేస్తున్నారు. గ్రామంలో రోజురోజుకు వాగులు, వంకలు కనుమరుగవుతున్నాయని రైతులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా కబ్జాకు గురైన వాగులను సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## టీఎస్ఎఫ్‌సెట్ ఫలితాలలో రేస్ ప్రభంజనం!

- రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన బాణాల వసంత వెంకటరెడ్డి



**కోదాడ(మునగాల), మే 11 (నినాదం న్యూస్):** టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.ఇంజనీరింగ్ కోర్సుల ,ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో ఎంట్రన్స్ నిర్వహించారు.ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302, పోసాని వంశీ1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871,కుసుమ వీక్షిత 4921, జనగం ఓజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్7731,బి.శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతీయ, మరియు రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## భారత జవాన్లకు భరోసాగా..





- 40 కిలో మీటర్ల మేర భారీ మోటార్ సైకిల్ ర్యాలీ
- మార్మోగిన జై జవాన్ నినాదం

**మంగపేట, మే 11( నినాదం న్యూస్) :** భారత్ పాకిస్తాన్ నడుమ ప్రస్తుతం ఉన్న యుద్దవాతావరణం నేపధ్యంలో భారత సైనికులకు మద్దతుగా, భరోసాగా ములుగు జిల్లా మంగపేట మండలంలో ఆదివారం ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని జిల్లా సరిహద్దు గ్రామమైన అకినేపల్లి మల్లారం నుండి కమలాపురం వరకు సుమారు నలభై కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిళ్లకు జాతీయ జెండాలను కట్టుకుని జై జవాన్, భారత్ మాతాకీ జై, ఖబడ్దార్ పాకిస్తాన్ అంటూ ఇచ్చిన నినాదాలతో ఏటూరు నాగారం బూర్గం పహాడ్ రహదారి మారుమ్రోగిపోయింది. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. రాజుపేట, కమలాపురంలలో మానవ హారం నిర్వహించారు. సుమారు వేయి మంది ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలి రఘు, వత్సవాయి శ్రీధర్ వర్మ, తాటి కృష్ణ, ఆక రవి, గోనె మధుసూధన్ రావు , వల్లూరిపల్లి ప్రసాద్ ( ఆదర్శ ప్రసాద్ ), గొప్ప సమ్మారావు, డబ్బుల ముత్యాలరావు, మునిగాల రాకేశ్, తాటి నాగరాజు, పోలెబోయిన ఆదినారాయణ, రాసమల్ల సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీణ్, తుమ్మల ముఖర్జీ, తుమ్మల బెనర్జీ, వల్లెపల్లి శివప్రసాద్, కొమురం ధనలక్ష్మి, గారపాటి విరిత, చిట్టిమల్ల సమ్మయ్య, గుడివాడ శ్రీహరి, కర్రి నాగేంద్రబాబు, దూలిపాల విజయ్, జాగర్లమూడి నాగేశ్వర రావు, పెందుర్తి శ్రీనివాస్, రావుల జానకిరావు, పూజరి శ్రీను, అల్లె జనార్ధన్, నర్ర శ్రీధర్, కడియాల సుదర్శన్, టీవీ హిదాయతుల్లా, చాద మల్లయ్య , సయ్యద్ హుస్సేన్, చల్లా రాంకీ తదితరులు పాల్గొన్నారు.

**ర్యాలీకి జర్నలిస్టుల మద్దతు..**

ఆదివారం మండలంలో నిర్వహించిన ర్యాలీకి మండలంలోని జర్నలిస్టులు మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ధర్మపురి శ్రీనివాస్, ఎర్రం స్వామి, ఎం.డి. ఇషాక్, అకినేపెల్లి వెంకటేశ్వర్లు, వడ్లకొండ శ్రీనివాస్, మటం రమేష్,ఇప్పలపెల్లి రమేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్, నల్లూరి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**మంగపేట, మే 11 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రమైన మంగపేటలోని గంపోనిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి కళావతి, తాటి నరసయ్య మనవరాళ్ల నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు టీవీ. హిదాయతుల్ల, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నరసింహ స్వామి జయంతి





- ప్రవీణయ్య ఆధ్వర్యంలో సుదర్శన, నారసింహ హెూమం నిర్వహణ
- ప్రత్యేకపూజలు నిర్వహించిన రాచాల

**వనపర్తి ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్):** తెలంగాణ ఇలవేల్పు నరసింహ స్వామి జయంతి వేడుకలు కొత్తకోటలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్వామి జయంతి సందర్భంగా ప్రముఖ వాస్తు, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు ప్రవీణయ్య ఆధ్వర్యంలో కొత్తకోట వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వెనకాల పెద్దగుట్ట దగ్గర నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఆవరణలో పూజారి రాజేష్ బృందం సుదర్శన హెూమం, నారసింహ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నరసింహ రాజు రాచాలను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివానంద స్వామి, శ్రీనివాస్, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు




**నూతనకల్ మే 11 నినాదం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాల సమ్మర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్ళసింగారం నందు నిర్వహించబడుతుందని ప్రధానోపాధ్యాయుడు సోమయ్య గౌడ్ ఆదివారం రోజు తెలియజేశారు. ఇందులో మ్యూజిక్ డాన్స్, డ్రాయింగ్, క్రాఫ్ట్, గేమ్స్, ఉదయం 8 నుండి 11 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వేసవి సెలవు అయినప్పటికీ విద్యార్థుల్లో పఠనా సక్తి, చదువుపై దృష్టి మలచడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు అభినందనీయమన్నారు. ఈనాటి కార్యక్రమంలో బిక్షం,అజిజ్, వెంకన్న, సమత, శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం



**నర్సంపేట, మే 11(నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాపరెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం బీజేపీలో దామరుప్పుల శేఖర్ ఆధ్వర్యంలో చేరారు. వీరికి రాణా ప్రతాపరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి, మేజారిటీ స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డపై కాషాయం జెండా ఎగుర వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో వినోద్, మురళి, రాజేష్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**డోర్నకల్/మరిపెడ మే 11(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని యలమంచిలి తండ గ్రామపంచాయతీ, ఇటుకల గడ్డ తండాలో కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్యా నందిని నవీన్ నాయక్ నూతన దంపతుల రిసెప్షన్ వేడుకలకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట మరిపెడ మండల అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,అల్వాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి వేణు,భూక్య హుస్సేన్ నాయక్,గుగులోత్ దేవా నాయక్,భూక్య బాలు,భూక్య నాగులు,భూక్య బాలాజీ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మే 11(నినాదం):** నర్సంపేట పట్టణం లోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్ లో మహేశ్వరం గ్రామానికి చెందిన లింగాల పద్మ - కుమారస్వామి ల కూతురు అఖిల -శ్రీ శైలం ల వివాహం ఆదివారం జరిగింది.అలాగే లక్నెపల్లి గ్రామానికి చెందిన రాయపురం సంజీవ కూతురు నాగమని -నవీన్ ల వివాహనికి, నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బానోతు వసంత -బిచ్యా నాయక్ ల కుమారుడు రవికుమార్ -మౌనిక రెసెప్షన్ కు, నెక్కొండ పట్టణం లోని మహేశ్వర గార్డెన్ లో ప్రత్యూష -ప్రవీణ్ గౌడ్ ల వివాహ వేడుక జరిగింది. ఈ వేడుకలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నర్సంపేట, నెక్కొండ మార్కెట్ కమిటీ ల చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, రావుల హరీష్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, తోకల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి మధుకర్, పంబి వంశీ, కత్తి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 11 (నినాదం న్యూస్) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రజా సంక్షేమం కోసం, ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బస్తీ సమావేశ వేదికను ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్



**నాచారం, మే11 (నినాదం న్యూస్):** మల్లాపూర్ డివిజన్ ఎస్సీ కాలనీలోని బస్తీ వాసుల కోరిక మేరకు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ బస్తీ సమావేశ వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు యేడల మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వేదికను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తమ సమస్యలకై అనునిత్యం తమ వెంట ఉంటున్న నెమలి అనిల్ కుమార్ కి బస్తీ వాసులు, మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, అసోసియేషన్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువకుల్లో.. మానసిక దృఢత్వం : పృథ్వీరాజ్



**జిన్నారం/ పటాన్ చెరు మే 10 (నినాదం న్యూస్) :** నందన్ ప్రైడ్ కాలనీ వాసులు, రోజువారీ సాఫ్ట్‌వేర్ జీవిత ఒత్తిడిలో మానసికంగా కృంగిపోయే పరిస్థితిని ఎదుర్కొంటూ, విశ్రాంతి కోసం ప్రతి శని, ఆదివారాల్లో ఉత్సాహంగా క్రికెట్ ఆడుతుంటారు. అయితే తగిన స్థలాభావం వల్ల ఆటల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పృథ్వీరాజ్ కి తెలియజేసిన యువకులకు, వారు ఊహించిన దానికన్నా విశేషమైన సహాయం అందింది. స్వంత ఖర్చులతో క్రికెట్ గ్రౌండ్ ను అభివృద్ధి చేయడం ద్వారా, పృథ్వీరాజ్ కేవలం క్రీడలకు ప్రోత్సాహం మాత్రమే కాకుండా, సమాజంపై తన బాధ్యతను కూడా చాటారు. ఈ మైదానం ప్రస్తుతం స్థానిక యువతకి కొన్ని నిబంధనల మేరకు క్రీడా వేదికగా మారింది. క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, సమూహ చింతన, నాయకత్వం, క్రమశిక్షణ వంటి విలువలను అలవరచే మార్గం. ఇలాంటి పరిస్థితుల్లో పృథ్వీరాజ్ తీసుకున్న ముందడుగు, నిజంగా ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తోంది. ఇలాంటి మంచి మనసు కలిగిన వ్యక్తులే సమాజాన్ని ముందుకు నడిపించగలరు. పృథ్వీరాజ్ కి ప్రజలు హృదయపూర్వక అభినందనలు.

## సృష్టికి మూలం అమ్మ

- అమ్మ రుణం కోటి జన్మలెత్తిన తీర్చలేనిది..
- మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజని సాయిచంద్



**మహేశ్వరం, మే 11 (నినాదం న్యూస్) :** ప్రపంచంలో అమ్మలేని ఊరు గ్రామం దేశం లేదని సృష్టికి మూలమే తల్లి అని మాజీ ఐపీఎస్ అధికారి బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజని సాయిచంద్ అన్నారు. ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ అధ్యక్షతన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వాల పట్టణం లోని స్థానిక అంగన్వాడీ సెట్ సెంటర్లో మండలంలోని గర్భిణీ మహిళలకు న్యూట్రిషియన్, మెడికల్ కిట్లను తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డీసీసీబి డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి వారు పంపిణీ చేశారు. అనంతరం వారిని సమావేశంలో వారు మాట్లాడుతూ.. అమృతం మాటల్లో వర్ణించలేనిది.. అక్షరాల్లో రాయలేనిది"అమ్మ ప్రేమ అమ్మ"ఈ సృష్టిలో తీయ్యని పదం.. వెలకట్టలేని అమ్మ ప్రేమ.. అపూర్వమైన బంధం అమ్మ ఈ జన్మలో మనం చూసే అస్వాదించే ప్రతి సమయం ప్రతి క్షణం మన మాతృమూర్తి అమ్మ చూపే అనురాగం మరిచిపోరు చూపలేవని వారన్నారు. అమ్మ చూపే ఆప్యాయతలో ఇంకెవ్వరు సాటిరారు. నా జీవన ప్రయాణంలో అనునిత్యం నన్ను దీవిస్తూ, నన్ను ప్రేమించే నా అమ్మ అని వర్ణించారు. ప్రస్తుత తరుణంలో యువత చెడు అలవాట్లకు బానిసై అమ్మతనాన్ని మరచి కొంతవుంతలు తొక్కుతున్నారని అలాంటి వారిని ఆ దైవమే రక్షించాలని అన్నారు. భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని మాతృమూర్తి గొప్పతనాన్ని ఆనాడే సమాజానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 240 గర్భిణి మహిళలకు మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సతీమణి మంజుల, కుమారుడు కోడలు అనిల్ భావన, మాజీ ప్రతినిధులు మాజీ జెడ్పిటిసిలు జగుపుల దశరథ్ నాయక్, విజితా రెడ్డి, చంద్రమౌళి, లచ్చి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయం

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని సామాజిక దృక్పథంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కొనియాడారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో గల గిరిజన సంక్షేమ సంఘం భవనంలో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కంటిశుక్లం ఉన్న వారికి ఉచిత శస్త్ర చికిత్స చేస్తారని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి వెంటనే సంస్థవారి బస్సులలో తీసుకెళ్తారు. మీరు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు జిరాక్స్, మీ ఫోన్ నంబర్, మీరు వాడుతున్న మందులను తీసుకు రాగలరని తెలియచేసారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం వలన ప్రజలకు సాంత్వన చేకూరుతుందని, నడిగడ్డ తండా చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో మధ్యతరగతి, పేద ప్రజలు నివసిస్తున్నారని ఈ ఉచిత కంటి మెగా మెడికల్ క్యాంప్ ఇక్కడి ప్రాంత ప్రజలకు దోహదపడుతుందని తెలియచేసారు. అదే విధంగా ఇక్కడ ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్, గైనకలజీ, ఆర్థో, ఈసీజీ, ఈఎన్టీ వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వ హించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సృష్టికి మూలం అమ్మ.. మాతృమూర్తి ప్రత్యక్ష దైవం

- శ్రీ ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా మాతృమూర్తి దినోత్సవ వేడుకలు
- సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామవరం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో మాతృమూర్తి దినోత్సవ వేడుకలను టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మా అని మాతృమూర్తి ప్రతి వ్యక్తికి ప్రత్యక్ష దైవంగా తల్లి యొక్క గొప్పతనాన్ని ఉన్నతంగా అభివర్ణించారు. కన్న తల్లి త్యాగానికి ప్రతీక అని, ఈ స్వభావాన్ని అలవర్చుకున్న ఎంతోమంది వీర జవానులు దేశాన్ని ప్రేమించి పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని ఈ త్యాగానికి మూల కారణం మాతృమూర్తి అని గుర్తు చేశారు. స్త్రీ లేనట్లయితే సృష్టే లేదని , సృష్టికి జీవం పోసిన రెండక్షరాల ప్రేమ అమ్మ అని, పసిబిడ్డల ప్రాణాన్ని వెలిగించబూని, యముడి గుమ్మానికి ఎదురుగా నిలబడి ఎలా పోరాడి గెలిచిందో అదే స్పూర్తి తో ఈ దేశమాత రుణం తీర్చుకోవడానికి యుద్ధానికి వెళ్లి అసువులు బాసిన వీర జవాన్లను దేశానికి అందించినటువంటి తల్లుల త్యాగనిరతిని కొనియాడారు. మాతృమూర్తులను నిరంతరం గౌరవించి పూజించాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అల్వాల్, మే 11 (నినాదం న్యూస్) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బొల్లారం డివిజన్ హనుమాన్ టేకిడి వద్ద మాతృ దినోత్సవ సందర్భంగా శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాతృ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి , చీరలు పంపిణీ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి లేనిది మనం లేవు అని తన తల్లి కోరిక మేరకు ఉచితంగా అరుంధతి హాస్పిటల్ ను నడుపుతున్నానని అందరికీ ఉచితంగా వైద్య సేవ చేస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రజిని , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య, టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, పవన్ మల్లికార్జున్, కాలనీవాసులు బి.ఎస్ శ్రీనివాస్ రావు, స్వరూప రాణి, మధుసూదన్ బాలరాజు, సురేష్ ,శివ శంకర్, దేవేందర్, అరుణ్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా ఎడిటర్ ఇంటిపై అక్రమ సోదాలు అప్రజాస్వామికం

- జవహర్ నగర్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు మండల సురేందర్



**జవహర్ నగర్ మే 11: (నినాదం న్యూస్):** ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఆంధ్రప్రదేశ్ పోలీసులుఅక్రమంగా సోదాలు చేయడం అప్రజస్వామికమని పత్రిక స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రభుత్వాలేబాధ్యతవహించేదిపోయి కక్షసాధింపు చర్యలకు పునుకోవడం దుర్మార్గమని జవహర్నగర్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు మండల సురేందర్ మండిపడ్డారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమ సోదాలకు నిరసనగా ఆదివారం జవహర్ నగర్ కార్పొరేషన్ అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ రైతులకు మద్దతుధర ఇసుక, మైనింగ్. లిక్కర్ స్కాంలపై ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు ఎలాంటి నోటీసులు అందజేయకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం విడ్డూరమని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టులపై ప్రభుత్వం దాడులు చేయిస్తుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్టు అర్థం అవుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులు ఆపకుంటే భవిష్యత్తులో ప్రభుత్వంపై ప్రజలు ప్రజా సంఘాలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నర్సయ్యయాదవ్ శ్రీనివాస్, నాగరాజ్, శ్రీధర్, పందిరి శ్రీనివాసులు, కొలిపాక లక్ష్మణ్, మురళీధర్. సత్యనారాయణ, అంజిరెడ్డి భూపాల్ లక్ష్మణ్యదవ్. శ్రీనివాసరెడ్డి, వెంకటకృష్ణ కిరణ్. యాదగిరి ప్రజా సంఘాల నాయకులు శివబాబు పరశురామ్ శ్రీను వెంకటచారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చింతల కనకా రెడ్డి 6వర్ధంతి



**అల్వాల్, మే 11 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే చింతల కనకా రెడ్డి 6 వ వర్ధంతి సందర్భంగా ఆయన నివాసంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులు ప్రమీల. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, దంపతులు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి ఎందరికో ఆపదలో ఆదుకున్న మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, చంద్రశేఖర్, శరన్ గిరి, ప్రేమ్ కుమార్, శోభన్ బాబు ,సాజిద్, సతీష్, లోకేష్ ,తదితరులు పాల్గొన్నారు

## తాగుడుకు బానిసై పెయింటర్ మృతి



**జవహర్ నగర్, మే11 (నినాదం న్యూస్):** తాగుడుకు బానిసై పెయింటర్ మృతి చెందాడు.ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ సైదయ్య తెలిపిన కథనం ప్రకారంజవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో చింతల పరశురాం భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. పెయింటర్ గాపనిచేస్తూ పరుశురాం కుటుంబాన్ని పోషించేవాడు. గత కొంత కాలంగాపరశురాం అధికంగా మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడపడుతుండేవాడు. ఇటీవల భార్య పిల్లలతో కలిసి వరంగల్లోని తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళింది. ఈ నెల 10న అంబేద్కర్ నగర్ లోని ఒక వైన్ షాపులో పరుశురాం అధికంగా మద్యంతాగి కిందపడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం అందించగా వచ్చి చూడగా అప్పటికే మృతిచెందికనిపించాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హోప్ ఆఫ్ హంగర్ ఆధ్వర్యంలో తోపుడు బండి, వీల్ చైర్ అందజేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకకురాలు ఆలేఖ్య ఆధ్వర్యంలో కందుకూరి రేఖకు తోపుడు బండి, వికలాంగుడు బాల్ రెడ్డి కి వీల్ ఛైర్ అందజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో సమాజ సేవ చేసే అదృష్టం కొంతమందికే దక్కుతుందన్నారు. హెూప్ ఆఫ్ హంగర్ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య నియోజకవర్గంలో విద్యార్థులకు, వృద్ధులకు, వికలాంగులకు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం చేస్తూ పేదలకు చేయూతగా నిలుస్తుందని సామాజిక సేవను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తూ పేదప్రజలకు అండగా నిలువాలని వ్యవస్థాపకురాలు ఆలేఖ్య, అలేఖ్య భర్త రవికుమార్,తండ్రి వెంకటేశ్వర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే శ్రీగణేష్

- బొల్లారం రిసాల బజార్ బీటీ రోడ్డు శంకుస్థాపన
- కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి,మే11,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో బొల్లారం ఎనమిదవ వార్డు రిసాల బజార్ వాటర్ ట్యాంక్ నుంచి కమ్యూనిటి హాల్ వరకు 35 లక్షల రూపాయలతో బి టి రోడ్డు కు నిర్మాణ పనులు చేపట్టారు. ఆదివారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మద మల్లికార్జున్ పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతో అవసరమని, నియోజకవర్గంలో గత 10 ఏళ్లుగా అంతర్గత రహదారులు అభివృద్ధి పరచడంలో నిర్లక్ష్యం వహించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నానని, ప్రభుత్వం నుంచి కూడా అధికంగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో రహదారులు, భూగర్భ డ్రైనేజీ ,తాగునీటి కల్పనకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నానని, ఎంపీ కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కంటోన్మెంట్ నియోజకవర్గానికి కేటాయించేలా చూసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ నరసింహన్ కన్నన్, వేణు గోపాల్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, ఖదీర్వన్, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య సేవలు

- అధునాతన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఉమా గౌరీ



**మేడ్చల్ మల్కాజిగిరి, మే11,(నినాదం న్యూస్):** మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అధునాతన డెంటల్ కేర్ యూనిట్‌లో అత్యాధునిక దంత చికిత్స సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా 39 సంవత్సరాల వయస్సు గల నర్మద అనే మహిళా రోడ్డు ప్రమాదంలో గాయపడి మాక్సిల్లా ఎముక విరిగిన (దవడ పైభాగం) (పిరమిడల్ - లెఫోర్ట్ 2 (ఫ్రాక్చర్) సమస్యతో చికిత్స కోసం వచ్చారు. డెంటల్ సర్జన్ డాక్టర్ పి. వినోద్ నేతృత్వంలో లోకల్ అనస్థీషియా (మత్తు ఇంజెక్షన్ ) ఇచ్చి ఆమెకు బోన్ ప్లాటింగ్‌తో ఫ్రాక్చర్ రిడక్షన్ విజయవంతంగా నిర్వహించారు. మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి. వినోద్ ఆధ్వర్యంలో ఉచిత దంత సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ సేవలు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్ మల్కాజిగిరి, మే11 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ తారక రామారావు నగర్ లోని సీసీ రోడ్ నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యూసుఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండా నిరంజన్, పిట్ల శ్రీనివాస్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఆగమయ్య, అర్వరాజు, ఆశమ్మ, పిట్ల నాగరాజు, యూత్ కాంగ్రెస్ 137 డివిజన్ ప్రెసిడెంట్ వంశీ నేత చైనా రాణి, ప్రతాప్, నరసింహ గౌడ్, మూ బషీర్, హనుమంతు, వెంకటేష్ గౌడ్, సతీష్, సిహెచ్ యాదగిరి, నయీమ్, చంద్రకాంత్, రమణమూర్తి, సిహెచ్ యాదగిరి, ఎండి అంకుష్, మధు, మహమ్మద్ అక్బర్, లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్నం ప్రకాష్ జన్మదిన వేడుకలు



కరీంనగర్, మే 11(నినాదం న్యూస్): ఆదివారం రోజున బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ 50వ జన్మదిన వేడుకలు స్థానిక మార్కుఫీడ్ గ్రౌండ్ లోని హనుమాన్ ఆలయంలో పూజలు చేసి అనంతరం 120 మంది హనుమాన్ స్వాములకు అన్న ప్రసన్నం ఘనంగా నిర్వహించారు., కుటుంబ సభ్యులు, స్వాముల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం ఎన్నం ప్రకాష్ కుటుంబాన్ని స్వాములు ఆరోగ్యంతో, అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్ళు చల్లగా ఉండి ఉన్నత పదవులను అధిరోహించాలని దీవించడం జరిగింది.

## మంత్రి దామోదర రాజనర్సింహాకు స్వాగతం పలికిన సూడా చైర్మన్



కరీంనగర్, మే 11(నినాదం న్యూస్): జగిత్యాల నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంత్రి తో పాటు కలిసి వచ్చిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.తదితరులకు స్వాగతం పలికిన సూడా చైర్మన్

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏఎంసి చైర్ పర్సన్




జమ్మికుంట, మే 11 (నినాదం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన భోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా మృతుల కుటుంబాలను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆదివారం రోజున పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.భోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించచారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ భోగ రాములు కోడెపాక దుర్గ ప్రసన్న అతి చిన్న వయసులోనే కరెంట్ షాక్ కు గురై మృతి చెందడం చాలా బాధాకరమని వారి మృతి ఆ కుటుంబాలకు తీరని లోటని భోగ రాములు కోడెపాక దుర్గాప్రసన్న ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, మండల నాయకులు మ్యాకమల్ల అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు చేన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్యతేజారెడ్డి, ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని తాళ్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### -ఐఏఎస్ అధికారికి బాల్య మిత్రుల ఘన సన్మానం



జమ్మికుంట, మే 11 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని కాకతీయ పాఠశాల 1998 ,99 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అప్పటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులు చేసిన విద్యా బోధన క్లాస్ రూమ్ లో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ఆ మధుర స్మృతులను పంచుకుంటూ ఒకరికొకరు తమ కష్టసుఖాలను తెలుసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నారు. అందులో భాగంగా ఆ బ్యాచ్ కు చెందిన దొడ్డే ఆంజనేయులు ప్రస్తుతం చత్తీస్గడ్ దుమ్కా జిల్లా కలెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న అతనిని చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించి సత్కరించారు. మరో పూర్వ విద్యార్థి ఆర్మీ సోల్జర్ గా విధులు నిర్వహిస్తున్న నరేందర్ గౌడ్ ను ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 89, 90 బ్యాచ్ విద్యార్థులతోపాటు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ జడ్జి మానస కు ఘన సన్మానం



జమ్మికుంట, మే 11,(నినాదం న్యూస్) : హుజురాబాద్ పట్టణానికి చెంది న బత్తుల మానస ఇటీవల సివి ల్ జడ్జిగా ఎన్నికైన సందర్భంగా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమెను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ మాట్లాడుతూ, నేత కార్మికుల కుటుంబంలో జన్మించి కష్టపడి చదువు సివిల్ జడ్జిగా ఎన్నికైన బత్తుల మానస ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ సూచన మేరకు ఆదివారం ఆమెను శాలువాతో సత్కరించి సన్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరి సత్యనారాయణ బాలు మనోజ్ సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెఆర్ ఆటోమోటివ్స్‌ను ప్రారంభించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, మే 11(నినాదం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో గల మెయిన్ రోడ్ విట్స్ కాలేజ్ ఎదురుగా గల బుల్ కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఏజెఆర్ ఆటోమోటివ్స్ షో రూమ్ ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌత్ జోన్ హెడ్ వి. సోమసుందరం, బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్ హెడ్ ఏపీ, టీజీ ఎన్. సురేష్ బాబు, షోరూం హోజరైజ్ డీలర్ అంబటి జోజి రెడ్డి తో కలసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడు తూ, ఈరోజు బుల్ కంపెనీ ఏజెఆర్ ఆటోమోటివ్స్ ఆర్థరైజ్ డీలర్ షోరూం సంబంధించినటువంటి ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి మా జగ్గారెడ్డి కి సౌత్ ఇండియా మేనేజర్ కి అందరికీ పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ , బుల్ కంపెనీకి సంబంధించి ఒక స్టాండర్డ్ పోర్ట్, స్టాండర్డ్ క్వాలిటీ, మంచి పెర్ఫార్మెన్స్ తోటి ఈ మిషనరీ తప్పకుండా ఎటువంటి రిపేర్లు లేకుండా మంచి సామర్థ్యం తోటి పనిచేస్తున్నటువంటి ఈ కంపెనీ సర్వీస్ విషయంలో కానీ మిగతా ఏ విషయంలో ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్ల తోటి షోరూం ప్రారంభం చేసుకోవడం జరిగింది అని తెలియజేస్తూ,ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.అలాగే మున్సిపల్ కార్పొరేషన్ కావచ్చు ప్రభుత్వ పరంగా ఎక్కడ అవసరం ఉన్న చిన్న గల్లీలో కూడా పోయినటువంటి సామర్థ్యం ఉన్న బుల్లి రూపొందించడం జరిగింది అని తెలిపారు.ఇంకా తప్పకుండా వీరి సేవలను అన్ని శాఖల్లో తీసుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు .అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దలతోటి దీని యొక్క సామర్థ్యం, మైలేజ్ విషయంలో చర్చించి తప్పకుండా తన వంతు కృషి చేస్తానని తెలియజేస్తూ. అదేవిధంగా ప్రైవేట్ లో ఎక్కడైతే లోడ్ వర్క్స్ గాని ఇసుక వర్క్స్ గాని మట్టి వర్క్స్ కావచ్చు ఎక్కడ అవసరం పడ్డ ఈ కంపెనీని తప్పకుండా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జ్యోజి రెడ్డి కి ఈ సేల్స్ బాగా జరగాలని వీటికి మంచి గుర్తింపు రావాలని కోరుకున్నారు. అనంతరం జోజిరెడ్డి మాట్లాడుతూ బుల్ కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ నీతో వాడితో పోలిస్తే గంటకు లీడర్ డీజిల్ అద చేయడం జరుగుతుంది. అలాగే ఇతర వెహికల్స్ కన్నా మెరుగైన పర్ఫామెన్స్ మెరుగైన క్వాలిటీ తో కూడినది ఈ బుల్ కంస్ట్రక్షన్ ఎక్విప్మెంట్ . సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపినట్టు ఈ వెహికిల్ సేవలు ఎక్కడైతే అవసరం ఉంటాయో వారు తప్పకుండా వెహికల్ డెమో బుక్ చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే సర్వీస్ విషయంలో కూడా 100% క్వాలిటీతో అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు కంపెనీ ప్రముఖులకు శాలువా, మెమంటోస్ సత్కరించి అందరికీ కంపెనీ అందిస్తున్న సేవలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రముఖ కాంట్రాక్టర్ జగ్గారెడ్డి, ఫాదర్ సంతోష్, కంపెనీ ప్రతినిధులు, కంపెనీ సిబ్బంది, కుటుంబ సభ్యులు, కస్టమర్ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హుజురాబాద్‌లో అర్ధరాత్రి గ్రానైట్ లారీ బీభత్సం



జమ్మికుంట, మే 11 (నినాదం న్యూస్) : హుజూరాబాద్ బస్టాండ్ సమీపం లో పెను ప్రమాదం తప్పింది.బస్టాండ్ నుండి బయటికి వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయి బస్సును, కరెంట్ స్తంభాన్ని ఢీ కొని ఓ షాప్ లోకి దూసుకెళ్లింది గ్రానైట్ లోడు తో ఉన్న లారీ.బస్సు వెనుక భాగం పాక్షికం గా దెబ్బతినగా కరెంట్ స్తంభం విరిగి షాప్ ముందు భాగం ధ్వంసమైంది.కరెంట్ స్తంభం విరగడం తో పట్టణం లో విద్యుత్ కు అంతరాయం జరిగింది.ప్రమాద సమయం లో బస్సులో 25 మంది ప్రయాణికులు ఉండడం తో భయభ్రాంతులకు గురయ్యారు.ఎటువంటి ప్రాణ నష్టం జరగక పోవడం తో అంత ఊపిరి పీల్చుకున్నారు. హుజూరాబాద్ పట్టణం లో అర్ధ రాత్రి రెండు గంటల సమయం లో సిరిసిల్ల డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్ నుండి సిరిసిల్ల పోయే క్రమం లో హుజురాబాద్ బస్టాండ్ కు చేరుకొని బస్టాండ్ నుండి బయటికి వస్తున్న సమయం లో కరీంనగర్ నుండి వస్తున్న లారీ బస్సును తప్పించబోయి బస్సు వెనుక భాగాన్ని ఢీకొని కరెంట్ స్తంభాన్ని ఓ షాపును ఢీకొంది.బస్సు వెనుక భాగం పాక్షికం గా ధ్వంసం అయింది.ప్రమాద సమయంలో బస్సులో 25 మంది ప్రయాణికులు ఉన్నారు.దీంతో భయభ్రాంతులకు గురయ్యారు ప్రయాణికులు. కరెంట్ స్తంభం విరగడం తో పట్టణం లో విద్యుత్కు అంతరాయం జరిగింది.ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పాకిస్థాన్‌ను మట్టు పెట్టకపోతే ఇండియాకు వికాసం లేదు

### -ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



జమ్మికుంట, మే 11 (నినాదం న్యూస్):ఇండియా పై అడుగడుగునా ఉగ్రవాదులను ఉసి గొలుపుతున్న పాకిస్థాన్ ను మట్టు పెట్టకపోతే వికసిత్ భారత్ లక్ష్యం గా దూసుకెళ్ళే ఇండియాకు వికాసం ఉండదని ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అభిప్రాయ పడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు సార్లు పాకిస్థాన్ ను మట్టు పెట్టే అవకాశం మనకు వచ్చినా అగ్ర రాజ్యం శాంతి సయోధ్య హిత వచనాలతో ఆగి అప్పటి మన కేంద్ర ప్రభుత్వ పాలకులు ఘోరమైన తప్పిదం చేశారని మేధావులు మాజీ సైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు . ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ తో పాక్ ఉగ్రమూకల అంతమే లక్ష్యంగా పాకిస్థాన్ తో చేస్తున్న ధర్మ పోరాటం లో కూడా పాకిస్థాన్ ను మట్టు పెట్టే అవకాశాలు కనబడుతున్నా మళ్లీ అగ్రరాజ్య అమెరికా హిత వచనాల తో భారత్ వెనకడుగు వేయడాన్ని మెజారిటీ దేశ ప్రజలు హర్శించలేక పోతున్నారని పోలాడి రామారావు అన్నారు. పాకిస్థాన్ దుష్ట కుయుక్తుల తో మళ్లీ మనం మోసపోకుండా ఏ మాత్రం ఏమరు పాటు లేకుండా పాక్ ఆక్రమించుకున్న ఆక్రమిత కాశ్మీర్ ను తక్షణం తిరిగి స్వాధీనం చేసుకుని పాకిస్థాన్ కు మనదేశం తగిన గుణపాఠం చెబుతేనే సీమాంతర ఉగ్రవాదానికి తెర పడుతుందని ఆదివారం మీడియా తో పోలాడి రామారావు అన్నారు ఇండియా శాస్త్ర సాంకేతిక రంగాల్లో, అభివృద్ధిలో దూసుకు పోతుండడం, స్వయం సమృద్ధి తో బలంగా ఎదగడం ఇష్టం లేని కొన్ని దేశాలు పాకిస్థాన్ ను పావుగా వాడుకొని మన పై అనేక సార్లు ఉసిగొలుపుతున్నాయన్నారు. పాక్ చేసే ఉగ్రవాదం పై నామ మాత్రంగా స్పందిస్తున్నారని ఇక ఎంత మాత్రం ఉపేక్షించ వద్దని రామారావు హెచ్చరించారు.ఇండియా దెబ్బకు పాకిస్థాన్ బంగ్లాదేశ్ ను కోల్పోయిందని, కార్గిల్ యుద్ధపోరులో భారత్ చేతిలో పాకిస్థాన్ తీవ్ర భంగపాటు కు గురయిందన్నారు.అప్పటి నుంచి మన దేశం పై పొరుగు దేశాలు విద్వేష భావం తో మనకు పక్కలో బల్లెం గా తయారై నేటికీ విషం చిమ్ముతున్నాయని అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాకిస్థాన్ కు గట్టి బుద్ధి చెప్పాలని పోలాడి డిమాండ్ చేశారు .ఇప్పటి యుద్ధ పోరులో అమెరికా జోక్యంతో కాల్పుల విరమణ చేసి మళ్లీ పాకిస్థాన్ మన పై దొంగ చాటుగా దెబ్బ కొట్టే కుయుక్తులు పన్నుతూనే ఉందని,పాకిస్థాన్ లో పాలనలో యజమాయిషీ లేదని ఉగ్రవాదుల తో కలిసి సైనిక నియంత పాలన కంట్రోల్ లో ఉందని జవాబు దారి తనం లేదని అమెరికా చైనా వాళ్ళ మాటలు నమ్మకుండా పాకిస్థాన్ ను మట్టు పెట్టి మన సత్తా ప్రపంచానికి చాటాలని అప్పుడే భారత్ కు దివ్య భవిష్యత్ ఉంటుందని యావత్ దేశ పౌరులు ఆకాంక్షిస్తున్నారని పోలాడి రామారావు వెల్లడించారు.

## ఎఫ్‌సెట్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థుల ర్యాంకుల పంట







కరీంనగర్, మే 11(నినాదం న్యూస్): ఆదివారం రోజున ప్రకటించబడిన ఎఫ్ సెట్ 2025 ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారు. 33 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 72 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 105 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 192 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లి స్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం అల్ఫోర్స్ కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయు చున్నాను. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటీ మెయిన్ ఫలితాలలో కూడ అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం సాదించింది. 461 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్సడ్ అర్హత సాదించడం అల్ఫోర్స్ మరో సంచలనం అన్నారు. ర్యాంకులు సాధించిన మా విద్యార్థులుబి. వర్షిత్ 203, అదిబా పిర్దోజ్ 206, యమ్. ప్రణీత్ 250, కె. మనోజ్ కుమార్ 286, బి.శ్రీ నిత్య 296, జి. కౌషల్ ప్రియ 339, జి. రిషిత 438, జె. అనుష 447, కె. అర్చన 485, యమ్.డి. అబ్దుల్ జిషాన్ 551, సి. హెచ్. శ్రీనిది 567, కె. విరేంద్ర ప్రసాద్ 572, యమ్. రోహిత్ రెడ్డి 606, అబుఉ మేర్ 614, హాస్నమహవిష్ 639, పి. శ్రీనిత్యరెడ్డి 704, కె.శ్రీరామ్చరణ్ 732, కె. హాసిని 735, రాంసకోరిన్ 738, డి. సుమగ్జయ 752, ఎల్. శరణ్య 762, జి. సింధు 763, బి. అభిజ్ఞ 801, జె. వామిక 807, వి. అక్షయ్ 831, డి. . పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘనవిజయాలు సాదించ గలుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



వెల్గటూర్,మే11(నినాదం న్యూస్): రాష్ట్ర రహదారి రక్త మోడుతోంది.మండలం లోని కప్పుట్రావు పేట్ మసీద్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.రెండు బైక్ లు డీ కొని రాజక్కపల్లి గ్రామానికి చెందిన దోరిశెట్టి నీక్షిత్ వర్మ(17) అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.ఎస్సై ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజక్క పల్లి గ్రామానికి చెందిన నిక్షిత్ వర్మ,పత్తిపాక కీర్తి చంద్ర(18) అనే స్నేహితునితో కలిసి మసీద్ సమీపంలోని వాటర్ ప్లాంట్ లో నీటిని తీసుకు రావడానికి రాజక్క పల్లి నుండి కప్పుట్రావ్ పెట్ వైపు స్కూటీ పై వెళ్తుండగా.. ప్లాంట్ సమీపంలో కుడి వైపుకు తిప్పగా అదే సమయంలో ప్యాషన్ ప్రో బైక్ పై కరీంనగర్ వైపు వెళ్తున్న బెజ్జంకి మండలం బేగం పేట గ్రామానికి చెందిన అన్నాజీ విక్రమ్(20) అనే యువకుడు వెనక నుండి డీ కొట్టడంతో నిక్షిత్ వర్మ,కీర్తి చంద్ర ఇద్దరు యువకులు కింద పడ్డారు. నీక్షిత్ తలకు బలమైన గాయాలు అయ్యాయి.కీర్తి చంద్ర స్వల్ప గాయాలతో బయట పడ్డాడు.మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నిక్షిత్ వర్మ మృతి చెందాడు.మృతుడి తండ్రి ధోరి శెట్టి సత్తయ్య పిర్యాదు మేరకు పోలీసులు ద్విచక్ర వాహన దారుడు అన్నాజి విక్రమ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ మహిళా నేత ను పరామర్శించిన పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి



జమ్మికుంట, మే 11 (నినాదం న్యూస్) : ఇల్లందకుంట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కోడం రజిత ప్రమాదవశాత్తు కాలికి గాయం కాగా విషయం తెలుసుకున్న పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి ఆమెను పాతర్లపల్లి లోని తన నివాసానికి వెళ్లి పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రజిత త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.. వారి వెంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, జమ్మి కుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలు


### -5000 లోపు 16 ర్యాంకులు, 10000ల లోపు ర్యాంకులు సాధించిన 51 మంది విద్యార్థులు



కరీంనగర్, మే 11(నినాదం న్యూస్): ఆదివారం రోజున ప్రకటించబడిన ఎప్సెట్ 2025 ఫలితాలలో మా శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారాని.చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ, ఎఫ్సెట్-2025 లో రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులను చైర్మన్ శ్రీ ముద్దసాని రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల అధ్యాపక బృందానికి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. 5000 లోపు 16 ర్యాంకులు ఇంకా 10000ల ర్యాంకుల లోపు 51 విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలు ప్రకటించారు.ఎప్సిట్ ఫలితాలలో గోకులకొండ వైష్ణవి 810, 2. ?? 968, 2. 2 1142, 2. ?? 1527, 1803, పి. బ్లెస్సీ సుసన్ 2106, పి. చందన 2165, పి. భరత్రెడ్డి 2815, పి. అజితేష్ 3016, 3. ?? 3503, 2. 3623, 4. 55 3996, 4171, 5 5 4246, 2. 4570, 4957 ఎఫ్సెట్-2025 లో రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులను చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల అధ్యాపక బృందానికి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , డీన్ జగన్ మోహన్ రెడ్డి , జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## జవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళులు

కుత్బుల్లాపూర్, మే 11 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ డబుల్ బెడ్రూమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వేణు ఆధ్వర్యంలో పాకిస్తాన్తో జరిపిన యుద్ధంలో అసులువాసిన వీర జవాన్ మురళి నాయక్ ఘన నివాళులర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల వేణు మాట్లాడుతూ దేశ రక్షణ లో భాగంగా పాకిస్తాన్ శత్రు మూకలతో యుద్ధం చేసి అసువులు బాసిన వీర జవాన్ మురళి నాయక్ కు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. భారతజాతి గౌరవాన్ని, భరతమాత కు రుదిర తిలకం దిద్ది ప్రాణాలను అడ్డుగా పెట్టి యుద్ధం చేసి అమరుడైన మురళి నాయక్ క్కు యావత్ భారత దేశము అశ్రు నివాళులు అర్పిస్తోందన్నారు.అందులో భాగంగా కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్లలో నివసిస్తున్న స్థానికులు ఘనమైన ర్యాలీ తీసి అమరుడైన మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రభుత్వ అండ గా నిలవాలని కోరుతూ ఆ యుద్ధ వీరుడుకి జోహార్లు అర్పించారు.



# అరికాళ్లు మండుతున్నాయా..

## మీలో ఈ విటమిన్ లోపం ఉన్నట్టే!

**విటమిన్ బి12 లోపం ప్రారంభ లక్షణాలలో ఒకటి నిరంతర అలసట శరీరంలో శక్తి లేకపోవడం. ఈ విటమిన్ ఎర్ర రక్త కణాల తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది, ఇవి శరీర కణాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తాయి. బి12 లోపం వల్ల రక్త కణాల ఉత్పత్తి తగ్గుతుంది, దీనివల్ల శరీరం అలసిపోయినట్లు అనిపిస్తుంది. సాధారణ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ అలసట తరచూ శ్వాస ఆడకపోవడం లేదా తలతిరగడంతో కూడి ఉండవచ్చు, ఇది లోపం తీవ్రతను సూచిస్తుంది. ఈ లక్షణాలు కొనసాగితే, ఇది రక్తహీనతకు దారితీయవచ్చు, దీనిని సకాలంలో పరిష్కరించడం అవసరం.**

నాడీ వ్యవస్థపై ప్రభావం

విటమిన్ బి12 నరాలను రక్షించే మైలిన్ షీత్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది, ఇది నాడీ సంకేతాల సమర్థవంతమైన రవాణాకు అవసరం. ఈ విటమిన్ లోపం వల్ల నరాలు దెబ్బతినే అవకాశం ఉంది, దీనివల్ల చేతులు, కాళ్లలో జలదరింపు, తిమ్మిరి లేదా మంటలాంటి సంచలనం కనిపిస్తుంది. కొందరిలో, ఈ సమస్యలు సమతుల్యత కోల్పోవడం, నడవడంలో ఇబ్బంది లేదా చేతుల్లో నీరసం వంటి రూపాల్లో వ్యక్తమవుతాయి. ఈ నాడీ సమస్యలు చికిత్స చేయకపోతే శాశ్వత నష్టానికి దారితీయవచ్చు, కాబట్టి ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం మంచిది.

మానసిక ఆరోగ్యంపై ప్రభావం

విటమిన్ బి12 లోపం మానసిక ఆరోగ్యంపై కూడా గణనీయమైన ప్రభావం చూపుతుంది. ఈ లోపం వల్ల గందరగోళం, జ్ఞాపకశక్తి లోపం, ఏకాగ్రత సమస్యలు, నిరాశ లేదా ఆందోళన వంటి లక్షణాలు తలెత్తవచ్చు. వృద్ధులలో, ఈ లక్షణాలు డిమెన్షియా లేదా ఇతర మానసిక రుగ్మతలను పోలి ఉండవచ్చు, ఇది రోగ నిర్ధారణను కష్టతరం చేస్తుంది. ఈ మానసిక సమస్యలు బి12 లోపం యొక్క తీవ్ర స్థాయిని సూచిస్తాయి మరియు త్వరగా చికిత్స చేయడం వల్ల ఈ లక్షణాలు తగ్గుతాయి.

రక్తహీనత లక్షణాలు



విటమిన్ బి12 లోపం వల్ల మెగాలోబ్లాస్టిక్ అనీమియా అనే రకం రక్తహీనత ఏర్పడుతుంది, ఇది అసాధారణంగా పెద్ద ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి దారితీస్తుంది. ఈ స్థితిలో చర్మం పాలిపోవడం, గుండె చప్పుడు, తలతిరగడం, నోటిలో పుండ్లు, నాలుక మంట లేదా రుచి సామర్థ్యం కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు శరీరంలో బి12 స్థాయిలు గణనీయంగా తగ్గినప్పుడు మరింత స్పష్టంగా ఉంటాయి. ఈ రక్తహీనత శరీర శక్తిని హరిస్తూ రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తుంది, కాబట్టి త్వరిత చర్య తీసుకోవడం అవసరం.

లోపాన్ని గుర్తించడం

విటమిన్ బి12 లోపాన్ని గుర్తించడానికి రక్త పరీక్షలు అత్యంత ఖచ్చితమైన మార్గం. సీరం బి12 పరీక్ష శరీరంలో ఈ విటమిన్ స్థాయిలను కొలుస్తుంది, సాధారణంగా 200-900 pg/mL మధ్య ఉండాలి. అదనంగా, హెూమోసిస్టీన్ మరియు మిథైల్‌మలోనిక్ ఆమ్లం స్థాయిలను కొలిచే పరీక్షలు లోపం యొక్క తీవ్రతను నిర్ధారిస్తాయి. పూర్తి రక్త గణన పరీక్ష రక్తహీనతను గుర్తించడంలో సహాయపడు తుంది, ఇది ఎర్రరక్త కణాల పరిమాణం సంఖ్యను విశ్లేషిస్తుంది. ఈ పరీక్షలు లోపాన్ని త్వరగా గుర్తించడంలో సహాయపడతాయి, తద్వారా సరైన చికిత్స ప్రారంభించవచ్చు.

నివారణ చికిత్స మార్గాలు

విటమిన్ బి12 లోపాన్ని నివారించడానికి ఆహారంలో ఈ విటమిన్ అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. గుడ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, చేపలు మరియు కోడి బి12 యొక్క సహజ వనరులు. శాకాహారు లకు బి12 ఫోర్టిఫైడ్ ఆహారాలు లేదా సప్లిమెంట్లు అవసరం కావచ్చు, ఎందుకంటే మొక్కల ఆధారిత ఆహారాలలో ఈ విటమిన్ సహజంగా లభించదు. లోపం గుర్తించినప్పుడు, వైద్యులు బి12 ఇంజెక్షన్లు లేదా నోటి ద్వారా తీసుకునే టాబ్లెట్‌లను సూచిస్తారు. ఈ చికిత్స లక్షణాలను తగ్గించ డమే కాకుండా, శరీరంలో బి12 స్థాయిలను సాధారణ స్థితికి తీసుకువస్తుంది. శాకాహార ఆహారం తీసుకునేవారు మరియు వృద్ధులు ఈలోపం పట్ల అప్రమత్తంగా ఉండాలి.




# అలకనంద నాట్యం అదుర్స్

## పట్టుదల... ఆశయానికి ఆమె నిదర్శనం



- ఏకలవ్య శిష్యురాలిగా నాట్యరంగంలో ప్రతిభ
- వర్తమాన నృత్యకళాకారిణిగా గుర్తింపు
- అనేక అవార్డులు చిన్నారి సొంతం
- శాస్త్రీయ నృత్యంలో రాణిస్తున్న అలకనంద రాథోడ్



**నేటి సమాజంలో పాశ్చాత్యనాగరికతకు అలవాటు పడి బారతీయ సంప్రదాయ నృత్యాలను మరిచిపోతున్న క్రమంలో ఈ చిన్నారి శాస్త్రీయ నృత్యానికి జీవం పోస్తున్నది. చిన్నతనం నుంచే శాస్త్రీయ నృత్యంపై ఇష్టం పెంచుకున్న చిన్నారి ప్రస్తుతం నృత్య రంగంలో రాణిస్తోంది. పన్నెండెండ్ల వయస్సులోనే ఇటు చదువు, అటు శాస్త్రీయ నృత్యంలో తనదైన శైలిలో ముద్ర వేసుకుంది. ఇప్పటికే అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలంలోని మారుమూల గ్రామమైన ఆన్‌సాన్‌పల్లికి చెందిన బానోత్ అలకనంద రాథోడ్ భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో 6వ తరగతి చదువుతూ అతి చిన్నవయస్సులో శాస్త్రీయ నృత్యరంగంలో రాణిస్తున్నఈ చిన్నారిపై ప్రత్యేక కథనం...**

**- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)**

### ఏకలవ్య శిష్యురాలిగా..

రెండేళ్ల క్రితం అలకనంద మొదటి గురువు నాని మాస్టర్ వద్ద నాట్యంలో ఓనమాలు నేర్చుకుంది. కొన్ని నెలల తరువాత ఆయన సలహాలు,తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సోషల్ మీడియాలో వివిధ నాట్య గురువుల వీడియోలు చూస్తూ నృత్య రూపకాలపై వచ్చే వీడియోలు చూస్తూ, ప్రతి రోజు మూడు గంటలు సాధనచేస్తూ నాట్యంపై పట్టు సాధించింది. శాస్త్రీయ నాట్యం నేర్చుకోవడంలో అలకనంద ఏకలవ్య శిష్యురాలిగా పట్టుదల, ఆశయంతో ముందుకు సాగుతూ తన ప్రతిభను చాటుతోంది.

### తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలం అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన బానోత్ రాజ్‌కుమార్-దివ్య దంపతుల కూతురు అలకనంద... చిన్నతనం నుంచే శాస్త్రీయ నృత్యంపై మక్కువను తల్లిదండ్రులు గుర్తించారు. ఈ క్రమంలో తల్లిదండ్రులు సైతం ఆ చిన్నారికి ప్రోత్సాహం అందించారు. శాస్త్రీయ నృత్య కళాకారిణిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆ దిశగా అడుగులు వేసింది.**



### గృహిణిగా ఉంటూనే కూతురుకు తోడుగా..

అలకనంద తల్లి బానోత్ దివ్య సాధారణ గృహిణి. కూతురు అలకనందకు శాస్త్రీయ నృత్యంపై ఉన్న మక్కువను చూసి తనవంతు సహకారం అందిస్తోంది. కాస్ట్యూమ్, మేకప్ లాంటివి చేస్తూ ప్రతీ ప్రదర్శనలో అలకనందకు తోడుగా ఉండి ప్రోత్సహిస్తోంది. సాధారణ గృహిణి అయినా తన కూతురు ఉన్నత స్థాయిలో ఉండాలనే ఆకాంక్షతో నిరంతరం అలకనందకు తోడుగా నిలుస్తోంది.

### దేశానికి గొప్ప పేరు తేవాలనే సంకల్పం

ఒక సైనికుడిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన అలకనంద తండ్రి తన కూతురు దేశానికి గొప్ప పేరు తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. అలకనంద తండ్రి బానోత్ రాజ్ కుమార్ దేశం కోసం సేవలు అందించిన మాజీ సైనికుడు, ఆయన కూడా మంచి సాహితీవేత్త. సాహిత్య రంగంలో మంచి పట్టు ఉండడం తన కుమార్తెకు ఉన్న ఆసక్తి. ఆశయాన్ని చూసి అలకనందకు తోడుగా నిలిచాడు. తన కూతురు అలకనంద నాట్యంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని, భారత దేశానికి గొప్ప పేరు తేవాలని అహర్నిశలు గట్టి సంకల్పం తో అలకనందను ముందుకు తీసుకెళ్తున్నారు.

### సొంతమైన అవార్డులు...ప్రశంసా పత్రాలు...



శాస్త్రీయ నృత్య కళాకారిణి అలకనంద అనేక ప్రాంతాల్లో తన ప్రదర్శనలతో మంత్రముగ్ధ లను చేస్తోంది. ఈ క్రమంలో అవార్డులు.. ప్రశంసా పత్రాలు ఆమె సొంతమ య్యాయి. ఇందులో వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డు... ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ జన్మదిన వేడుకల్లో ప్రశంసా పత్రం, 2024 ఉగాది పురస్కార వేడుకల్లో నాట్య కళా ప్రవీణ అవార్డు, భూపాలపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ చేతుల మీద ుగా ప్రశంసా పత్రం, విశ్వావిఖ్యాత అర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ, గౌతమేశ్వర గోసంరక్షణ సమితి ఆధ్వ ర్యంలో 2024 గౌతమి నంది అవార్డు, జాతీయ స్థాయి ఐకాన్ అవార్డులను అందుకుంది. అలాగే కేఎన్‌డీ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ లెజెండ్రి అవార్డు, నాగశ్రీ సాంస్కృతిక సేవా సంస్థ ఖమ్మం వారి చేతులపై నాట్య కళా జ్యోతి అవార్డు, ఎక్స్‌రే ఇంటర్నేషనల్ విజయవాడ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో జాతీయ స్థాయి నాట్య మయూరి అవార్డు, శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక కరీంనగర్ వారి చేతులపై నాట్య సౌగంధిక అవార్డు, స్వరమాలిక కల్చరల్ అకాడమీ ఖమ్మం వారి చేతులపై ఎన్‌టీ ఆర్ స్మారక పురస్కారం, స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఖమ్మం వారి చేతులపై నాట్య కిరణం అవార్డు, కేఎన్‌డీ ట్రస్ట్ ఖమ్మం వారి చేతులపై జాతీయ స్థాయి సితార్ అవార్డు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రామప్ప దేవాలయంలో నిర్వహించిన 2025 మహాశివరాత్రి వేడుకల్లో నృత్య ప్రదర్శన ఇస్తూ ములుగు కలెక్టర్ చేతులపై ప్రశంస పత్రం,వివేకానంద సేవా సమితి వారి చేతులపై 2025 నాట్య భవతి ఉగాది పురస్కారాలను అందుకుంది.



### కలెక్టర్ కావాలన్నదే లక్ష్యం

**అలకనంద రాథోడ్, నృత్య కళాకారిణి**

ఉన్నత చదువులు చదువుకుని కలెక్టర్ కావాలన్నదే నా లక్ష్యం... తన ఐఏఎస్ లక్ష్యాన్ని చేరుకొని పేద విద్యార్థులకు, గిరిజన ప్రాంతం పేద ప్రజలకు సేవలు అందిస్తూ, భారతదేశ పుట్టినిల్లుగా పిలవబడే భరత నాట్యంలో రాణిస్తూ మంచి విలువలతో కూడిన నృత్య ప్రదర్శనని యావత్ ప్రపంచానికే భరత నాట్యం విస్తరించేలా చేయడమే లక్ష్యం. తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఇప్పటి వరకు అనేక అవార్డులు సాధించా...భవిష్యత్‌తో నా లక్ష్యం పూర్తి చేయడమే నా ఆశయం.

### అమ్రపాలి.... సాయిపల్లవిలే ఆదర్శం...

చదువుతో పాటు శాస్త్రీయ నృత్యంపై మక్కువ పెంచుకున్న అలకనంద ఐఏఎస్ ఆఫీసర్ అమ్రాపాలి, సినీ నటి సాయిపల్లవిలను ఆదర్శంగా తీసుకుంది. రాష్ట్రంలో అమ్రపాలి మంచి కలెక్టర్‌గా తనదైన ముద్ర వేసుకోగా, టాలీవుడ్ లో సాయి పల్లవి డాన్స్ లో తన మార్క్ ని చూపిస్తూ ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించు కుంది. నృత్యంలోనూ, చదువులోనూ రాణిస్తున్న అలకనంద తనకు ఒక అధికారి, ఒక డాన్సర్ స్ఫూర్తినిచ్చారని చెబుతోంది. తనకు నటి సాయి పల్లవి, అధికారిని అమ్రపాలి కాటా లైఫ్ స్టైల్ ని ఆదర్శంగా తీసుకొని వాళ్ళలాగా అటు చదువులోనూ, ఇటు నాట్యంలో గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించాలని తపన పడుతోంది.

# హైదరాబాద్‌లో కాసాగ్రాండ్ బెలైర్

## గౌడవెల్లిలో అల్ట్రాలగ్జరీ విల్లా ప్రాజెక్ట్ ప్రారంభం

హైదరాబాద్: రియల్ ఎస్టేట్ సంస్థ కాసాగ్రాండ్.. హైదరాబాద్ సమీపంలోని గౌడవెల్లిలో లగ్జరీ విల్లా ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. కాసాగ్రాండ్ బెలైర్ పేరుతో హైదరాబాద్ ఉత్తర భాగంలో ఈ లగ్జరీ లివింగ్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తోంది. హైదరాబాద్‌లో కాసాగ్రాండ్‌కు ఇది ఐదో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్. బెలైర్ ప్రాజెక్ట్ కోసం టాలీవుడ్ నటి సమంతా రూత్ ప్రభును ప్రచారకర్తగా నియమించుకుంది. మొత్తం 9.35 ఎకరాల విస్తీర్ణంలో 79 అల్ట్రా లగ్జరీ 5 బీహెచ్‌కే బంగ్లాలను నిర్మిస్తోంది. ప్రతి బంగ్లాలో ప్రైవేట్ హెూమ్ థియేటర్, ప్రైవేట్ లిఫ్ట్ సహా 85కి పైగా ప్రపంచ స్థాయి జీవనశైలి సదుపాయాలను పొందుపరుస్తున్నట్లు కాసాగ్రాండ్ వెల్లడించింది.

LAUNCHING
CASAGRAND
BELAIR

ప్రతి బంగళా చుట్టూ 1,000 చదరపు అడుగుల్లో ప్రైవేట్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. 30 నెలల్లో ఈ బంగళాలను కస్టమర్లకు అందించనున్నట్లు కాసాగ్రాండ్ తెలిపింది. ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 5 నుంచి కేవలం ఐదు నిమిషాల దూరంలో ఈ బెలైర్ ప్రాజెక్ట్ ఉంది. గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఐటీ హబ్ సహా కామారెడ్డి, మేడ్చల్, నిజామాబాద్ జిల్లాలకు మంచి కనెక్టివిటీని ఈ ప్రాజెక్ట్ కలిగి ఉందని కాసాగ్రాండ్ వెల్లడించింది.

# ఇక నుంచి వాట్సాప్ లోనే ప్రీమియం చెల్లింపు..!

**ఎల్ఐసీ పాలసీదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్. పాలసీ ప్రీమియం చెల్లించేందుకు ఇక నుంచి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఎల్ఐసీ సరికొత్త సదుపాయాన్ని తీసుకువచ్చింది. అదే వాట్సాప్ ద్వారా ప్రీమియం చెల్లించే ఫెసిలిటీ. 2025 మే 9 నుంచి ఎల్ఐసీ పాలసీదారులు తమ అధికారిక వాట్సాప్ బాట్ ద్వారా ప్రీమియం డీటైల్స్ చూసుకోవడమే కాకుండా క్షణాల్లో పేమెంట్స్ కూడా పూర్తి చేయవచ్చు. ఈ కొత్త విధానం మొబైల్ వాడేవారికి సౌకర్యవంతంగా ఉంటుంది.**




వాట్సాప్ ద్వారా ప్రీమియం ఎలా చెల్లించాలంటే ఎల్ఐసీ కస్టమర్ పోర్టల్ లో ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నవాళ్లు అయితే 8976862090 అనే వాట్సాప్ నంబర్‌కు HI అని మెసేజ్ చేయాలి. తర్వాత ఒక బాట్ మెనూ సెండ్ చేస్తుంది. అందులో తగిన ఆప్షన్స్ సెలక్ట్ చేసుకోవాలి. కట్టాల్సిన ఎల్ఐసీ పాలసీల వివరాలన్నీ కూడా అందులో కనిపిస్తాయి. యూపీఐ, నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా అన్నీ వాట్సాప్ లోనే బయటకు వెళ్లకుండానే పేమెంట్ పూర్తి చేసుకోవచ్చు. డబ్బులు కట్టిన వెంటనే రసీదు కూడా వస్తుంది. పాలసీ వెతకడం దగ్గర నుంచి డబ్బులు కట్టి రసీదు తీసుకునే వరకు ఈ ప్రక్రియ మొత్తం చాట్లోనే పూర్తి అవుతుంది.

ఎల్ఐసీ వెబ్ సైట్లో పాలసీలను రిజిస్టర్ చేసుకున్న కస్టమర్లు మాత్రమే ఈ వాట్సాప్ బాట్ ను యాక్సెస్ చేస్తారు. ముందుగా 8976862090 నెంబర్ ఫోన్ లో సేవ్ చేసుకుని HI అని మెసేజ్ చేయాలి. అప్పుడు చాట్ బాట్ అందు బాటులో ఉన్న సర్వీస్ జాబితాను చూపిస్తుంది. ప్రీమియం పేమెంట్స్ లేదా ఇతర పాలసీ సర్వీసుల కోసం సంబంధిత ఆప్షన్ నెంబర్ ను ఎంచుకుంటే చాలు. ముందుగా www.licindia.in వెబ్‌సైట్‌కి వెళ్లి అక్కడ కస్టమర్ పోర్టల్ పై క్లిక్ చేయండి. కొత్త యూజర్ అయితే న్యూ యూజర్ ఆప్షన్ ఎంచుకుని వివరాలన్నింటినీ నింపాలి. దీనికోసం పాలసీ నెంబర్లు ప్రీమియం అమౌంట్, పాన్ కార్డ్ లేదా పాస్ పోర్ట్ స్కాన్ చేసి కాపీ అవసరం అవుతాయి.

యూజర్ ఐడీ, పాస్ వర్డ్ క్రియేట్ చేసుకున్న తర్వాత లాగిన్ అయి బేసిక్ సర్వీసెస్ ట్యాప్ కింద ఉన్న యాడ్ పాలసీ పై క్లిక్ చేస్తే అన్ని పాలసీలను ఆన్ లైన్ లోనే చేసుకుని మెసేజ్ చేసుకోవచ్చు. బేసిక్ రిజిస్ట్రేషన్ కంప్లీట్ అయ్యాక యూజర్లు ప్రీమియర్ సర్వీసెస్ కు అప్ గ్రేడ్ కావచ్చు. దీనికోసం మూడు సింపుల్ స్టెప్స్ ఫాలో అవ్వాల్సి ఉంటుంది. రిజిస్టర్ చేసుకున్న వివరాలతో ఆటోమెటిక్ గా ఫిల్ అయ్యే ఒక ఫామ్ ను పూరించాలి. పాన్ లేదా పాస్ పోర్ట్ వివరాలను జత చేయాల్సి ఉంటుంది. ఆ ఫామ్ ప్రింట్ తీసుకుని సంతకం చేసి దాన్ని స్కాన్ చేసి కేవైసీ డాక్యుమెంట్ తో పాటు అప్ లోడ్ చేయాలి. జేపీజీ, పీఎన్జీ, బీఎంపీ, TIFF, GIF ఫార్మాట్లలో ఫైల్స్ అప్ లోడ్ చేసుకోవచ్చు. అప్ లోడ్ చేశాక, రిక్వెస్ట్ ను సబ్మిట్ కొట్టాలి. ఎల్ఐసీ డాక్యుమెంట్లను మూడు పనిదినాల్లో వెరిఫై చేస్తుంది. సర్వీస్ యాక్టివేట్ అయినట్లు ఎస్ఎంఎస్ ఈ మెయిల్ ద్వారా వస్తుంది.

నినాదం మార్కెట్

# పసిడి ప్రియులకు అలర్ట్..

## నిలకడగా బంగారం ధరలు



భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ముగిసింది. యుద్ధం ముందు వరకు బంగారం ధరలు పరుగులు తీశాయి. యుద్ధం నేపథ్యంలో మార్కెట్‌పై ప్రభావం పడింది. బంగారం కొనాలనుకునేవారికి ఊరట నిచ్చేలా బంగారం ధరలు తగ్గాయి. మే 9న 18, 22, 24 క్యారెట్ల బంగా రంపై 100 రూపాయల నుంచి 150 రూపాయల వరకు తగ్గింది. నిన్న కూడా 18,22,24 క్యారెట్ల బంగారంపై గ్రాముకు రూ.10లు తగ్గింది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష దగ్గరే ఆగిపోయింది.
బంగారం ధరలు ఇలా..
నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 98680 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90450 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74010 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈరోజు 18,22,24 క్యారెట్ల బంగారం ధరలు నిలకడగా ఉన్నాయి. పెరగలేదు..తగ్గలేదు. ఈరోజు 10గ్రాముల స్వచ్ఛమైన 24క్యారెట్ల బంగారం ధర 98680 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90450 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74010 దగ్గర ట్రేడ్ అవుతోంది.
ఈ రోజు వెండి ధరలు ఇలా..
బంగారంతో సంబంధం లేకుండా వెండి ధరలు గత కొద్దిరోజులనుంచి తగ్గుతూనే వస్తున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర 11100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,11,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు వెండి ధరలు నిలకడగా ఉన్నాయి. పెరగ లేదు.. తగ్గలేదు. ఈ రోజు 100 గ్రాముల వెండి ధర 11100 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ బంగారం ధర 1,11,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# నుంచి మరో కొత్త స్కీమ్.. ఒక్కసారి కడితే చాలు.. 20 ఏళ్ల పాటు ప్రయోజనం!

**దేశీయ దిగ్గజ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ, దేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ మరో కొత్త ప్లాన్ తీసుకొచ్చింది. కొత్తగా సొంతింటి కలను నెరవేర్చుకుంటున్న వారితో పాటు ఇప్పటికే ఇల్లు కొనుగోలు చేసిన వారిని ఆకర్షించేందుకు సరికొత్త పాలసీని రూపొందించినట్లు తెలిపింది. ఎస్‌బీఐ జనరల్ ఫ్లెక్సీ హెూమ్ ఇన్సూరెన్స్ లాంచ్ చేసింది. దేశవ్యాప్తంగా ఇంటి యజమానులతో పాటుగా అద్దెకు ఉండే వారికి సైతం ప్రయోజనాలు కల్పించేలా ఈ ప్లాన్ రూపొందించినట్లు తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.**

సౌకర్యవంతంగా, దీర్ఘకాలం పాటు ఇంటికి రక్షణ కల్పించే పాలసీలకు ఆదరణ పెరుగుతున్న క్రమంలో ఈ ఫ్లెక్సీ హెూమ్ ఇన్సూరెన్స్ తెచ్చినట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పేర్కొంది. ఇంటి ఓనర్లు, అద్దెకు ఉండే ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా డిజైన్ చేసినట్లు పేర్కొంది. పెరుగుతున్న ఇళ్ల ధరలు, ప్రకృతి వైపరీత్యాలుతో దేశంలో సౌకర్యవంతమైన, లాంగ్ టర్మ్ పాలసీలకు డిమాండ్ పెరుగుతున్నట్లు తెలిపింది. ఈ పథకాన్ని సొంత గృహాలు, అద్దె గృహాలు, హౌసింగ్ సొసైటీలకు బీమా రక్షణ కల్పించేలా రూపొందించారు. ఫ్లెక్సీ హెూమ్ ఇన్సూరెన్స్ ద్వారా ఫైర్ కవర్ మాత్రమే లభిస్తుంది. ఆపైన వివిధ ప్రమాదాలతో ఏర్పడే నష్టాలకు యాడ్ ఆన్స్ తీసుకోవాల్సి ఉంటుంది.
ఇంటిలోని విలువైన వస్తువుల రక్షణ, తాత్కాలిక నివాస ఖర్చులు, దొంగతనం రక్షణ వంటి అదనపు కవర్లు




యాడ్ ఆన్ రూపంలో పొందవచ్చు. బహుళ ఆప్షన్ కవర్లపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లు కల్పిస్తోంది. ఈ విధానం గృహ నిర్మాణ వస్తువులు, అదనపు ప్రమాదాలకు సమగ్ర రక్షణ ఇస్తుంది. ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు, దొంగతనం వంటి సంఘటనల నుంచి రక్షణ ఇస్తుంది. ఇందులో ఒకసారి ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. 20 సంవత్సరాల వరకు దీర్ఘకాలిక బీమా భద్రత లభిస్తుంది. సింగిల్ ప్రీమియం లాంగ్ టర్మ్ బీమా రక్షణలో సులభమైన క్లెయిమ్ ప్రక్రియతో ఆర్థిక స్థిరత్వం, మనశ్శాంతిని అందిస్తుందని ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్, మార్కెటింగ్ ఆఫీసర్ తెలిపారు. ప్రతి ఇల్లు ప్రత్యేకమైనదేనని అన్నారు. అలాంటి దానికి అనుకోని ఘటనల నుంచి రక్షణ ఉండేలా కచ్చితంగా చూసుకోవాలన్నారు. అలాగే అద్దెదారులు సైతం ఇంట్లోని తమ విలువైన వస్తువులను రక్షించుకోవాలని సూచించారు. అలాంటి వాటన్నింటికీ ఏకైక పరిష్కారం ఎస్‌బీఐ జనరల్ ఫ్లెక్సీ హెూమ్ ఇన్సూరెన్స్ అని చెప్పారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదుల అంతమే నరేంద్ర మోడీ అంతిమ లక్ష్యం

**-భారత సైన్యా నికి సెల్యూట్**



**మంథని టౌన్ మే 11 (నినాదం న్యూస్)**పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహేల్గాంలో అమాయక భారత పర్యాటక పౌరులపై జరిపిన దుర్మార్గపు మారణ హోమం సృష్టించిన పాకిస్తాన్ ఉగ్రవాదుల అంతమే భారత ప్రధాని నరేంద్ర మోడీ అంతిమ లక్ష్యం అని బిజెపి పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. భారత సైన్యానికి సెల్యూట్ అంటూ భారత్, పాకిస్తాన్ యుద్ధ పోరాటంలో వీరమరణం పొందిన అమరవీరులకు శాంతి చేకూరాలని ఆదివారం మంథనిలోని శ్రీ శిలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో పూజలు చేశారు. బిజెపి పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గం లోని ఆ పార్టీ కార్యకర్తలతో నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి పట్టణంలోని శ్రీశిలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో భగవంతునికి అభిషేకం చేసి అర్చన చేయించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ సమయంలో భారతీయ ప్రజలందరూ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలబడాలని ప్రతి ఒక్కరూ భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ,నారమల్ల కృష్ణ, సామల అశోక్, దాసరి శ్రవణ్, రేపాక శంకర్, శ్రీరామోజు లక్ష్మణ్, వొడ్నాల శ్రీనివాస్, పార్వతి విష్ణు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ, పార్టీ సేవ చేసే అవకాశం కల్పించండి



**మంథని మే 11( నినాదం న్యూస్):** మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు ప్రేరణతో కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాల క్రితం చేరి కార్యకర్తగా పనిచేస్తున్న తనకు ప్రజాసేవ, పార్టీ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ఆదివారం వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ నేత గోటికారి కిషన్ జీ తెలిపారు. బీసీ నేతగా గత 40 ఏళ్లుగా బీసీలను పార్టీలోకి తీసుకురావడానికి కృషి చేసినట్లు తెలిపారు. పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను తన వంతుగా విజయవంతం చేసిన అన్నారు. తన వయసును పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీలో జిల్లా లేదా రాష్ట్ర స్థాయి పదవులను చేపట్టడానికి అవకాశం కల్పిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తానని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన




**మంథని మే11 (నినాదం న్యూస్):** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ప్రముఖ టీవీ ఛానల్ బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు,మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు.నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, బిగ్ టీవీ మంథని రిపోర్టర్ బండారి సురేష్, మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, డాక్టర్ హర్షిత్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, యూనస్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నృసింహుడి కళ్యాణం




**ధర్మారం మే 11 (నినాదం న్యూస్) :** మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న స్వామి కళ్యాణం ఈరోజు వేదమంత్రాల సాక్షిగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈరోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటలకు నిత్యారాధన,ఎనిమిది గంటలకు దేవత మూర్తులను మంగళ వాయిద్యాలతో గుట్ట వద్దకు ఆలయం తీసుకో వెళ్ళటం అనంతరం 9 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం అనంతరం 11 గంటల16 నిమిషాలకు స్వాతి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న, పుష్కరాంశ సు ముహూర్తమున అంగరంగవైభవంగా స్వామివారి కల్యాణం బతక పల్లి మధు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం హోమము హారతిరి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

**భక్తులకు నీటి సరఫరా...**

నరసింహ స్వామి కళ్యాణానికి వచ్చిన భక్తులకు నీటి సరఫరా చేసిన ధర్మారం బ్రిలియంట్ పాఠశాల మరియు శివాజీ యూత్ అసోసియేషన్ తరపున చేశారు. భక్తుల సౌకర్యార్థం నేటి సరఫరా చేసినందుకు భక్తులు ఎంతగానో వీరిని అభినందించారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మోడల్ స్కూల్ చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, బైరి చంద్రశేఖర్ సోదరా కన్నడ మైపాల్ కోళ్ల శ్రావణ్ కొల్లూరి అజయ్ బైరి శ్రీనివాస్ మంద పెల్లి గంగరాజు అన్నల చిట్టి రెడ్డి కొల శ్రీకాంత్ దామనపల్లి శేఖర్ సమ్మెట మహేందర్ బైరి రఘువర్ధన్ కుల శ్రీకాంత్ వంశీ చింటూ అఖిలేష్ చరణ్ బబ్లు సిద్దు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ దినోత్సవ శుభాకాంక్షలు




**మల్హర్ మే 11(నినాదం న్యూస్):** ప్రపంచంలో దొరికే ప్రతి ప్రేమ వెనుక ఏదొక స్వార్థం ఉంటుంది కానీ.. అమ్మ ప్రేమలో అలాంటి స్వార్థం ఉండదు. తల్లిని మించి నిస్వార్థంగా ప్రేమించే వారు ఎవరికి దొరకరు. అందుకే ఆమె ప్రేమ ముందు నాన్న ప్రేమ కూడా తేలిపోతుంది. ఎన్నిసార్లు చిరాకు పడినా. ఎంతగా ఆమెకు ఎదురు చెప్పినా. తన ప్రేమను చూపించడంలో ఏ మాత్రం లోటు చేయదు. కొన్నిసార్లు చిన్నబుచ్చుకున్నా.. ప్రేమగా పిలిస్తే.. కోపాన్నంతా కర్పూరంలా కరిగించేసుకుంటుంది. ఎంత కోపంగా తిడుతుందో అంత ప్రేమగా తినిపిస్తుంది. బుజ్జగిస్తుంది. అక్కున చేర్చుకుంటుంది. అలాంటి అమ్మ ప్రేమను ఒక్కరోజులో కుదించి పొగడలేము. అలాగే ఆమె చూపించే ప్రేమను కొనియాడడానికి ఓ జన్మ సరిపోదు. అందుకే అమ్మ ప్రేమను సెలబ్రేట్ చేసేందుకే మదర్స్ డేని తెరపైకి తీసుకొచ్చారు. ప్రతి సంవత్సరం మే 2వ ఆదివారం రోజున మదర్స్ డేని సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ ఏడాది మే 11వ తేదీన మదర్స్ డే వచ్చింది. అయితే ఆమె చూపించే ప్రేమను పండుగలా సెలబ్రేట్ చేస్తారు .

# వానరమా తీయకే మా ప్రాణం

- గుంపులుగా సంచారం
- వీధుల్లో తిష్ట
- ఇళ్లలోకి చొరబాటు
- భయపడుతున్న పిల్లలు



**.మంచిర్యాల ప్రతినిధి, మే 11(నినాదం న్యూస్):** జిల్లాలో గత కొన్నేళ్లుగా వానరాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. కోతల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. గుంపులు, గుంపులుగా ఒకేసారి ఇళ్ల మీదకు వస్తుండటంతో ప్రజలు భీతిల్లుతున్నారు. తలుపులు తెరిస్తే చాలు నేరుగా వచ్చి వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. ఎవరైనా కవర్లలో వస్తువులు తీసుకుని వెళ్తుంటే చాలు లాక్కొని వెళ్తున్నాయి. అలాగే వారి పైన దాడి చేస్తున్నాయి. వేసవి సెలవులు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పెద్దలు, చిన్నారులు సరదాగా గడిపే పరిస్థితులు లేకుండా పోయినట్లు ప్రజలు వా పోతున్నారు. గ్రామాల్లో ప్రజలు కూలీలు రోజువారి పనుల్లోకి వెళ్లాలంటే భయం భయంగా వెళుతున్నారు. అడవుల్లో ఉండాల్సిన కోతులు జనాలపై పడి అల్లకల్లోలాన్ని సృష్టిస్తున్నాయి పగలు, రాత్రి తేడా లేకుండా వీధుల్లో, ఇళ్లలోకి ప్రవేశించి చొరబడి మనుషులపై దాడి చేయడం పరిపాటిగా మారింది. ఇళ్లలోని వారు బయట అడుగు పెట్టాలంటే హడలిపోతున్నారు. పిల్లలు వృద్దులపై దాడి అధికమవుతున్నాయి. గతంలో మనుషులు కనిపిస్తే దూరంగా పారిపోయావని, ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవని కోతులను చూసి పారిపోవాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. ఈ సమస్యను నివారించాల్సిన అధికారులు పెద్ద సమస్యగా పరిగణించడం లేదు. అంతేకాక అధికారులు సవాలక్ష సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారు. లితలుపులు తెరిస్తే అంతే .. తలుపులు తెరిచి ఉంటే వారి ఇళ్లు గుళ్ళ అయినట్టే. ఆహార పదార్థాలు కూరగాయలు, వంట సామాగ్రి ఎత్తు కెల్తున్నాయి. వాటి బాధ భరించలేక ప్రజలు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. ఇళ్లలో కనీసం పూల మొక్కలు దక్కని పరిస్థితి నెలకొంది. ఇక కూరగాయలు, పండ్ల మొక్కలు ఉంటే అంతే సంగతులు. చిన్న కాయలు, పూతను సైతం మిగుళ్ళకుండా




తెంపేస్తున్నాయి. కుండీలను పడేస్తూ అందులో మొక్కలను పీకి పడేస్తున్నాయి. ఇంటిలో కూరగాయలు, మొక్కలు నాటుకుందామంటే కోతుల కారణంగా వెనుకడుగు వేస్తున్నారు.

### కోతుల బెడద ఎక్కువైంది...



ఈ చిత్రంలో కనిపిస్తుంది శ్రీరాంపూర్ ఆర్కే 8 కాలనీకి చెందిన శనిగారపు వెంకటమ్మ ఇటీవల ఉదయం రోడ్డు పైన వాకింగ్ వెళ్లింది. కోతులు ఒక్కసారిగా వృద్ధురాలిపై దాడి చేశాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత కొన్నేళ్లుగా కోతుల బెడద ఎక్కువైంచని అధికారులు ఇప్పటికైన స్పందించి చర్యలు తీసుకోవాలని, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నాడు.

### గ్రిల్‌తో రక్షణ



ఈ చిత్రంలో కనిపిస్తుంది నస్పూర్ లోని ఓ దుకాణం. కోతులు దుకాణంలోకి వచ్చి వస్తువులను ఎత్తుకెళ్లడం, వస్తువులను చిందర వందరంగా చేయడం, అడ్డుకుంటే దాడి చేయడంతో దుకాణం యజమాని ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో కోతల బెడద నుండి తప్పించుకోవడానికి దుకాణం ముందు భాగంలో గ్రిల్స్ ఏర్పాటు చేసుకున్నాడు. జిల్లాలో చాలా చోట్ల యజమానులు ఇదే తరహాలో ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## మోడీ పాలనలో పెరిగిన సమ్మెలు, బంద్‌లు



**.హుజూర్ నగర్ మే 11 (నినాదం న్యూస్):** దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో రోజురోజుకు సమ్మెలు ,బంద్ లు పెరిగిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం పార్టీ మాజీ శాసనసభాపక్ష నేత జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ విధానాల వల్ల అన్ని రంగాలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. దేశంలో కార్మికులు, రైతులు ఇతరత్రా 80 శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్న ప్రధాన రంగాల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడే పనులలో నిమగ్నమయ్యారన్నారు. గతంలో వ్యవసాయ రంగంలో 52 శాతం మంది ప్రజలు జీవనం సాగించగా ప్రస్తుతం 48 శాతం మందికి తగ్గిందన్నారు. వ్యవసాయ రంగ పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా తయారవుతున్నడంతో వ్యవసాయ రంగాన్ని వదిలి పట్టణాలకు వలస బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న ధరలను నియంత్రించకుండా, నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేయకుండా, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 20న వివిధ సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పహల్గాం ఉగ్రదాడిలో 28 మంది మృతి చెందిన దానికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ మీద చేపట్టిన ఆపరేషన్ సింధు తో మంచి ప్రయత్నం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం సీజ్ ఫైర్ తో యుద్ధం ముగిసినందున ఈనెల 12న జరిగే భారత్, పాక్ చర్చల్లో ఉగ్రవాద నిర్మూలనకు కఠినమైన నిర్ణయాలు జరిగే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఉగ్రవాదులకు నిలయంగా మారిన పాకిస్తాన్ పై అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తెచ్చే విధంగా కేంద్ర పాలకులు ముందుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, భూక్యా పాండు నాయక్, వట్టెపు సైదులు, శీలం శ్రీను, బాలు నాయక్, పి. వెంకటరెడ్డి ,మురళి, సైదులు, సోమయ్య, మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు





**-ఎమ్మెల్యే శ్రీగణేష్**

**-శంకుస్థాపనల్లో ఎంపీ ఈటెల రాజేందర్**

**.మేడ్చల్ మల్కాజిగిరి,మే11,(నినాదం న్యూస్):**కంటోన్మెంట్ నియోజకవర్గంలో బొల్లారం వార్డు 8 లోని రిసాల బజార్ వాటర్ ట్యాంక్ నుంచి కమ్యూనిటి హాల్ వరకు 35 లక్షల రూపాయలతో నిర్మితమవుతున్న బి టి రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ , మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద మల్లికార్జున్ గార్లతో కలిసి పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతో అవసరమని, నియోజకవర్గంలో గత 10 ఏళ్లుగా అంతర్గత రహదారులు అభివృద్ధి పరచడంలో నిర్లక్ష్యం వహించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నానని, ప్రభుత్వం నుంచి కూడా అధికంగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో రహదారులు, భూగర్భ డ్రైనేజీ ,తాగునీటి కల్పనకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నానని, ఎంపీ గారు కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కంటోన్మెంట్ నియోజకవర్గానికి కేటాయించేలా చూసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డా!!నరసింహన్ కన్నన్, వేణు గోపాల్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, ఖదీర్వన్, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం (వార్డు 4) లక్ష్మీ నగర్ లో 27 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఈరోజు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద మల్లికార్జున్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవలం ఎన్నికల వరకే రాజకీయాలని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను, నాయకులను కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, కంటోన్మెంట్ బోర్డు ద్వారా వచ్చే నిధులతో నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని, ప్రభుత్వం నుంచి కూడా అత్యధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని , నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

## మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**. కుత్బుల్లాపూర్, మే 11 (నినాదం న్యూస్):**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ అపర్ణ పామ్ గ్రోవ్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మురుగునీటి సమస్యను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపర్ణ పామ్ గ్రోవ్ నందు మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ క్రిష్ణా రెడ్డి, కొంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీధర్, ఇరిగేషన్ అధికారులు, వైస్ ఛైర్మన్ గంగయ్య నాయక్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వినోద్, దప్పు కిరణ్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, సీనియర్ నాయకులు షన్ను, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**-మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్**

**మంథని మే 11 (నినాదం న్యూస్):** కాలేశ్వరం లో జరిగే సరస్వతి పుష్కరాలకు మంథని డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా మంథని బస్టాండ్ నుండి కాళేశ్వరం కు ప్రతి రోజు 10 ప్రత్యేక బస్సులు నడుపుతున్నమని, మంథని నుండి కాళేశ్వరం ఫుల్ టికెట్ రేటు రూ. (140) ఆఫ్ టికెట్ (70)గా నిర్ణయించబడిందని, మంథని ప్రాంత ప్రయాణికులు ఈ అవకాశము సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు. మహాలక్ష్మి పథకం వర్తించును. మంథని నుండి కాళేశ్వరం వరకు ఆర్టీసి బస్సులో మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని మేనేజర్ తెలిపారు.

### ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సుల్తానాబాద్, మే 11(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లోని జెఎస్ఆర్ హాస్పటల్, బిగ్ టివి సంయుక్త ఆధ్వర్యంలో ఆది వారం ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిభిరాని కి విశేష స్పందన లభించింది. ఇట్టి వైద్య శిభిరం లో బీపీ, షుగర్ తో పాటు పలు రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించి, మందులను పంపిణీ చేశా రు. పెద్ద సంఖ్యలో ఇట్టి వైద్య శిభిరానికి హాజరై వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలతో మందులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ డాక్టర్ రేవంత్ మాట్లాడుతూ బీపీ, షు గర్ పరీక్షలు చేపించుకోవడం ద్వారా తద్వారా వచ్చే రుగ్మాతల నుండి దూరంగా ఉండటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ అడ్మిన్ ఐల రమేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, మే 11(నినాదం న్యూస్):** అమ్మ ప్రేమకు కొలమానం లేదు. అడుగడుగున తోడుండే అమ్మకు ఏమిచ్చినా తక్కువే అవుతుంది. త్యాగమూర్తి పై ప్రేమను చూపిస్తూ జరుపుకునే పండుగ మాతృ దినోత్సవం. తల్లి ప్రేమ త్యాగానికి ఆమెను గౌరవించడానికి కృతజ్ఞతలు చెప్పడానికి ఇది ఒక ప్రత్యేకమైన రోజు. జిల్లా లో మాతృ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమదైన రీతిలో మదర్స్ డే జరుపుకున్నారు. కొందరు పిల్లలు కేక్ కట్ చేసి మాతృమూర్తికి తినిపించారు.

### భారత సైన్యానికి వెన్నుగా నిలుద్దాం

**కుత్బుల్లాపూర్, మే 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో భారత సైన్యానికి మద్దతుగా భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలుద్దాం ఐకమత్యాన్ని చాటి ఉగ్రవాదం పై పోరాటం చేద్దామని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పాకిస్తాన్ తో పోరాటం చేస్తున్న సైనికులకు పెద్దమ్మ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, భారత సైన్యం పాక్ సైన్యానికి తగిన బుద్ధి చెప్పి క్షేమంగా ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం వీర మరణం పొందిన భారత సైనికులు మురళి నాయక్, సచిన్ యాదవ్ రావుల ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు అమ్మవారు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

# బీసీలు విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలి

- ఉద్యమాల ద్వారానే హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన సాధ్యం
- బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వంగ అరుణ్‌కుమార్ గౌడ్




వనపర్తి ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్) బీసీలు సామాజికంగా, విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలని, అందుకోసం ఐక్య ఉద్యమాల ద్వారానే ఇది సాధ్యమవుతుందని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వంగ అరుణ్ కుమార్ గౌడ్ అన్నారు ఆదివారం హైదరాబాదులోని బీసీ సాధికారత సంస్థ భవన్ లో బీసీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా వంగ అరుణ్ కుమార్ గౌడ్ ను నియమించినట్లు బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వంగ అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లను చైతన్య పరచి బలమైన బిసి ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. మన ఉద్యమాల ద్వారనే హక్కులు, ఆత్మ గౌరవం, స్వయం పాలన సాధ్యమౌతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జనగణనలో బిసి కుల గణన చేస్తామని ప్రకటించడాన్ని బిసి చైతన్య వేదిక స్వాగతిస్తుందని, అలాగే కులగణకు సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కోసం తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిసిల కోసం 42 శాతం రిజర్వేషన్ చట్టం వెంటనే చేయాలని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఇ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్ ను రాష్ట్రంలో రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మహాత్మ జ్యోతిబా పూలే సినిమా వస్తే సెన్సార్ పేరుతో అడ్డుకోవడం ఆక్షేపనియమని, బహుజనులందరు కుటుంబ సమేతంగా మహాత్మ పూలే సినిమాను వీక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిసి చైతన్య వేదిక స్టేట్ ప్రెసిడెంట్ గా నియమించిన జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి చైతన్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శులు సింధూ నాగేశ్వర రావు యాదవ్, తన్నీరు రమణయ్య, కుడిపుడి ఉమామహేశ్వర రావు, బిసి మేధావుల వేదిక నాయకులు అక్కల బాబు గౌడ్, ప్రజాకవి జనజ్వాల రాధాకృష్ణ, బి.సి.సి.ఇ. కార్యదర్శి ఇంద్రవెల్లి రమేశ్, బి.ఎస్.ఐ. నాయకులు డివివి సత్యనారాయణ, లాలు నాయక్, రేణుక, దీపాదేవి, ధనుజయ చారి, వాసంశెట్టి శ్రీనివాస్, వల్లేపు వెంకటేష్, కొప్పుశెట్టి వెంకటేశ్వర రావు, వీరంకి ఆంజనేయులు గౌడ్, బిసి చైతన్య వేదిక నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమ భాస్కర్, విద్యార్థి నాయకులు ఎలగాని వెంకటేష్, రాజశేఖర్ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎప్సెట్లోనూ 'రావూస్' దే పైచేయి

- ప్రత్యేకతగా ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాలు
- రాష్ట్ర స్థాయి ర్యాంకులు
- విద్యార్థులకు యాజమాన్యం అభినందన




వనపర్తి ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్): ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లోనే కాదు ఎప్సెట్ ఫలితాల్లో కూడా రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థులదే పైచేయిగా నిలిచింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని రావూస్ జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల చదువు పట్ల పట్టుదలతో బోధించడంతో ఏ పరీక్షలోనైనా రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తూ ప్రభంజనం సృష్టిస్తున్నారు. ఆదివారం వెలువడిన ఎప్సెట్- 2025 ఫలితాల్లో కూడా రావూస్ కళాశాల విద్యార్థులే తమ ప్రతిభను కనబరిచారు. ఇంజనీరింగ్ విభాగంలో బి. గాయత్రి 5760 వ ర్యాంకు, అగ్రికల్చర్ విభాగంలో ఆర్. వెంకటేష్ 4416 వ ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు. ఇంజనీరింగ్ విభాగంలో కె. హర్షవర్ధన్ 13607 వ ర్యాంకు, అగ్రికల్చర్ విభాగంలో బి. శ్రీను 17599, సి. కార్తిక్ 16643, కె. పవిత్ర 23086, హూదా తబసుమ్ 24456 వ ర్యాంకులు సాధించి కళాశాలకు వన్నెతెచ్చారు. ఎప్సెట్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఈ. రామ్ కుమార్, యాజమాన్య సభ్యులు ఏ. శ్రీనివాస్, కే. శ్రీనివాసులు, పి. అమరేందర్ రెడ్డి, బి. రమేష్ రెడ్డి, అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువా, పూల బోకేలతో సన్మానించారు

## ఆ మధుర క్షణాలు
# మరువలేనివి




- విద్యోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని,మే 11(నినాదం): గత 25 ఏళ్ల క్రితం ఓ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఉదయం గోదావరిఖనిలోని శ్రీమయి గ్రాండ్ హోటల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారంతా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, జగన్ మోహన్ రెడ్డి తో పాటు మిగతా ఉపాధ్యాయులను పుష్పగుచ్చాలతో ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. 26 ఏళ్ల క్రితం 1990-1999 లో గురువులు నేర్పిన పాఠాలే ప్రస్తుతం వాళ్ళు ఉన్నత శిఖరాలను చేరడానికి బాసటగా నిలిచాయని కొనియాడారు. విద్యార్థులంతా ఒకరినొకరు కలుసుకొని భావోద్వేగంతో గత జ్ఞాపకాలను, ఆనాటి మధుర క్షణాలను నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో ఎవరికి వారు ఏ స్థాయిలో ఎదిగి ఉన్నా స్నేహం అనే మాటకు వచ్చేసరికి మేమంతా సమానులమే అనే నినాదాన్ని చాటి చెప్పారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మరెన్నో సమ్మేళనాలను నిర్వహించుకోవాలని, తమలో ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఒకరికొకరు తోడు నీడై నిలవాలని ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులకు శాలువాలతో సన్మానించి సత్కరించారు. తరువాత స్నేహితులంతా ఆట పాటలతో సరదాగా గడిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చదువుకున్న స్నేహితులు కోమిరినేని శ్రవణ్, సాకారం, కోమిరినేని శ్రీధర్, గుంటుకు రవి,జాబొజ్జ రాజేందర్, రాజకుమార్, లక్ష్మణ్,క్రాంతి,కుమార్,శంకర్,సతీష్,చంద్ర శేఖర్, తిరుపతి,పద్మ,రజిత తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర పనుల్లో
# మరింత వేగం పెంచాలే

మొదటి పేజీ తరువాయి... నేథ్యంలో పనులు మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం కాళేశ్వరంలో పుష్కరాలకు సంబంధించిన విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞానతీర్థం, నదిలో భక్తుల స్నానమాచరించు ప్రదేశం, టెంట్ సిటీ తదితర అంశాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేయు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు చాలా స్లోగా జరుగుతున్నాయని ఇందుకు అధికారులు జవాబు చెప్పాలని అన్నారు. పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజులు పండుగ వాతావరణం చేయాలని సూచించారు. సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు. పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్ళడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా వెళ్లకుండా బారికేడ్స్, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. నదిలో 50 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటుపడవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పుష్కరాలు సందర్భంగా మొట్టమొదటిసారిగా కాళేశ్వరంలో టెంట్ సిటి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినిట్ టు మినిట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు. హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాశాఖ నుండి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవ పూర్ నుండి వీధిదీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్లు మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. తాత్కాలిక బస్టాండ్ వద్ద తాత్కాలిక లైటింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్యం చాలా ముఖ్యమని పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించేందుకు ప్రతి 30 నిమిషాలకు పరిశుభ్రం చేసే విధంగా పర్యవేక్షకులను నియమించాలని ఆయన ఆదేశించారు. పనులు పర్యవేక్షణకు నియమించిన నోడల్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనులలో నాణ్యత పాటించాలని నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని మంత్రి కాంట్రాక్టర్లు ను హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఒక్క నిమిషం కూడా కరెంటు పోవద్దని కాటారం, బీరసాగర్ నుండి విద్యుత్ సరఫరా తీసుకోవాలని అన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే తదుపరి చర్యలకు ఆరు జనరేటర్ 125 కేవీ జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. దేవాలయం, 100 గదుల సత్రంలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ప్రతి రోజు అన్నదానం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులు నదిలోకి వెళు ్ళ సందర్భంలో ఎండకు కాళ్లు కాలకుండా మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్లాబ్ చేయకుండా ఉండాల్సిందని భక్తులు నదిలోకి ఎలా వెళ్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యం కల్పనకు క్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ ప్లాన్ ప్రక్కగా తయారు చేయాలన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ పాల్గొన్నారు.

# దత్తగుడిలో ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రత్యేక పూజలు




నిజామాబాద్ ప్రతినిధి, మే 11 (నినాదం న్యూస్) : భారత్, పాకిస్థాన్ ఉద్రికత్తల నేపథ్యంలో సైనికులకు విజయం చేకూరలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈమేరకు ఆదివారం జవాన్లకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని, దేశభూబాగానికి, ప్రజలకు ఎటువంటి నష్టం కలగకూడదని మల్లారం దత్త గుడిలో ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నా పాకిస్తాన్ భారత్ చర్యను భరించలేక దేశంపైన, మన పౌరులపైన దాడులకు పాల్పడటాన్ని భారత్ త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం చేసుకొని మళ్లీ భారత్ పై దాడులు చేయడంతో పాకిస్తాన్ వంకర బుద్ధి ప్రపంచదేశాలకు స్పష్టంగా తెలిసిందన్నారు. ప్రపంచ దేశాలు సైతం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ కు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ వయ్యారి స్పర్శకై ఆ చీర
# ఎన్ని నోములు నోచిందో..

2023లో తెలుగు తెరకు పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ అనుక్రీతి వాస్. తన వయ్యారాలతో తెలుగు ప్రేక్షకులకు చెమటలు పట్టించింది. తాజాగా ఈ కోమలి సోషల్ మీడియా వేదికగా కొన్ని పిక్స్ షేర్ చేసింది.ఈ ఫోటోలను చుసిన కుర్రకారు క్రేజీ కామెంట్స్ పెడుతూ షేర్ చేస్తున్నారు. ఇక మీరు కూడా ఈ ట్రెండీ ఫోటోలపై ఓ లుక్కెయ్యండి. 28 సెప్టెంబర్ 1998న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ అనుక్రీతి వాస్. ఈ బ్యూటీ ఏడు సంవత్సరాల వయస్సులో తన తల్లిదండ్రులు విడిపోయారు. కేరళకు చెందిన ఆమె తల్లి సెలీనా వద్ద పెరిగింది. తిరుచిరాపల్లిలోని మాంట్‌ఫోర్ట్ స్కూల్‌లో చదివింది. సీనియర్ సెకండరీ విద్యను కృష్ణన్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో పూర్తి చేసింది.



నినాదం సినిమా

## గ్లామర్ ట్రీట్‌తో కుర్రాళ్ళను
# టెంప్ట్ చేస్తున్న దేత్తడి హారిక

సోషల్ మీడియా ద్వారా పాపులర్ అయిన తెలుగు అమ్మాయిలలో అలేఖ్య హారిక ఒకరు. దేత్తడి యూట్యూబ్ ఛానల్‌లో ఆవిడ చేసిన ప్రోగ్రామ్స్ సూపర్ హిట్. అలేఖ్య హారిక...సలు పేరు కంటే దేత్తడి హారిక అంటే తెలుగు ప్రజలు ఎక్కువ మంది గుర్తు పడతారు. దేత్తడి యూట్యూబ్ ఛానల్‌లో షార్ట్ ఫిలిమ్స్, యూట్యూబ్ సిరీస్‌లకు పాపులారిటీ అటువంటిది. దేత్తడి హారిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. యూట్యూబ్ ద్వారా వీడియోలు చేసి నేము, ఫేము రెండు కొట్టేసింది ఈ ముద్దుగుమ్మ. దేత్తడి హారిక బిగ్ బాస్ సీజన్ 4లో ఒక కంటెస్టెంట్ అని మనకి తెలిసిందే. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది ఈ చిన్నది. ఈమె అసలు పేరు అలేఖ్య హారిక. హైదరాబాద్ లో స్కూలింగ్ పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది. చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై ఉన్న ఇష్టంతో కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. ఇప్పుడు అలేఖ్యా హారిక హీరోయిన్ అవుతున్నారు. త్వరలో ఆవిడ వెండితెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. అందుకోసమే అనుకున్నట్టు కాస్త సన్నబడినట్టు ఉంది. దేత్తడి పిల్ల హారిక ఈ మధ్యకాలంలో హాట్ షో రెట్టింపు చేస్తోంది. సోషల్ మీడియా వేదికగా ఆమె షేర్ చేస్తున్న రెగ్యులర్ ఫోటో షూట్స్ వైరల్ అవుతున్నాయి. ఇది ఇలా ఉంటే తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోస్ నెట్టింట క్రేజీ కామెంట్స్ తో చెక్కర్లు కొడుతున్నాయి.

# కిల్లింగ్ చూపులతో కవ్విస్తోన్న కయదు లోహర్..



కొందరు హీరోయిన్లు తమ కెరీర్‌లో ఎంత శ్రమించినా స్టార్‌డమ్ సంగతి పక్కనపెడితే కనీసం వాళ్ల కెరీర్ పైకి లేవదు. ఇండస్ట్రీలో నిలదొక్కుకావాలంటే టాలెంట్‌తో పాటు ఆవగింజం అదృష్టం కూడా ఉండాలని పెద్దలు అంటూ ఉంటారు. అయితే కొందరు మాత్రం ఒక్క తోనే స్టార్‌డమ్ సంపాదిస్తుంటారు. ఈ కోవలోకే వస్తారు హీరోయిన్ కాయదు లోహర్. సింగిల్ మూవీతో ఈమె స్టార్‌డమ్ అందుకున్నారు. ప్రెజెంట్ యూత్ క్రష్ కాయదు లోహర్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు.. ఈ ముద్దుగుమ్మ 2000 ఏప్రిల్ 11న అస్సాంలోని తేజ్‌పూర్‌లో జన్మించింది2021లో పూణే ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో విజేతగా నిలిచింది కాయదు లోహర్, ఇదే ఆమెకు అవకాశాలను తెచ్చిపెట్టింది.



## ప్రియాంక చోప్రా నుంచి
# అనుష్క వరకు..

గత కొన్ని రోజులుగా భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన సంగతి తెలిసిందే. ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. కానీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ సరిహద్దుల వద్ద మళ్లీ కాల్పులకు తెగబడిన పాక్?కు గట్టిగానే బుద్ధిచెప్పింది ఆర్మీ. మరోవైపు పాక్ తీరుపై సినీప్రముఖులు మండిపడ్డారు. సినీరంగంలో సైనిక కుటుంబాల నుంచి వచ్చిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. తమ తండ్రులు ఆర్మీలో సేవలు అందిస్తుండగా.. కొందరు నటీమణులు మాత్రం తమదైన నటనతో ఆకట్టుకుంటున్నారు. మరీ సైనిక కుటుంబాల నుంచి ఇండస్ట్రీలోకి వచ్చిన తారలు ఎవరో తెలుసుకుందామా. అనుష్క శర్మ.. ఆమె తండ్రి కల్నల్ అజయ్ కుమార్ శర్మ భారతసైన్యంలో పనిచేసేవారు. అందుకే చిన్నప్పటి నుంచి తమ ఇంట్లో క్రమశిక్షణకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అనుష్క శర్మ గత ఇంటర్వ్యూలలో చెప్పుకొచ్చింది. ప్రియాంక చోప్రా తండ్రి డాక్టర్ అశోక్ చోప్రా. సైన్యంలో జవాన్లకు వైద్య సేవలు అందించేవారు. తన తండ్రి గురించి అనేక ఇంటర్వ్యూలలో గొప్పగా చెప్పింది ప్రియాంక. హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ తండ్రి రాజేందర్ సింగ్ సైతం భారత ఆర్మీ అధికారి. తన తండ్రి క్రమశిక్షణ, ప్రేమ గురించి అనేక సార్లు చెప్పుకొచ్చింది. బాలీవుడ్ హీరోయిన్ నిమ్రత్ కౌర్ తండ్రి మేజర్ భూపిందర్ సింగ్. భారత్య సైన్యంలో పనిచేశారు. 1994లో ఉగ్రవాదులు ఆయనను కిడ్నాప్ చేసి హతమార్చారు. సుష్మితా సేన్ సైతం సైనిక కుటుంబం నుంచి వచ్చింది. ఆమె తండ్రి వింగ్ కమాండర్ షుబీర్ సేన్ భారత వైమానిక దళంలో పనిచేశారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741